RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 13.05.2024 | సంపుటి : 10 సంచిక : 304 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సార్వత్రిక పోరుకు సర్వం సిద్ధం

తెలంగాణలో 17 స్థానాలకు పోలింగ్

మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికలు

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న పోలింగ్ సిబ్బంది

- ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం
- పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఈసీ
- డబుల్ డిజిట్‌పై కన్నేసిన కాంగ్రెస్, బీజేపీ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సత్తా చాటాలని బిజెపి చూస్తోంది. 400 సీట్ల టార్గెట్‌లో కనీసం ఏడెనిమిది సీట్లు సాధించాలన్న పట్టుదలతో ప్రచారం నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం ఈ ఎన్నికల్లో విశేషం. అలాగే నడ్డా, అమిత్ షాతో పాటు ఇతర రాష్ట్రాల సిఎంలు కూడా ప్రచారంలో పాల్గొన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో అనూహ్యంగా నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు మెజారిటీ స్థానాలు కైవశం చేసుకోవడానికి ఉవ్విళ్లూరుతుండగా.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం నిలుపుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ పార్లమెంట్ ఎన్నికలు ప్రధానంగా సిఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్టాత్మకం కానున్నాయి. గతంలో ఉన్న మూడు సీట్లను మించి సీట్లు సాధిస్తేనే ఆయన నాయకత్వంపై గురికుదురుతుంది. అలాగే మంత్రులకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గానికి మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్నారు. గతంలో ప్రాతినిధ్యం వహించిన రేంవత్ రెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మల్కాజిగిరి, భువనగిరి, నల్లగొండల్లో గెలుపు ముఖ్యం. అలాగే పాలమూరులోని రెండు సీట్లు కూడా సిఎం రేవంత్‌కు ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఐదు నెలల క్రితం అధికారం

మిగతా 2లో..

స్వేచ్ఛగా ఓటేయండి

సోషల్ మీడియా అసత్య ప్రచారాలపై చర్యలు

తెలంగాణ డీజీపీ రవిగుప్తా స్పష్టీకరణ

వార్త12లో

దేశవ్యాప్తంగా నాలుగో విడతకు రెడీ

- పది రాష్ట్రాల్లో 96 స్థానాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ
- భారీ ఏర్పాట్లు చేసిన ఈసీ

ఎంపీ ఎన్నికలతో పాటు ఏపీలో అసెంబ్లీకి పోలింగ్

న్యూఢిల్లీ(జనంసాక్షి): సోమవారం దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నాలుగో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం అయింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం భద్రతా ఏర్పాట్లు చేసింది. నాలుగో విడతలో ఏపీ, తెలంగాణ సహా మొత్తం 10 రాష్ట్రాల్లో నేడు పోలింగ్ జరగనుంది. నాలుగో విడతలో 96 స్థానాల్లో పోలింగ్ జరుగుతోంది. ఏపీ(25), తెలంగాణ (17), బిహార్(5), ఝార్ఖండ్(4), మధ్యప్రదేశ్(8), మహారాష్ట్ర(11), ఒడిశా(4), యూపీ(13), ప.బెంగాల్(8), జమ్ముకశ్మీర్(1) స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. లోక్‌సభతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఇదే విడతలో పోలింగ్ నిర్వహించడం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇక దేశ వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో కీలక నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ విడతలో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పోటీ చేస్తున్న కన్నౌజ్ నియోజకవర్గంలో

మిగతా 2లో..

గాలివాన బీభత్సం

పిడుగుపాటుతో ముగ్గురు మృతి

- నలుగురికి గాయాలు • ఆదిలాబాద్‌లో భారీ వర్షం
- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కూలిన టెంట్లు
- తక్షణ చర్యలు చేపట్టండి • కలెక్టర్లకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదిలాబాద్ మెదక్ జిల్లాల్లో పిడుగు పాటుకు ముగ్గురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో పిడుగు పడి తాత-మనవడు మృతి చెందడంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుం టామన్నారు. పిడుగు పాటుతో గాయపడిన ఐదుగురికి వైద్య సాయం అందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పిడుగుపడి తాతా

మిగతా 2లో..

రేపు మోదీ నామినేషన్

ఏర్పాట్లలో భాజపా నిమగ్నం

న్యూఢిల్లీ (జనంసాక్షి): ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు వారణాసిలో ఆయన నామినేషన్ ఎ సేందుకు పార్టీ శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. అక్కడే దాదాపు రెండ్రోజులు ఉండిభారీ రోడ్‌షో సహా పలు ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధాని మోదీ వారణాసిలో 14వ తేదీన నామినేషన్

మిగతా 3లో..

ఈసీ కొరడా

ఏపీలో ఐదుగురు సిఐలు, ఓ ఎస్పీపై బదిలీ వేటు

అమరావతి(జనంసాక్షి): నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డిపై చర్యలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల కోడ్ అమల్లో విఫలమైన ఎస్పీపై ఛార్జెస్ ఫైల్ చేయాలని ఈసీ ఆదేశించింది. ఎస్పీతో పాటు ఎస్‌డీపీవో రవీంద్రనాథ్‌రెడ్డి, సీఐ రాజారెడ్డిపైనా శాఖాపరమైన విచారణ జరపాలని డీజీపీకి ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు అధికారులపై తీసుకున్న

మిగతా 2లో..

దేశవ్యాప్తంగా భాజపా వ్యతిరేక పవనాలు

ప్రజలకు కేజ్రీవాల్ 10 గ్యారంటీలు • నా అరెస్టుతో ఆప్‌ను దెబ్బతీయాలని చూశారు

- ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలను , మా ఎమ్మెల్యేలను ఏమాత్రం కదిలించలేకపోయింది
- ఎన్నికల ప్రచారంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ • నేను బయటుండేది 21 రోజులే.. జూన్ 2న మళ్లీ జైలుకెళ్లాలి
- ఆ తర్వాత కూడా కలిసికట్టుగా పనిచేయాలి • పార్టీ నేతలకు, ఎమ్మెలకు ఆప్ నేత పిలుపు

ఢిల్లీ(జనంసాక్షి): జైలుపై బయటకొచ్చి ఎన్నికల ప్రచారంలో నిమగ్నమైన ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం కీలక ప్రకటనలు చేశారు. భాజపా 'మోదీ కీ గ్యారంటీ' తరహాలోనే 'కేజ్రీవాల్ కీ గ్యారంటీ' పేరిట 10 హామీలను ప్రకటించారు. వీటిలో 24 గంటల ఉచిత విద్యుత్తు, వైద్యం వంటివి ఉన్నాయి. ఇప్పుడు ప్రజలు 'మోదీ కీ గ్యారంటీ', 'కేజ్రీవాల్‌కీ గ్యారంటీ'ల్లో ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు. భాజపా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. తన గ్యారంటీలకు మాత్రం మార్కెట్‌లో మంచి బ్రాండ్ ఉందని వ్యాఖ్యానించారు. తాను హామీ ఇస్తే అది కచ్చితంగా అమలవుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తమ హామీలను అమలు చేస్తామని కేజ్రీవాల్ తెలిపారు. అయితే, తన ప్రతిపాదనలను కూటమి భాగస్వామ్య పక్షాలతో చర్చించలేదని వెల్లడించారు. కానీ, వీటిని అమలు చేసేలా ఆప్ తరఫున ఒత్తిడి తెస్తామని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు

మిగతా 2లో..

రహదారులు వెలవెల బస్టాండ్‌లు కిటకిట

ఓటేయడానికి నగరవాసులు సొంతూళ్లకు తరలివెళ్లడంతో బోసిపోయిన హైదరాబాద్ రోడ్లు

ఓట్ల పండుగతో హైదరాబాద్ బోసిపోయింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా ప్రజలు ఓటు వేసేందుకు సొంతూళ్లకు తరలివెళ్లడంతో ఎప్పుడూ రద్దీగా ఉండే రహదారులు నిర్మానుష్యంగా మారాయి. కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లక్డీకాపూల్ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తగ్గాయి. రాత్రి పగలూ తేడా లేకుండా ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగర రహదారులు ప్రస్తుతం.. ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తెలంగాణలో లోక్‌సభ, ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ పోలింగ్ సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరగనుంది

మా ఉనికి ప్రమాదంలో పడితే అణుయుద్ధమే

ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరిక

టెహ్రాన్(జనంసాక్షి): అణుబాంబు తయారీ విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. సుప్రీం లీడర్ సలహాదారు కమాల్ ఖర్రాజీ మాట్లాడుతూ తమ దేశం అవసరమైతే అణువిధానం మార్చుకొనేందుకు ఏమాత్రం వెనుకాడదని పేర్కొన్నాడు. "ఇప్పటి వరకు అణుబాంబు తయారీపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ, ఇరాన్ ఉనికి ప్రమాదంలో పడితే మాత్రం మా సైనిక విధానం మార్చుకోవాల్సి ఉంటుంది. ఒక వేళ మా అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడిచేస్తే మా ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుంది" అని హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం ముదరిన వేళ ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇటీవల సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ బాంబింగ్ చేయడం దీనికి కారణంగా నిలిచింది. దీంతో వందల కొద్దీ డ్రోన్లు, క్షిపణులను టెల్‌అవీవ్‌పైకి టెహ్రాన్ ప్రయోగించింది. ఇరాన్‌ను అణు కార్యక్రమానికి దూరం చేసేందుకు ఐఏఈఏ చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలితాలను ఇవ్వలేదు. ఆ సంస్థ అధిపతి రాఫెల్ గ్రూసీ ఇరాన్‌పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. చర్చలకు ఆ దేశం ఏ మాత్రం సహకరించడంలేదని పేర్కొన్నారు. గతేడాది ఇరాన్ బహిర్గతం చేయని ప్రాంతాల్లో యూరేనియం అణువులు దొరికాయి. వాటిపై దర్యాప్తు చేసేందుకు సహకరిస్తానని నాడు ఇరాన్ పేర్కొంది. కానీ, ఆ హామీని నిలబెట్టుకోలేదని గ్రూసీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అవసరమైతే అణుబాంబు చేస్తామన్నట్లు సుప్రీం లీడర్ సలహాదారు పేర్కొనడం సంచలనం సృష్టిస్తోంది.

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండవు

నేను అధికారంలో ఉన్నంత వరకు అది అసాధ్యం • స్పష్టం చేసిన మోదీ

- బెంగాల్‌కు ప్రధాని ఐదు గ్యారంటీలు • తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు
- కాంగ్రెస్‌కు 'యువరాజు' ఆయన వయసు కంటే తక్కువ సీట్లు • కోల్‌కతా ప్రచారంలో ప్రధాని ఎద్దేవా

కోల్‌కతా(జనంసాక్షి): తాను అధికారంలో ఉన్నంత కాలం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఆదివారం పశ్చిమ బెంగాల్‌లోని బరాక్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. "బెంగాల్‌కు 5 గ్యారంటీలు ఇస్తున్నాను. నేను అధికారంలో ఉన్నంత కాలం మత ప్రాతిపదికన రిజర్వేషన్ ఉండదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను ఎవరూ ఆపలేరు. అయోధ్యలో రామ మందిరంపై సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చలేరు. రామ నవమి పూజలను చేసుకోకుండా ఆపలేరు. సీఏఏ అమలును అడ్డుకోలేరు" అని ప్రధాని

మిగతా 2లో..

పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌దే

ఆ ప్రాంతాన్ని వదిలేది లేదు • అణుబాంబులకు బెదిరేది లేదు

యూపీ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి అమిత్‌షా

లఖ్‌నవూ(జనంసాక్షి): అణుబాంబులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడతారేమోగానీ.. భాజపా కాదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌దేనని, దాన్ని తీసుకుంటామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్, రాయబరేలీల్లో నిర్వహించిన ప్రచార సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, అందుకే ఆ దేశాన్ని గౌరవించాలంటూ హస్తం పార్టీ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఇటీవల వైరల్‌గా మారిన విషయం తెలిసిందే."పాక్ వద్ద అణుబాంబులు ఉన్నాయని మణిశంకర్ అయ్యర్, ఫరుఖ్ అబ్దుల్లాలు చెబుతున్నారు. పీవోకేను అడగవద్దంటున్నారు. రాహుల్ గాంధీ.. మీరు అణుబాంబులకు భయపడాలనుకుంటే..

మిగతా 2లో..

సరిహద్దు సమస్యలపై సయోధ్య కుదరాలి

అప్పుడే చైనాతో సాధారణ ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ మెరగవుతుంది : ఎస్.జైశంకర్

దిల్లీ(జనంసాక్షి): చైనాతో సాధారణ ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ.. సరిహద్దుల్లో శాంతియుత వాతావరణంపైనే ఆధారపడి ఉందని విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. సరిహద్దుల్లో గస్తీ హక్కులు

మిగతా 2లో..

మరో ఇద్దరు భారత విద్యార్థులు మృతి

అమెరికాలో ఆందోళన కలిగిస్తున్న మరణాలు

హైదరాబాద్(జనంసాక్షి): అమెరికాలో భారత విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా, ఇద్దరు తెలుగు విద్యార్థులు జలపాతంలో ఈతకు వెళ్లి

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
13.05.2024

సార్వత్రిక పోరుకు సర్వం సిద్ధం

కోల్పోయిన కేసీఆర్ ఒకటి రెండు స్థానాలైనా గెలుచుకొని పార్టీని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. లోక్‌సభ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్ రాజకీయ ముఖచిత్రంపై ప్రభావం చూపనున్నందున మూడు ప్రధాన పార్టీలకూ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. సోమవారం జరగనున్న పోలింగ్‌లో తెలంగాణ ప్రజలు ఎవరిని ఆదరించబోతున్నారో, ఎవరిని తిరస్కరించబోతున్నారో తీర్పు ఇవ్వనున్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయి ఐదు నెలలైనా వాస్తవంలోకి రాకుండా తెలంగాణను పాలించే సమర్థత తనకు మాత్రమే ఉందన్న భ్రమల్లో ఉన్న కేసీఆర్ 12 సీట్లు గెలిస్తే తానే ప్రధాని అంటూ బీరాలు పలికారు. బహిరంగ సభల్లో కూడా అదే విధంగా మాట్లాడారు. కేవలం ఐదు నెలల వ్యవధిలో తెలంగాణ రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రచారం చేయడం ఆయన అధికారం కోల్పోవడం తట్టుకోలేక పోయారని నిరూపిస్తోంది. తెలంగాణలో ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కీలకం కానున్నాయి. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. ఆ క్రమంలో ఇప్పటి వరకు మూడు దశలో.. మొత్తం 285 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. రేపు నాలుగో దశ పోలింగ్ జరుగుతుంది. ఇంకా మూడు దశలు మే 20, మే 25, జూన్ 1వ తేదీన జరగనున్నాయి. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుంది. అదే రోజు.. దేశంలోని ఓటరు ఏ పార్టీకి అధికారం కట్టబెడతాడనే విషయం స్పష్టం కానుంది. అలాగే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సైతం అదే రోజు లెక్కించనున్నారు. దీంతో ఆ యా రాష్ట్రాల్లోని ఓటర్లు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది సుస్పష్టం కానుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోని మొత్తం 175 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. మరోవైపు ఒడిశా అసెంబ్లీకి సైతం 4 దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ క్రమంలో మే 13వ తేదీన ఆ రాష్ట్ర అసెంబ్లీకి తొలి దశ పోలింగ్ జరగనుంది. జూన్ 1వ తేదీన జరిగే నాలుగో దశ పోలింగ్‌తో.. ఒడిశా అసెంబ్లీకి పోలింగ్ ముగియనుంది.ఇక లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి మాధవిలత, అసదుద్దీన్ ఓవైసీ, కరీంనగర్ నుంచి బండి సంజయ్, బిహార్‌లోని బిగుసరాయి నుంచి గిరిరాజ్ సింగ్, కడప నుంచి వైయస్ షర్మిల, జార్ఖండ్‌లోని ఖుంతి నుంచి అర్జున్ ముండా, బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శత్రుఘ్నసిన్హా, బెహరంపూర్ నుంచి యూసఫ్ పఠాన్, అధిర్ రంజన్ చౌదరి, రాజంపేట నుంచి ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు ఎన్నికల బరిలో నిలిచారు. తెలంగాణలో బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ కిషన్ రెడ్డిలు మరోమారు పోటీ పడుతున్నారు. లోక్ సభ ఎన్నికలకు శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఆ తరవాత తెలంగాణ రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. 160 కేంద్ర కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఇప్పటికే మొహరించాయని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి 20 వేల పోలీస్ బలగాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ ఉంటుందని, వాటిని సీఈఓ ఆఫీస్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. లక్ష 90 వేల మంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నారని వివరించారు. వచ్చే 48 గంటల పాటు వచ్చే ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని వివరించారు. 21 వేల 680 మంది ఓటర్లు హోం ఓటింగ్ వేసుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. 328 పోలింగ్ కేంద్రాలను ఏజెన్సీ ఏరియాల్లో ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడు పోలింగ్ కేంద్రంలో అత్యల్ప ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికల సంఘం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు. రాష్ట్రంలో మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్లు ఉండగా. ఇందులో సగానికి పైగా మహిళా ఓటర్లే ఉన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకుగాను 13 నియోజక వర్గాల్లో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగనుంది. . రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఎన్నికల సంఘం.. అలాంటి ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగాలని నిర్ణయించింది. రాష్ట్ర పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్రం నుండి 175 కంపెనీలు విధుల్లో ఉండనున్నాయి. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా 14 మందిని నియమించారు. జనరల్ పరిశీలకులుగా 17 మందిని నియమించారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది సామాగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వారిని ప్రత్యేక వాహనాల్లో భద్రత మధ్య చేరవేశారు.

ఈసీ కొరడా

చర్యల వివరాలను ఆదివారం రాత్రి 7గంటల్లోపు తెలియజేయాలని ఈసీ ఉత్తర్వుల్లో పేర్కొంది. సినీనటుడు అల్లు అర్జున్ నంద్యాల పర్యటనకు సంబంధించి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఈసీ తెలిపింది. ఆయన్ను చూసేందుకు భారీగా అభిమానులు గుమికూడారని, 144 సెక్షన్ అమలులో ఉన్నా జనాలను నియంత్రించటంతో పోలీసులు విఫలమయ్యారని ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లు అర్జున్‌పై ఇప్పటికే కేసు నమోదైందని తెలిపింది. నంద్యాలలో సినీ నటుడు అల్లు అర్జున్ పర్యటన వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఆయన పర్యటనకు రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతులు ఇవ్వలేదు. నంద్యాల ఎమ్మెల్యే, వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి శనివారం ఉదయం అల్పాహారానికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు వ్యూహాత్మకంగా పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయనను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఒకవైపు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉండగా ఇంచుమించు అదే సమయంలో హీరో అర్జున్ పర్యటన ఉండటంతో జిల్లా కేంద్రంలో కొంతసేపు ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై ఫిర్యాదులు అందడంతో ఎన్నికల సంఘం స్పందించింది.

ఐదుగురు సిఐలపై బదిలీ వేటు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానున్న వేళ మరికొందరు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. కోడ్ ఉల్లంఘించి, అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పలువురు ఉన్నతాధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్న ఈసీ తాజాగా మరో ఐదుగురు సీఐలపై చర్యలు తీసుకుంది. తిరుపతికి చెందిన ఐదుగురు సీఐలను అనంతపురం జిల్లాకు బదిలీ చేసింది. వైకాపాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ తెదేపా నేతలు ఫిర్యాదు చేయడంతో.. సీఐలు జగన్మోహన్‌రెడ్డి, అంజూయాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, వినోద్‌కుమార్‌లను అనంతపురంలో ఎన్నికల విధులు నిర్వహించాలని ఈసీ ఆదేశించింది.

సరిహద్దు సమస్యలపై సయోధ్య కుదరాలి

సహా పలు అంశాలపై ఇంకా సయోధ్య కుదరాల్సిన అవసరం ఉందని తెలిపారు.భారత్–చైనా సరిహద్దు సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు కేవలం భారత్, చైనాకే కాకుండా యావత్ ప్రపంచానికి చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఎప్పటి వరకు రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొంటాయన్న ప్రశ్నకు జైశంకర్ పై విధంగా స్పందించారు. సరిహద్దుల్లో అసాధారణ పరిస్థితులు ఉన్నప్పుడు చైనాతో ద్వైపాక్షిక వాణిజ్యం ఎందుకు పెరుగుతోందన్న ప్రశ్నకూ జైశంకర్ సమాధానమిచ్చారు. 2014కి ముందు తయారీ రంగానికి సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవటం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వివరణ ఇచ్చారు. 2020లో గల్వాన్‌లో సైనిక ఘర్షణ తర్వాత భారత్–చైనా మధ్య సంబంధాలు క్షీణించిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య పలు దఫాల్లో చర్చలు జరిగినప్పటికీ.. ఇంకా అనేక అంశాలపై సయోధ్య కుదరలేదు.

దేశవ్యాప్తంగా నాలుగో విడతకు రెడీ

పోలింగ్ జరుగుతోంది. బీజేపీకి కంచుకోటగా ఉన్న ఉత్తరప్రదేశ్ లో కన్నౌజ్‌తో పాటు షాజహాన్‌పూర్, ఖేరీ, ధౌరహర, సీతాపూర్, హర్దోయి, మిస్రిఖ్, ఉన్నావ్, ఫరూఖాబాద్, ఎటా, కాన్పూర్, అక్బర్‌పూర్, బహ్రైచ్ నియోజవర్గాల్లో రేపు ఎన్నికలు నిర్వహించనున్నారు. 4వ విడతలో పోటీలో ఉన్న ప్రముఖుల్లో అఖిలేష్‌తో పాటు టీఎంసీ నేతలు మహువా మొయిత్ర వెస్ట్ బెంగాల్ కృష్ణనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. అలాగే తృణముల్ కాంగ్రెస్ నేత శత్రుఘ్న సిన్హా ఆసన్సోల్ నుంచి పోటీ చేస్తున్నారు. బీజేపీ ముఖ్య నేతలు గిరిరాజ్ సింగ్ బీహార్‌లోని బేగుసరాయి నియోజకవర్గంలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఝార్ఖండ్ నుంచి ఖుంటి నియోజకవర్గంలో అర్జున్ ముండా పోటీ చేస్తున్నారు. మూడో విడతలో అధికారంలో ఉన్న అమిత్ షా వంటి అగ్రనేతలు బరిలో నిలిస్తే ఇప్పుడు ప్రతిపక్షంలోని ముఖ్యనేతలు ఎన్నికల్లో పోటీ చేయడంతో ఆసక్తిగా మారింది.

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండవు

మోదీ బెంగాల్ ప్రజలకు హామీ ఇచ్చారు. శ్రీరాముడిని పూజిస్తే తృణమూల్ కాంగ్రెస్ ప్రజలను బెదిరిస్తోందని, రామనవమి వేడుకలకు అనుమతించట్లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రామ మందిర నిర్మాణాన్నే వ్యతిరేకించిందని విమర్శించారు. దేశాన్ని అలాంటి వారి చేతిలో పెడదామా అని మోదీ ప్రజలను ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కాంగ్రెస్ కుటుంబం దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిందని.. పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఉన్న సహజవనరులను దేశ అభివృద్ధికి ఉపయోగించుకోలేదని మోదీ దుయ్యబట్టారు. అలా అయితే.. ఈ రాష్ట్రాలు ఎప్పుడో ఆర్థిక అభివృద్ధిని సాధించేవన్నారు.

కాంగ్రెస్‌కు 'యువరాజు' వయసు కంటే తక్కువ సీట్లు

తృణమూల్ కాంగ్రెస్ ఓట్ బ్యాంక్ రాజకీయాలు చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. సందేశ్‌ఖాలీలో హింసకు గురైన మహిళలను ఆ పార్టీ గూండాలు బెదిరిస్తున్నారని అన్నారు.పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ, ఉత్తర 24 పరగణాల జిల్లాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని ప్రసంగించారు. ఈ సారి కాంగ్రెస్‌కు యువరాజు వయసు కంటే తక్కువ సీట్లు వస్తాయని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ చరిత్రలో ఎన్నడూ చూడనన్ని తక్కువ స్థానాల్లో విజయం సాధించనుందని పేర్కొన్నారు.కాంగ్రెస్–లెఫ్ట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేవని చెప్పారు. రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఎన్‌డీఏతోనే సాధ్యమన్నారు .ఇక ఉత్తర 24 పరగణ జిల్లాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ టీఎంసీ సర్కారు మన అక్కాచెల్లెళ్లకు ఏం చేసిందో ప్రజలంతా చూశారని విమర్శించారు.

దేశవ్యాప్తంగా భాజపా వ్యతిరేక పవనాలు

అనుగుణంగా పంటలకు 'కనీస మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే దిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కూడా తమ హామీల్లో ఒకటని తెలిపారు. చైనా అధీనం నుంచి భారత భూభాగాన్ని విడిపించడం, అగ్నివీర్ పథకాన్ని తొలగించడం, జీఎస్‌టీ వ్యవస్థ సరళీకరణ వంటి అంశాలు కూడా తమ గ్యారంటీల్లో ఉన్నాయని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను సంస్కరిస్తామని కేజ్రీవాల్ అన్నారు. అందరికీ మెరుగైన విద్య అందజేస్తామని తెలిపారు. అందుకు రూ.5 లక్షల కోట్లు అవసరమని పేర్కొన్నారు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే తరహాలో మెరుగైన వైద్యారోగ్యానికి సైతం రూ.5 లక్షల కోట్లు వెచ్చిస్తామని తెలిపారు. దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందుతుందని హామీ ఇచ్చారు. బీమా ఆధారంగా చికిత్స అందజేసే విధానం ఒక పెద్ద కుంభకోణమని ఆరోపించారు. మరోవైపు నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. దిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయనకు సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం కావాలని.. సీఎం హోదాలో ఫైళ్లపై సంతకాలు చేయొద్దని షరతు విధించింది. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే ఆయన ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈసారి కచ్చితంగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందులో ఆప్ భాగస్వామ్యపక్షంగా ఉంటుందని తెలిపారు.

నేను బయటుండేది 21 రోజులే.. జూన్ 2న జైలుకెళ్లాలి: కేజ్రీవాల్

తాను ఎన్నికలు ముగిసే వరకు 21 రోజులు మాత్రమే బయట ఉంటానని.. దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు.ఆయన నేడు దిల్లీలో తన పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. తమ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేలను కేంద్రం ఏమాత్రం కదిలించలేకపోయిందన్నారు. ఇక పంజాబ్ ప్రభుత్వాన్ని దెబ్బతీయాలన్న ప్రత్యర్థుల వ్యూహం కూడా పారలేదన్నారు. దేశం మొత్తం భాజపా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆప్ ఎమ్మెల్యేల ఐక్యతను చూసి దేశం గర్వపడుతోందని పేర్కొన్నారు. జూన్ 2న తాను తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుందని.. ఆ సమయంలో పార్టీ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. తన అరెస్టు తర్వాత ఆప్ మరింత బలపడిందని తెలిపారు."మొన్న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలు అద్భుతం కంటే తక్కువ కాదు. మిమ్మల్ని మళ్లీ చూసినందుకు సంతోషంగా ఉంది. ప్రజలుకు ఔషధాలు, విద్యుత్తు, నీరు, దిల్లీలో అభివృద్ధి పనులు ఆగిపోతే ప్రత్యర్థి పార్టీకి మరో అవకాశం వస్తుందని ఆందోళన చెందాను. ఏదేమైనాకానీ, నా అరెస్టు తర్వాత పార్టీ బలపడింది. వారు ఆప్‌ను విచ్ఛిన్నం చేయడంలో విఫలం అయ్యారు" అని కేజ్రీవాల్ అభిప్రాయపడ్డారు.ఆప్‌నకు చెందిన మరో నేత, మంత్రి ఆతిశీ మార్లీనా మాట్లాడుతూ "నేడు దిల్లీ సీఎం ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులంతా సంతోషించారు. ఆప్‌ను చీల్చాలన్న భాజపా యత్నం విఫలమైంది. ఓ బలమైన కుటుంబంగా పార్టీ నిలిచింది. ఈ నియంతృత్వంతో ఆప్ పోరాడుతుంది. కేజ్రీవాల్ విడుదల తర్వాత మనం దానిని ఓడిస్తాం" అని పేర్కొన్నారు.

మరో ఇద్దరు భారత విద్యార్థులు మృతి

ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అమెరికాలోని అరిజోనాలో ఫజిల్ క్రీక్ ఫాల్స్ వద్ద జరిగింది. ఈ నెల 8వ తేదీన 16 మంది స్నేహితుల బృందం స్నాతకోత్సవం సందర్భంగా జలపాతం వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో లక్కిరెడ్డి రాకేశ్ రెడ్డి, రోహిత్ మణికంఠ లేపాల అనే ఇద్దరు విద్యార్థులు జలపాతంలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగిపోయారు. గమనించిన స్నేహితులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వారి కోసం గాలింపు ప్రారంభించగా మొదటి రోజు వీరి ఆచూకీ లభించలేదు. రెండో రోజు వీరి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో తెలంగాణ విద్యార్థి లక్కిరెడ్డి రాకేశ్ రెడ్డి.. ఖమ్మం నగరంలోని విద్యా రంగ ప్రముఖులు లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏకైక కుమారుడు. ఇతను కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు. ఇక మరో విద్యార్థి రోహిత్ మణికంఠ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, కుమారుడి స్నాతకోత్సవం వేడుకకు హాజరయ్యేందుకు ఇటీవలే రాకేశ్ తల్లిదండ్రులు అమెరికా వెళ్లారు. అయితే, అనుకోని ప్రమాదంలో అతను మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గడిచిన తొమ్మిదేళ్లలో ఈ జలపాతం వద్ద 9 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. ఇక, ఏప్రిల్ లో ట్రెక్కింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడి ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటన స్కాట్లాండ్ లో జరిగింది. వీరిలో ఒకరు హైదరాబాద్ విద్యార్థి కాగా.. మరో విద్యార్థి ఏపీకి చెందిన విద్యార్థిగా గుర్తించారు. స్కాట్లాండ్ లోని యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు.. పెర్త్ ÷ర్ లోని లిన్ ఆఫ్ తమ్మెల్ కు వెళ్లారు. అక్కడ ట్రెక్కింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో జారి పడి కొట్టుకుపోయారు. సమచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చేపట్టి ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. మృతులు జితేంద్రనాథ్ (26), చాణక్య (22)గా గుర్తించారు. అగ్రరాజ్యంలో ప్రమాదవశాత్తు విద్యార్థుల మరణాలు ఓ వైపు ఆందోళన కలిగిస్తుంటే.. కొందరు తెలుగు విద్యార్థుల అదృశ్యం కూడా ఆందోళన కలిగిస్తోంది. తాజాగా, అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన తెలంగాణ విద్యార్థి అదృశ్యం కావడంతో అతని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా అతని ఆచూకీ లేదని అక్కడి భారత రాయబార కార్యాలయం పేర్కొంది. హన్మకొండకు చెందిన రూపేశ్ చంద్ర చింతకింది చికాగోలో విస్కాన్సిన్ లోని కాంకార్డియా యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్నాడు. చివరిసారిగా ఈ నెల 2న మధ్యాహ్నం రూపేశ్ తో తండ్రి వాట్సాప్ కాల్ లో మాట్లాడారు. ఆ తర్వాత అతని ఫోన్ స్విచ్ఛాఫ్ లోకి వెళ్లిపోయిందని తండ్రి తెలిపారు. అతని స్నేహితులతో మాట్లాడగా.. ఎవరినో కలవడానికి వెళ్లారని వారు ఎవరో తెలియదని రూపేశ్ స్నేహితులు సమాధానం ఇచ్చారు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు తమ కుమారుడి ఆచూకీ కనుగొనాలని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖను, అమెరికా ఎంబసీని కోరారు.

హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జీహెచ్ఎంసీ

హైదరాబాద్(జనంసాక్షి): జీహెచ్ఎంసీ పరిధిలో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిక జారీ చేశారు.వర్షం కారణంగా తలెత్తిన ఇబ్బందులపై టోల్ ఫ్రీ నంబర్లు 040 2111 1111, 90001 13667కు సమాచారం అందించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

గాలివాన బీభత్సం

మనవళ్లు మృతి చెందిన విషాదకర సంఘటన మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల పరిధిలోని రామోజీపల్లిలో చోటుచేసుకుంది. వర్షం కురుస్తుండటంతో స్థానిక ఐకేపీ సెంటర్లో ఆరబోసిన ధాన్యం తడుస్తోందని చెప్పి పల్వంచ శ్రీరాములు (51), అతని మనుమడు విశాల్ (11) వడ్ల కుప్పల మీద టార్పాలిన్లు కప్పడానికి వెళ్లారు. ఆ సమయంలో ఉరుములు, మెరుపులు వచ్చి, పిడుగు పడే పరిస్థితి కనిపించింది.చెట్టు కిందకు వెళితే పిడుగు పడుతుందనే భయంతో వర్షం పడుతున్నా ఖాళీ సంచులు తలపై కప్పి వడ్ల కుప్ప దగ్గరే ఉన్నారు. అయితే వారికి సమీపంలోనే పిడుగు పడటంతో శ్రీరాములు, విశాల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనూహ్యంగా పిడుగుపడి తాతా మనవళ్లిద్దరూ మృతి చెందడంతో రామోజీపల్లి లో విషాధ ఛాయలు అలుముకున్నాయి. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. భారీ వర్షాల పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోతే రైతులు ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాల్లో గాలివాన, పిడుగులు పడిన వివరాలపై సీఎం ఆరా తీశారు.ఎక్కడ ఎలాంటి ఆపద వచ్చినా అధికారులు, సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేసిన సీఎం మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో పిడుగుపాటుతో గాయపడిన ఐదుగురికి వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం గిమ్మ గ్రామ శివారులో పిడుగుపాటుకు అయిదుగురు వ్యక్తులు గాయాలపాల వ్వటం కలకలం సృష్టించింది. వీరిలో గిమ్మ గ్రామానికే చెందిన మామిడిపల్లి కిరణ్ అనే వ్యక్తి మృతి చెందటం స్థానికంగా విషాదం నింపింది. ఎంపీటీసీ సభ్యుడు కోల భోజన్న, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రమేష్, ఉప సర్పంచ్ భర్త రమేష్‌లకు గాయాలవ్వగా, సంటెన్న అనే మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులందరినీ హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బాధితులను పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గాలి, ఉరుముల మెరుపులతో భారీగా కురుస్తున్న వర్షంతో జిల్లా కేంద్రం అతలాకుతలం అయింది. జిల్లా కేంద్రంలోని పీటీజీ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో టెంట్లు పూర్తిగా కింద పడిపోయినాయి.దీంతో టెంట్ కింద ఉన్నటువంటి ఎన్నికల సిబ్బంది పాఠశాల గదులలోకి వెళ్లి తలదాచుకున్నారు. వర్షంలోనే వర్షంలోనే ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రిని తీసుకుని బస్సులలో బయలుదేరారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి చాలా కష్టమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

సీఎం రేవంత్ సమీక్ష

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష చేశారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డితో పాటు పలు

సిద్దిపేట బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో ఎన్నికల డబ్బు నిల్వ చేశారంటూ ఫిర్యాదు

- దళిత కుటుంబాన్ని రోజంతా నరకయాతనకు గురిచేసిన పోలీసులు

సిద్దిపేట, మే 12 (జనంసాక్షి) : సిద్దిపేట – బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువజన విభాగం నాయకుడు, దళిత నాయకుడు జువ్వన్న కనకరాజు ఇంట్లో డబ్బులు నిల్వ చేశారని ఫిర్యాదు రావడంతో ఆయన నివాసాన్ని పోలీసులు సీజ్ చేశారు. తన భార్య అనారోగ్యంతో ఉండడంతో చికిత్స నిమిత్తం ఆమెను హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ విషయమై పోలీసులు కనకరాజును సంప్రదించగా తాను తన భార్య అనారోగ్యంతో ఉండడంతో హైదరాబాద్‌కు వచ్చానని, తను అధికారులకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని చెప్పినా.. ఇంట్లో ఎవరు లేని సమయంలో పోలీసులు ఇంటిని సీజ్ చేసి అక్కడే పోలీస్ పహారాని కూడా ఏర్పాటు చేశారు. కనకరాజు కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి రాగానే పోలీసులకు సమాచారం అందించి ఇంటి తాళాలు తీయాలని కోరగా, సుమారు రెండు గంటల పాటు అనారోగ్యంతో ఉన్న కనకరాజు భార్యను, కుటుంబ సభ్యులను ఇంటి బయటే నిలబెట్టి రెండు గంటలు కాలయాపన చేశారు. నా ఇంటి తాళం తీయండి, అధికారులకు పూర్తిగా సహకరిస్తానని కనకరాజు వేడుకున్నా పోలీసులు కనికరించకుండా దాదాపు రెండు గంటలు ఆలస్యం చేసి కుటుంబ సభ్యులకు ఇబ్బందులకు గురి చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితుల మధ్య కనకరాజు ఇంటికి వేసిన సీజ్ ను తొలగించి కనకరాజు ఇంటిని పూర్తిగా తనిఖీ చేయగా ఇంటిలోని దేవుని గళ్ళలో వేసిన చిల్లర పైసలు రూ.276 మాత్రమే లభించాయి.

ఈవీఎం పంపిణీ కేంద్రంలో ఉద్యోగికి అస్వస్థత

మెదక్, రాజన్న సిరిసిల్ల, మే 12 (జనంసాక్షి) : మెదక్ జిల్లా నారాయణఖేడ్ లోని ఈవీఎం పంపిణీ కేంద్రం వద్ద ఉద్యోగి అస్వస్థతకు గురయ్యారు. ఎన్నికల సామగ్రిని తీసుకువెళ్తుండగా టీచర్ జోగు నాయక్ హఠాత్తుగా కిందపడిపోయారు. తోటి ఉద్యోగులు వెంటనే నారాయణఖేడ్ ఆస్పత్రికి తరలించారు. మూర్ఛ రావడంవల్లే కిందపడిపోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. అయితే సిబ్బంది అప్పటి వరకు బాగానే ఉన్నాడని ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో భయాందోళన తెలిపారు.

కామారెడ్డి, జహీరాబాద్ లో భారీ వర్షానికి ఈవీఎం పంపిణీ కేంద్రం అస్తవ్యస్తంగా మారింది. అయితే కామారెడ్డిలో ఒక్కసారిగా వాతావరణం మారింది. జిల్లా కేంద్రంలో భారీ వర్షం పడుతుంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పోలింగ్ సంబంధించి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో వాన గురి అయ్యామని భారీగా పడతుండటంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పోలింగ్ కోసం ఏర్పాట్లపై అంతరాయం చోటుచేసుకుంది. వర్షానికి టెంట్లో నుంచి నీరు కురుస్తుండటంతో.. పోలింగ్ సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. వానతో పాటు ఈదురు గాలులకు టెంటు కూలడంతో.. సిబ్బంది ఈవీఎం ప్యాడ్లు తడవకుండా అవస్థలు పడుతున్నారు. మరోవైపు జహీరాబాద్ లో భారీ వర్షం కురుస్తుంది. వర్షానికి డిగ్రీ కళాశాల చేశారు. ఈవీఎం పంపిణీ కేంద్రం అస్తవ్యస్తంగా మారింది. ఈవీఎం మెషీన్లు, కంట్రోలింగ్ యూనిట్లపై వర్షపు నీరు పడుతుండటంతో.. ఈవీఎం ప్యాడ్లు తడవకుండా కాపాడుకునేందుకు ఎన్నికల సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో రేపు జరిగే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 1500 మంది పోలీసులతో పాటు కేంద్రపాలగాలతో భారీ బందోబస్తు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు నియోజకవర్గంలో 318 పోలింగ్ ప్రాంతాలుండగా, 560 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 48 సమస్యాత్మక ప్రాంతాలుగా, 58 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పోలింగ్ సామాగ్రితో పోలింగ్ సిబ్బంది వెళ్తున్నారు.

రన్నింగ్ కామెంటరీ

ముగిసింది కదా
నాయకుల హంగామా!
బహురూప వేషధారులకు
తెరదించిన డ్రామా
ఓటరు దేవుడే
ఈ ఒక్క రోజు రాజు
భవిష్యత్ తేల్చుకోను
ఇప్పుడే కదా రివాజు
- పీఎస్ రవీంద్ర

ఎలక్షన్ డే నాడు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

- సీఈవోకు సీపీఎం లేఖ

హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : అన్ని పరిశ్రమల్లో అన్ని షిఫ్టుల్లో పనిచేసే కార్మికులకు ఎన్నికల రోజు వేతనంతో కూడిన సెలవును అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, నాయకులు సీఈవో వికాస్‌రాజ్‌ను కలిసి లేఖ అందించారు. జీఓ నం.222 ప్రకారం పార్లమెంట్ పోలింగ్ నాడు (మే 13న) పరిశ్రమల్లో పనిచేసే అన్ని షిఫ్టుల కార్మికులకు 'వేతనంతో కూడిన సెలవు"ను వర్తింపజేయాలని కోరారు. ఈ జీవో ప్రకారం మే 13న పరిశ్రమల్లోని అన్ని షిఫ్టులలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవును అమలయ్యేటట్లు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు కూడా అన్ని షిఫ్టుల్లో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేశారని, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ నెం.116 (ఇ) (తేది 01-05-2024) ప్రకారం గెజిట్ నెం.107లో కూడా కార్మికులకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించారని గుర్తు చేశారు. కానీ నేషనల్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ & సర్వీస్ కంపెనీస్, యాజమాన్య సంఘాలు రెండు షిఫ్టులకే సెలవును పరిమితం చేయాలని కోరాయని, దీనికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎన్నికల కమిషన్ ఆదేశాన్ని సైతం పరిగణలోకి తీసుకోకుండా మొదటి రెండు షిఫ్టులకే సెలవును పరిమితం చేస్తూ, నైట్ షిఫ్టుకు వారికి సెలవును రద్దు చేస్తూ లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా మెమో నం.136/ఎల్ఎబి1/ఎ1/2024 (తేది 02%-05-%2024)ను విడుదల చేసిందని, ఇది సరైంది కాదని తెలిపారు. హైదరాబాద్‌తోపాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల పరిశ్రమల్లో పనిచేసేవారు పని ప్రదేశంలో కాకుండా, వారి స్వంత గ్రామాల్లో ఓటు హక్కును కలిగి ఉన్నారు. ఈ మెమో ఆధారంగా న్కెట్ షిఫ్టు రద్దయితే న్కెట్ షిఫ్టు డ్యూటీకి హాజరయ్యే వారు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉండదని పేర్కొన్నారు. తక్షణమే తమరు జోక్యం చేసుకొని గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు ఇచ్చినట్లే, మే 13న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజు కూడా అన్ని షిఫ్టుల్లో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన పూర్తి సెలవు అమలయ్యేటట్లు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

భూపాలపల్లి రూరల్ బీజేపీ అధ్యక్షుని రాజీనామా

- బీసీలను అణచివేస్తున్నారని ఆరోపణ
- పార్టీలో అసంతృప్తి వాదులెందరో?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) : పోలింగ్ కు ముందురోజే బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. బీజేపీ భూపాలపల్లి మండలం రూరల్ అధ్యక్షుడు ఇచ్చంతుల విష్ణు పార్టీకీ రాజీనామా చేస్తూ పార్టీ జిల్లా అధ్యక్షునికి లేఖ రాశారు. బీసీలను అణచివేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. బీజేపీ అవలంబిస్తున్న ఒంటెద్దు పోకడలతో పార్టీలో అసంతృప్తి వాదులెందరో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల వేళ సొంతపార్టీలోనే అసంతృప్తి సెగలు రగులుతుండడంతో భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భూపాలపల్లి మండలం ఆముదాలపల్లికి చెందిన ఇచ్చంతుల విష్ణు భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి మండల రూరల్ అధ్యక్షునిగా పని చేస్తున్నారు. కాగా బిసి సామాజిక వర్గానికి చెందిన విష్ణు పార్టీకి కట్టుబడి ఉంటూ దేశం కోసం, పార్టీకోసం అహర్నిషలు తన వంతు కృషి చేస్తూ వచ్చారు. కాని ఒక ఉన్నత రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు బిసి బిడ్డను అయిన తనను రాజకీయంగా ఎదగనివ్వకుండా అణిచివేస్తూ, పార్టీకోసం పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ అహర్నిషలు పనిచేస్తున్న నన్ను తొక్కివేసేవిధంగా ప్రయత్నం చేస్తున్నారని బాధితుడు విష్ణు ఆరోపించారు. దీంతో మనోవేదనకు గురై భూపాలపల్లి రూరల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. లోక్ సభ ఎన్నికలకు ముందురోజే రూరల్ మండల అధ్యక్షుడు విష్ణు రాజీనామా చేయడం ఆ పార్టీలో లుకలుకలు బహిర్గతమయ్యాయి. అసలే భూపాలపల్లి నియోజకవర్గంలో బీజేపీకి ఓటు బ్యాంకు తక్కువగా ఉంది ఈ పరిస్థితుల్లో పార్టీలోని మండలస్థాయి ముఖ్యనేత రాజీనామా చేయడం ఆ పార్టీని మరింత బలహీన పర్చినట్లు అయింది. ఈ పరిస్థితుల్లో లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఓటమి ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి విజయావకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి.

పోలింగ్ కేంద్రానికి అలంకరణ

సీరోలు, మే 12 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని సీరోలు మండల కేంద్రంలోని 178 పోలింగ్ కేంద్రంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాన్నిఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. మామిడి తోరణాలు, పువ్వులు బెలూన్లతో ఆహ్లాదకరంగా మార్చారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లను ఆకర్షించే విధంగా అలంకరణ చేశారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేదు..
- వెయ్యి మంది పోలీసులతో భద్రతా చర్యలు చేపట్టాం..
- మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా..
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): లోక్ సభ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదివారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా టీఎస్ఎస్పీ, శిక్షణ కానిస్టేబుళ్లు, కేంద్ర సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ పోలీస్ బలగాలు సహా వెయ్యి మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్, క్యూఆర్టీ స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ లతో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో, ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, అందుకు ప్రజలకు తగిన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓటు ఉన్న అందరు ఓటు వేయాలని ఎస్పీ కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తరలింపు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి భయం లేకుండా ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

జిల్లాలో ఇప్పటివరకు తనీఖీల్లో రూ. 4780160 ల నగదు స్వాధీనపరచుకున్నట్లు ఎస్పీ తెలిపారు. లిక్కర్ 3770 లీటర్లు సీజ్ చేయడం జరిగిందని, 451 మందిని ఇప్పటివరకు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా జిల్లాలో లైసెన్సు కలిగిన మొత్తం 8 ఆయుధాలను డిపాజిట్ చేశారని వివరించారు.

పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి

- ములుగు అసెంబ్లి సెగ్మెంట్లో 307 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ
- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు బ్యూరో,మే12(జనం సాక్షి): లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు.ఆదివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని,సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న పార్లమెంట్ ఎన్నికలు ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ లను సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకొని అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. అన్ని సక్రమంగా చూసుకోవాలని,ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు.ఎలాంటి తప్పుదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా ఇక్కడ తత్కలింగా ఎర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముకు తరలించాలని అనంతరం అన్ని సెక్టార్ల నుండి ఈవిఎం లు చేరుకున్న తదుపరి మహబూబాబాద్ జిల్లా కు తరలించ బడునని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లాడారు. పోలింగ్ కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు.దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, వ్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు.జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా,అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ, ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటేసేందుకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ వైపునకు ఇప్పటివరకు 590 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయగా.. తాజాగా హైదరాబాద్-విజయవాడ రూట్ లో 140 సర్వీసులను ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ కోసం పెట్టడం జరిగింది. ఆయా బస్సుల్లో దాదాపు 3 వేలకుపైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. విజయవాడ రూట్ వైపునకు వెళ్లే ప్రయాణికులు ఈ ప్రత్యేక సర్వీసులను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం %ంటీఎశీఅశ్రీఅఅవ.అఅ% వెబ్ సైట్ ని సంప్రదించగలరు. అలాగే, హైదరాబాద్ నుంచి జిల్లాలకు 1500 ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి ఈ బస్సులను తిప్పుతోంది. ప్రయాణికుల రద్దీని బట్టి ఎప్పటికప్పుడు బస్సులను అందుబాటులో ఉంచాలని క్షేత్రస్థాయి అధికారులను యాజమాన్యం ఆదేశించడం జరిగింది. ఈ ప్రత్యేక బస్సుల్లో సురక్షితంగా సొంతూళ్లకు వెళ్లి తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకోవాలని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం కోరుతోంది.

ప్రపంచ ప్రజల ఆరోగ్యంలో నర్సుల నిస్వార్థ సేవ

ప్రతి సంవత్సరం మే 12న, ప్రపంచవ్యాప్తంగా నర్సులు తమ అంకితభావం, కరుణ, నైపుణ్యాలను గుర్తించుకోవడానికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటాము. ఈరోజు ఆధునిక నర్సింగ్ కు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం. ఈమె1853న లండన్ లో ఓ స్త్రీల ఆసుపత్రిలో సూపర్ ఇండెంట్గా పనిచేస్తూ. 1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయటానికి నర్సుల బృందాన్ని తీసుకువెళ్లింది. 1859లో "నోట్స్ ఆన్ నర్సింగ్" అనే పుస్తకాన్ని ప్రచురించింది ఈమె ప్రపంచంలో మొట్టమొదటి నర్సింగ్ శిక్షణ కాలేజీని స్థాపించింది. ఈమె చేసిన సేవలకు గాను ఇంటర్నేషనల్ కౌన్సిలింగ్ ఆఫ్ నర్సింగ్ సంస్థ 1965 నుండి మే 12న ఫ్లోరెన్స్ నైటింగిల్ జన్మదినాన్ని అంతర్జాతీయ నర్సుల దినోత్సవం గా గుర్తించింది. ఈ రోజు మనం వారి త్యాగాలను స్మరించుకోవడానికి, వారి సేవలను గౌరవించడానికి ఒక ముఖ్యమైన అవకాశం. ఈ దినోత్సవం నర్సుల అంకితభావం నైపుణ్యం ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు వారి అమూల్యమైన సేవలకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించిన రోజు. నర్సుల కొరత పని ఒత్తిడి అసమాన వేతనాలు వంటి వృత్తిలోని సవాలను గురించి ప్రపంచ వ్యాప్తంగా అవగాహన పెంచడానికి నర్సులు యొక్క యోగక్షేమాలను తెలుసుకోవడానికి, వారు సమాజానికి చేసే సేవతో పాటు వారి కుటుంబ బాధ్యతను కూడా ప్రభుత్వాలు అంతర్జాతీయ సంస్థలు గుర్తించి వారికి కావలసిన సామాజిక ఆర్థిక న్యాయం చేకూరేలా ప్రభుత్వాలు చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులకు వారి కృషికి ధన్యవాదములు తెలియజేయటానికి మరియు వారి సేవలను ప్రశంసించడానికి ఇదొక మంచి అవకాశం.

కోవిడ్ టైంలో నర్సుల త్యాగం : కొన్నేళ్లుగా, ప్రపంచం కోవిడ్-19 మహమ్మారితో పోరాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజల ప్రాణాలను కాపాడారు. వ్యక్తిగత భద్రతను పణంగా పెట్టి అధిక పని ఒత్తిడిని అలసటను ఎదుర్కొంటూ రోగులకు కావలసిన సమయాన్ని వహించారు. ఈ కష్ట సమయంలో నర్సులు నిజమైన ధైర్యము చూపించారు. ఈ సమయం వారి వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటానికి రాత్రింబవళ్లు శ్రమించారు. ఈ కష్ట సమయంలో, నర్సులు ముందువరుసలో పోరాడుతూ, ప్రాణాలను కాపాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎనలేని సేవ చేశారు. వారు తమ స్వంత ఆరోగ్యాన్ని, భద్రతను పణంగా పెట్టి, రోగులకు అవసరమైన శ్రద్ధను అందించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. వారి త్యాగం, సహనం నిజంగా అద్భుతమైనవి. భారతదేశంలో నర్సుల సేవ:భారతదేశంలో, నర్సులు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ యొక్క వెన్నుముక. దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల నుండి నగరాల వరకు, అనేక రకాల ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో వారు పనిచేస్తూ, ప్రజలకు అవసరమైన సంరక్షణను అందిస్తారు. తల్లులు, పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ నుండి, ప్రమాదకరమైన వ్యాధుల చికిత్స వరకు, నర్సులు అనేక రకాల బాధ్యతలను నిర్వహిస్తారు. భారతదేశంలో నర్సుల సేవలను గుర్తించి భారత రాష్ట్రపతి నేషనల్ ఫ్లోరెన్స్ నైటీగిల్ అవార్డును 1973 నుంచి నర్సింగ్ రంగంలో అత్యధిక సేవలు అందించిన నర్సులకు ఈ అవార్డును ఇవ్వటం జరుగుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉత్తమమైన సేవలందించిన నర్సులకు ప్రశంస పత్రం జ్ఞాపకతో పాటు 50 వేల రూపాయలను అందించడం జరుగుతుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో నర్సుల సేవ : ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా నర్సుల సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తుంది. నర్సులకు శిక్షణ, మద్దతు, వనరులను అందించడం ద్వారా, ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించడంలో వారి కీలక పాత్రను గుర్తిస్తుంది. నర్సింగ్ విద్య పరిశోధన అభ్యాసనాలను మెరుగుపరచటానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ కృషి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మార్చిన పాత్రను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బలోపేతం చేయటం వ్యాధుల నియంత్రణ ఆరోగ్య విద్యను ప్రోత్సహించడం వంటివిహాత్మక లక్ష్యాలను సాధించడంలో నర్సులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యా న్ని అందించటానికి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచటానికి నర్సులు కీలక పాత్ర వహిస్తున్నారంటే దీనికి ప్రపంచ ఆరోగ్య సంస్థ వారికి కావలసిన చేయూతని ఇస్తుంది.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నర్సులకు మన కృతజ్ఞతను తెలియజేయడానికి ఒక అవకాశం మాత్రమే కాదు, వారి పరిస్థితులను మెరుగుపరచడానికి, వారికి మరింత మద్దతు ఇవ్వడానికి మనం ఏమి చేయగలమో కూడా ఆలోచించే సమయం. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడంలో నర్సులు పోషించే కీలక పాత్రను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. నర్సుల భవిష్యత్తు మెరుగ్గా ఉండటానికి కావలసిన సదుపాయాలు ప్రభుత్వాలు అందించాలి వారికి ప్రజలు కూడా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్తులోనూ ప్రజల ఆరోగ్యం శ్రేయస్ కోసం వారు చేసే అద్భుతమైన పనిని కొనసాగించటానికి మనం వారికి మద్దతు ఇవ్వాలి. ఇంకా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఆరు మిలియన్ మంది నర్సులు యొక్క అవసరం ఉంది. కాబట్టి నర్సులను మనం గుర్తించి ఆ విద్యను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సామాజిక ఆర్థిక చేయోతనం ఇవ్వవలసిన అవసరము ఆవశ్యకత ప్రభుత్వాలపై ప్రజలపై ఉందని గమనిస్తూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తు గుర్తు చేసుకోవాల్సిన అవసరం మనందరి బాధ్యత.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

'సింగరేణి'కి ఆదానీకి ఏం లింక్!

సింగరేణి కి గౌతమ్ అదానికి సంబంధం ఏమిటీ? సింగరేణి ని అదానికి అమ్మడానికి ఒప్పందం జరిగింది అంటారు కొందరు రాజకీయ నాయకులు, తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటినుంచి, అటు బీజేపీ నేతలు, ఇటు బిఆర్ఎస్ నేతలు సింగరేణి మీద పడ్డారు. సింగరేణి ని అదానికి అప్పజెప్పడానికి అబుదాబి లో అదాని తో సీఎం రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకున్నారని ఎన్నికల్లో ఒక దుష్ప్రచారం చేశారు. నిజానికి సింగరేణికి ఒక్క బొగ్గు బ్లాక్ లభించకుండా, చేసింది కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం, కొత్త చట్టం తెచ్చి, వేలం లో పాల్గొంటే తప్ప బొగ్గు బ్లాక్ లు కేటాయించే పరిస్థితి లేదు.కోల్ ఇండియా పరిస్థితి కూడ అంతే ఉంది.500 దాకా బొగ్గు బ్లాక్ లను దశల వారిగా వేలం వేసే పని కేంద్రం ఎప్పుడో మొదలు పెట్టేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ లో ఈ నెల 13 న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఉంది. ఇందులో సింగరేణి కార్మికుల, వారి కుటుంబసభ్యులకు ఓట్లే కీలకం కాబట్టి, సింగరేణి మీద గురి పెట్టి ప్రచారం చేశారు. నిజానికి సింగరేణి ఒక అటానమస్ ప్రభుత్వ రంగ సంస్థ, కేంద్రం 49 శాతం, రాష్ట్రం 51 శాతం వాటా కలిగిన, ఏకైక, దేశంలోనే మొట్ట మొదటి, దేశానికీ స్వతంత్రం రాక మునుపటి నుంచే ప్రభుత్వ రంగం లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ! ఇందులో రాజకీయ జోక్యం ఉండకూడదు! కాని ఉంటున్నది. సింగరేణి కి ప్రస్తుతం ఒక నీతి, నిజాయితీ గల, ఒక మంచి, సంస్థ పట్ల పూర్తి అవగాహన ఉన్న ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం సీఎండీ గా ఉన్నారు. కొత్త బొగ్గు బ్లాక్ ల కోసం,కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే వేలం లో పాల్గొని అయినా, కొత్త బొగ్గు బ్లాక్ లను సాధించాలనే లక్ష్యం తో ఆయన ఉన్నారు. బొగ్గు బ్లాక్ ల సాధన వల్లనే సింగరేణి కి భవిష్యత్తు ఉంటుంది. కొత్తగా ఉద్యోగాలు వస్తాయి. కార్మికుల సంక్షేమం, సంస్థ పురోగతి కొత్త బొగ్గు బ్లాక్ ల పైనే ఆధార పడి ఉన్నది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కల సహకారం తో సింగరేణి సీఎండీ బలరాం అందుకు కృషి చేస్తున్నారు. సింగరేణి ని ఎవరూ అమ్మలేరు, అమ్మే అవకాశమే లేదు, కాని కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మహిళల మంగళ సూత్రాలు లాక్కుని, ముస్లింలకు ఇస్తారని పీఎం నరేంద్రమోడీ చెప్పిన అబద్ధం ఎలాంటిదో, సింగరేణి ని అదానికి కి అమ్ముతారని చెప్పిన మాట కూడ అంత పెద్ద అబద్ధమే, అంటే అతిషయోక్తి కాదు! అందుకే సింగరేణి ని ఎవరికి అమ్మే అధికారం, ఎవరికి కొనే అధికారం లేదు అనేది పక్కా లీగల్ మాట! బండ మీద గీత లాంటి విషయం ఇది! అయితే బీజేపీ ని ఓడించడం ద్వారా, కేంద్రం లో కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడితే, బొగ్గు బ్లాక్ల వేలం ద్వారా కేటాయింపు నుంచి, సింగరేణి, కోల్ ఇండియా లను మినహించుకునే అవకాశం ఉంటుంది. ఆ దిశన కోల్ బెల్ట్ ఎంపీ లు ప్రయత్నం చేయాలి. చేసే అవకాశం కూడ ఉంటుంది. ఏక కాలంలో బొగ్గు సంస్థలు విస్తరించి ఉన్న 11 రాష్ట్రాల ఎంపీ లు కూడ ఐటి మినహాయింపు బొగ్గు గని కార్మికులకు ఇవ్వాలనే డిమాండ్ చేయవచ్చు! అందుకే కాంగ్రెస్ గెలవాలి!ఇండియా కూటమి అధికారం లోకి రావాలి! ఆజ్ నహీ తో ఫిర్ కభీ నహీ!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఎన్నికల పేరాలు.. మారుతున్న వ్యూహాలు!

సార్వత్రిక ఎన్నికల మూడు దశల పోలింగ్ పూర్తయినప్పటికీ దేశ రాజకీయాలు ఎటు వైపు మలుపు తిరుగుతున్నాయన్న విషయం స్పష్టం కావడం లేదు. భారతీయ జనతా పార్టీకి 2019లో వచ్చిన 303 సీట్లను ఈ సారి అధిగమిస్తుందని 400సీట్లను స్వంతంగా గెలుస్తుందని బీజేపీ అధ్యక్షుడు నడ్డా,వ్యూహకర్త అమిత్ షా, ప్రధాని మోడీ ప్రతి మీటింగ్ లో చెప్పుతున్నారు. అయితే రాష్ట్రాలకు వెళ్ళినప్పుడు దక్షిణాదిన తప్ప బీజేపీ గతంలో సాధించిన కర్ణాటక, మహారాష్ట్ర,బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హర్యానా గుజరాత్లోను గతంలో గెలుచుకున్న సీట్ల కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందనే అంచనాలే తప్ప,సీట్లు పెరుగుతాయని ఏ ఒక్క సర్వే చెప్పడం లేదు.ఇప్పుడు యావత్ సమాజం ప్రశ్నఏమిటంటే,ఈ రాష్ట్రాల్లో బీజేపీకి ఎన్ని సీట్లు తగ్గుతాయన్నది.ఈ విషయంలో కూడా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో అభిప్రాయం వినిపిస్తుంది. అన్ని రాష్ట్రాల్లో పరిస్థితులు ఒకే విధంగా లేనప్పటికీ బీజేపీకి 2014లో వచ్చినన్ని సీట్లు కూడా రావు అన్న విషయంలో ఎవరికీ అనుమానాలు లేవు. అట్లాంటిది బీజేపీ 400 సీట్లు గెలుస్తుందని ఏ భరోసాతో చెప్పుతున్నది అనేది వెయ్యి డాలర్ల ప్రశ్న.

కాషాయానికి పట్టు ఉన్న రాష్ట్రాలే కాదు, తన స్వంత రాష్ట్రం అయిన గుజరాత్ లో కూడా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయనే చర్చ జరుగుతున్న విషయం ఆయనకు తెలియందికాదు.రైతులకు రుణమాఫీకి చేతులు రాలేదుకానీ,మోడీ పదేళ్ల పాలనలో 16లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు రద్దు చేసి కుబేర్లను తయారు చేసారనే విమర్శ సర్వత్రా వినపడుతుంది. 2014, 2019 ఎన్నికల్లో మోడీ ప్రభంజనం స్పష్టంగా కన్పించింది.ఉదాహరణకు ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ కు వచ్చిన సీట్ల కంటే ఒక ఉత్తరప్రదేశ్ లోనే బీజేపీకి 62సీట్లు వచ్చినాయి.అయితే ఇప్పుడు ఆ పరిస్థితి కన్పించడం లేదని సామాజిక వేత్తలు చెప్పుతున్నారు.దశాబ్ద కాలంగా పాలించి పేద వర్గాలను అక్కున చేర్చుకోలేదని, కేంద్ర, రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసిందనే నెపంతో బిజెపియేతర పాలిత రాష్ట్రాల్లో మోడీ ప్రాభవం మసకబారింది.బీజేపీకి హిందుత్వ వాదం వెనక్కి పోయి,నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి ప్రజా సమస్యలు ఒక్కసారిగా ముందుకు వచ్చాయి. మోడీ మానియా క్రమేపి అదృశ్యమవుతుంది. మూడు దశల్లో జరిగిన ఓటింగ్ సరళి చూస్తుంటే ఒకింత ఆశ్చర్యం కాకా మానదు. బీజేపీ నేతలు కలలు కంటున్న 'అబ్ కి బార్ 400 పార్ 'నినాదం విపక్షాలను ఏకం చేసింది. నల్లధనం తీస్తానని గప్పాలు కొట్టి, మోడీ తెచ్చిన ఎలక్టోరల్ బాండ్ల పథకం ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ స్కామ్ గా ప్రజల ముందుకు తీసుకుపోయి సఫలీకృతులైనారు. మునుపెన్నడూ లేని విధంగా ఘజియాబాద్ నుంచి ఘాజీపూర్ వరకు మార్పు కోరుకుంటున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతుంది.మోడీకి కంచుకోటలుగా ఉన్న హిందీ రాష్ట్రాల్లో బీజేపీ ఎన్ని స్థానాలు కోల్పోతుందో చూడాల్సి ఉన్నదని రాజకీయ విశ్లేషకులు ఘంటాపథంగా చెప్పుతున్నారు. కాంగ్రెస్, సమాజ్ వాద్ పార్టీ పొత్తు మోడీ హ్యాట్రిక్ కు గండి కొడుతుందనే ప్రచారం ఊపందుకుంది.ఇప్పటి వరకు జరిగిన మూడు దశల పోలింగ్ సరళి చూస్తే కమలదళంలో గుబులు మొదలయింది.

దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాల వల్ల రెండు రాజ్యాలు చూడాల్సి వచ్చింది.ఒకటి ధనికుల రాజ్యం,మరొకటి పేదల రాజ్యం 2014లో రామజన్మ భూమి, బాబ్రీమసీదు,నల్లధనం వెలికితీస్తానని 2019 పుల్వామా లాంటి ఘటనలను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చింది. రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని రైతు నడ్డి విరచే చట్టాలను తెచ్చి, 750 మందిని పొట్టన పెట్టుకుంది.రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్షాలను సంప్రదించకుండానే 370ఆర్టికల్ రద్దు, ట్రిబుల్ తలాక్ ,పౌరసత్వ చట్టం లాంటి దుందుకుడు చర్యల వల్ల వ్యతిరేకత పెరిగింది. 2018లో కర్ణాటక, రాజస్థాన్,మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికారం బీజేపీయేతర పార్టీలకు ఇచ్చి లోకసభ ఎన్నికల్లో బీజేపీకి అఖండ మెజార్టీ కట్టబెట్టింది.ఇప్పుడు కూడా ఈ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నది,2019 మాదిరిగా కాంగ్రెస్ కు కల్సి వస్తుందనే అభిప్రాయం నెలకొంది.బహుశా ఈ విషయం తెలిసినందువల్లే దేశంలో రాజకీయ నాయకుల తీరుతెన్నులు మారిపోతున్నాయి. 2024 ఎన్నికల్లో అయోధ్య రాముడి ప్రతిష్ట ప్రభావం ఉన్నప్పటికీ ,ఆయా ప్రాంతాల్లో కుల సమీకరణలు, పార్టీ సంఘటిత శక్తి,పార్టీ అభ్యర్థులపై ఉన్న వ్యతిరేకత , ప్రభుత్వ పనితీరు శాపాలుగా వెంటాడుతున్నాయి. బహుశా ఎన్డీఏ కు మెజార్టీ రాదన్న అభిప్రాయంతోనే మోడీ తటస్థ పార్టీలకు స్నేహ హస్తం చాచుతున్నారా? అంటే నిజమే అనిపిస్తున్నది. ఉత్తరాదిన సన్నగిల్లిన మోడీ గాలిని భర్తీ చేసుకునేందుకు దక్షిణాదిన చక్కర్లు కొడుతున్నారని, రెండు సార్లు వదిలించుకున్న నితీష్, చంద్రబాబు నాయకత్వం పై కితాబు ఇచ్చి పొత్తు పెట్టుకున్నారనే విమర్శ ఉంది.

కేంద్రంలో మార్పు తీసుకరావాలని కాలుకు బలపం కట్టుకొని కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆర్థిక,సామాజిక అసమానతలు,మోడీ నిరంకుశ విధానంపై చేసిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేందుకు కారణమైంది.'న్యాయ్ కా హాక్ మిల్నే తక్' ట్యాగ్ లైన్ పేరుతో మోడీ చేసిన ఈశాన్య రాష్ట్రాల గాయాలకు న్యాయం జరిగే విధంగా మణిపూర్ కేంద్రంగా భారత్ జోడో న్యాయ్ యాత్ర సామాజిక ఉద్యమంగా మారి, ఎన్నికల సమయంలో సత్ఫలితాలు సాధిస్తున్నాయి.కాంగ్రెస్ మ్యేనిఫెస్టో 'పంచ్ న్యాయ్' లో ప్రధానంగా కులగణన అంశం కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేందుకు దోహద పడింది.ప్రతి పది సంవత్సరాలకొక సారి జరిగే జనగణన దురుద్దేశంతో చేయడంలేదనే భావం ఓబీసీలకు వచ్చింది.ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఏమైనాయని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగం 2 శాతం నుంచి 8 శాతానికి ఎగబాకి,ప్రతి ముగ్గురిలో ఒకరు నిరుద్యోగిగా ఉన్నారు.బీజేపీకి అధికారం ఇస్తే ఏకంగా రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు కూడా రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానాస్త్రంగా వాడుకుంటుంది.దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం,ఫెడలిజం కొనసాగాలంటే భావ సారూప్యత కలిగిన పార్టీలన్నీ మూడీ తనాన్ని విడనాడాలని, ప్రజాస్వామ్య వాదులు కంకణం కట్టుకొని తిరుగుతున్నారు. కమలనాధుల భాషను బట్టే వారికీ పరిస్థితులు సవ్యంగా లేవని జనానికి అర్థం అవుతుంది. దేశంలో కుల,మత వర్గాల పేరుతో విచ్ఛిన్నం చేసే రోజులు పోయి,ఇండియా కూటమికి పట్టం కట్టే రోజులు దాపరించాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
9866255355

ఎన్నికల 'ఆట'లో ఆఖరి ఎత్తుగడ!

"...అయినా లాస్ట్ పంచ్ మన్దే అయితే దానికొచ్చే కిక్కే వేరప్పా.." వెండితెరలో పాపులర్ డైలాగ్.

తెలంగాణ రాజకీయ తెరపై లాస్ట్ "బాల్" మనదే అయితే.. ఆ కిక్కే రేవంతు..! సందర్భోచిత, సమయానుకూల వ్యాసకర్త డైలాగ్ పేలినా పేలకున్నా.. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదివారంనాటి "ఆట" మాత్రం అదిరింది. పడుసు పిల్లోడిలా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల్లో కలిసిపోయారు ఈ 54 ఏళ్ల ప్రభుత్వాధిపతి. శనివారం సూర్యాస్తమయం దాకా ఏప్రిల్-మే నడి నెత్తి ఎండల్లో 42-47 డిగ్రీల మధ్య అవిశ్రాంతంగా ప్రచారంలో స్వేదం చిందించారు. ఎలాగూ ప్రచారం గడువు ముగిసింది. అటు పిమ్మట ఏ రూపంలోనూ ప్రచారం చేసినా ఎన్నికల నియమావళి ప్రకారం అపచారానికి మించిన ఉల్లంఘనే. సో సకల జాగ్రత్తలు అనివార్యం. రాష్ట్రంలో ఎందరో తోపులున్నా ఎవరికీ తట్టని ఐడియాను బ్రహ్మాండంగా ఎగ్జిక్యూట్ చేసేశారు రేవంత్.

పైకి ఆటవిడుపు. పేరు రిలాక్స్. తన ఉపాయమో, వ్యూహకర్తల మాయో కానీ దునియా దృష్టిని, ముఖ్యంగా తెలంగాణ నజర్ ను ఒక్కసారిగా సీఎం కించిత్ తన ప్రమేయం లేకుండానే తన వైపునకు తిప్పేసుకున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి వెళ్ళారు. స్టూడెంట్స్ తో ఫుట్ బాల్ చలాకీగా ఆడారు. ఆట మజాను గొంతులో ధ్వనించారు. క్రీడల్లో తనకు ఇష్టమైన అంశం ఫుట్ బాల్. ఆ ఆసక్తి సన్నివేశంలో ఉట్టిపడింది. ఇదంతా ఓకే. కానీ పర్టికులర్ గా పోలింగ్ ముందు రోజు, ప్రచార వ్యవధికి తెర దించిన తెల్లవారే ఈ ఈవెంట్ ను ఎంచుకోవడంలో ఏ రూల్స్ కీ చిక్కని మర్మం ఉన్నదా? పబ్లిసిటీ టైం ముగిసింది కాబట్టి ఓపెన్ గా ఓటు అడగొద్దు. గుర్తు చెప్పొద్దు. మైకు అసలే పట్టొద్దు. కానీ పబ్లిక్ లోకి రీచ్ అవుతూనే ఉండాలి..ఇదేనా ఆ మర్మం సారం! కాస్త నిదానంగా చూడండి! ఆ గ్రౌండ్ చుట్టూ మూడు రంగుల పరదా. వొంటిపై ధరించిన టీ షర్టు మీద పెద్ద అక్షరాలతో ఇండియా టీం. ఆ వర్ణాల జెండానే కదా కేంద్రంలో అధికారం కోసం ఇండియా కూటమిని లీడ్ చేస్తున్నది. ఇది ఎన్నికల ఆటలో ఆఖరి ఎత్తుగడలా తోయడం లేదూ! మరెవరికీ స్ఫురణకైనా రాని సూపర్ స్ట్రాటజీ. అసలే ముఖ్యమంత్రి. స్వయానా తానే ఫుట్ బాల్ ఆడుతుంటే ఇక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకుండా ఉంటుందా! ఆ మైదానంలో అందుకే ఫొటో, వీడియో కెమెరాల ఉనికికీ కొదువే లేకుండా పోయింది. టీవీ, సెల్ ఫోన్ తెరలపై ఆ దృశ్యాలను చూసిన, చూస్తున్న వారెందరో. తనలో శక్తి సామర్థ్యాలు పుష్కలమని, ప్రజా సేవలో ఎంతైనా శ్రమించ గలననే సందేశం జనం మదిలో లైవ్లీ గా కదలాడాలనే రేవంత్ రెడ్డి టైమ్లీ ఆట చెప్పకనే చెబుతున్నది.

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384

'కుటుంబంతో కలిసి ఉందాం.. కుటుంబ వ్యవస్థను పటిష్టం చేద్దాం'

అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 15న విశ్వ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుచున్నప్పటికి, సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న విషయాన్ని గుర్తించి, కుటుంబాల విలువలను తెలియజేయడం కోసం,ఉమ్మడి కుటుంబాల అవసరము గురించి వివరించడం కొరకు ఈ రోజును ప్రత్యేకంగా కేటాయించారు. పూర్వకాలంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు ఉండడంలేదు. ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావడం, పట్టించుకునేవారు లేకపోవడంతో విచ్చల విడిగా బ్రతకడం,పిల్లలకు సంస్కృతి సాంప్ర దాయం తెలియ చేసే తాతలు, అమ్మలు లేకపోవడం, క్షణికావేశములో నేరస్తులుకావడం, వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం మూలంగా సమాజంలో జరిగే నష్టాలను మరియు తీవ్ర పరిణామాలను గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయడంకోసం 1993, మే 15న అంతర్జాతీయ కుంటుంబ దినోత్సవం జరుపుకోవలెనని నిర్ణయించింది.కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం అనే అంశాన్ని వివరిస్తూ ప్రజా చైతన్యంకోసం ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి కుటుంబ వ్యవస్థ యొక్క ప్రాధాన్యతను వివరించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. విచ్ఛిన్నమవుతున్న కుటుంబాల మధ్య తిరిగి ప్రేమానురాగాలు పెంపొందించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కుటుంబ దినోత్సవంను జరుపు కోవడానికి నిర్ణయించింది. కుటుంబ సమైక్యత గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, కుటుంబ పెద్దల నైపుణ్యాన్నీ మరియు అనుభవాలను పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో ఈ రోజును జరుపు కుంటున్నాము.

కుటుంబ వ్యవస్థ మన సమాజం మనకు ఇచ్చిన ఒక గొప్ప అరుదైన కానుకగా భావించవచ్చు.కుటుంబం అనేది సమాజంలో ఒక ముఖ్యమైన భాగం.ఈ ప్రత్యేకత కారణంగా, కుటుంబం వ్యక్తిని జాతికి అనుసంధానం చేస్తూ వసుధైక కుటంబము అనే దిశలో ప్రయాణానికి తోడ్పడుతున్నది. సామాజిక, ఆర్థిక భద్రతకు ఒక సంపూర్ణ వ్యవస్థ కావడంతో పాటు, కొత్త తరానికి సంస్కారాలు, విలువలు నేర్చే ముఖ్యమైన మాధ్యమంగా కూడా కుటుంబం వ్యవహరిస్తుంది.కుటుంబ వ్యవస్థ వల్ల సమాజానికి మనం ఇచ్చే సందేశం ఎంతో గొప్పది.ప్రపంచదేశాల్లో భారతదేశ కుటుంబ వ్యవస్థలా మరెక్కడా లేకపోవడం అనేది మన ధర్మం గొప్పతనంగా భావించవచ్చు.

భారతీయ సంస్కృతిసంప్రదాయాలకు, నాగరికత అభివృద్ధి కి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.పూర్వకాలం నుండి మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని చరిత్ర ద్వార మనకు తెలిసిందే. మనదేశంలో ఉమ్మడి కుటుంబాల వారు ఆనందంగా ఉన్నారని మన చరిత్ర ద్వారా మనం తెలుసుకున్న నిజం. ఒక కుటుంబంలో తాత,అమ్మ మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి కుటుంబంలో ఉండేవి.ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇస్తూ, ఆయన మాటే వినేవారు.ఆ కుటుంబా లలో పెద్దల సంరక్షణలో పిల్లలు ఆనందంగా ఉండేవారు. కష్ట సుఖాలు సమానంగా పంచుకునే ఆత్మీయులు, ఆపదలో ఆదుకునే బంధుమిత్రులతో ఒంటరితనము అనే భావన లేకుండా ఆనందంగా గడిపిన కుటుంబాలెన్నో ఉన్నాయి.కానీ నేడు చూస్తే, ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న ఎన్నో కుటుంబాలు ఆధునిక ప్రపంచంలో చిన్నకుటుంబాలుగా మారాయి.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- నియోజకవర్గ పరిధిలో 2లక్షల 43 వేల 192 మంది ఓటర్లు
- విధులకు హాజరు కాని వారిపై చర్యలు
- పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్
- ఎన్నికల అధికారి ఆర్ డి ఓ శ్రీనివాసరావు

తాండూరు మే 12(జనం సాక్షి)

ఎన్నికల నిర్వహ ణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎన్నికల అధికారి ఆర్‌డిఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం పార్లమెంట్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని సెంట్ మార్క్ పాఠశాలలో ఎన్నికల అధికారి ఆర్డీవో సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ కోసం పార్లమెంట్ పరిధిలోని 10 సెగ్మెంట్లలోని తాండూర్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విధులకు హాజరుకాని వారిపై చర్యలు తీసుకున్నట్టుగా తెలిపారు. సుమారు 40 మంది విధులకు హాజరు కాలేదని వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో 26 రూట్లలో 279 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయి. ఇందులో ఏపీఓలు 321, పివోలు 321 విధులను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా 40 మంది మైక్రో అబ్జర్వర్లు ముగ్గురు ఎలక్ట్రానికల్ ఇంజనీర్లు వందమంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. వీరందరికీ వారి వారి సామాగ్రి అందజేసి పోలీసు బందోబస్తు మధ్యన సాయంత్రం వరకు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న 2లక్షల 43 వేల 192 మంది ఓటర్లు ఉన్నారని వీరందరికీ ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓటింగ్ సామాగ్రితో అందరిని 26 రూట్ లలో పంపించడం జరిగిందని పేర్కొన్నారు. విధులకు హాజరుకాని 40 ఉద్యోగస్తులను ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వారందరినీ సస్పెండ్ చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం విధులకు హాజరుకాని వారి రిజర్వుల స్థానంలో మరి ఒకరిని కేటాయించేందుకు వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా హారతి చాకచక్యంగా వ్యవహరించి రిజర్వ్ స్థానాలను భర్తీ చేశారు. డిఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ విధుల నిర్వహణలో భాగంగా పార్లమెంటు ఎన్నికల్లో సజావుగా జరిగేందుకు అన్ని పోలింగ్ స్టేషన్ లలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విదిస్తూన్నట్ల తెలిపారు. 272 పోలింగ్ స్టేషన్‌లలో 53 పోలింగ్ స్టేషన్‌లు సమస్యత్మక పోలీస్ స్టేషన్‌లుగా గుర్తించడం జరిగిందన్నారు. సమస్యత్మక పోలీస్ స్టేషన్‌ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌కు పోస్టల్ బ్యాలెట్ సీల్డ్ బాక్సులు

రిటర్నింగ్ అధికారి గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 12 (జనం సాక్షి)

మేడ్చల్‌లోని హెూలీ మేరీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌లో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పోలైన పోస్టల్ బ్యాలెట్ సీల్డ్ బాక్సులను ఆదివారం పోలీస్ బందోబస్తు నడుమ హెూలీ మేరీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ చేసి భద్రపరచడం జరిగిందని 7-మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు.

ఎలక్షన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన రిటర్నింగ్ అధికారి

చేవెళ్ల, మే 12 (జనం సాక్షి)

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను రిటర్నింగ్ అధికారి కలెక్టర్ శశాంక ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియాతో కలిసి ఆదివారం సందర్శించారు. చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి చేవెళ్ళ మండలం గొల్లపల్లి విలేజ్ లోని బండారీ శ్రీనివాస్ ఇన్సిట్యూట్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో చేపట్టిన ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాల వంటి ఏర్పాటు చేసిన ఇతర అన్ని వసతులను పరిశీలించారు. పీఓ, ఏపీఓ, ఓపీఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎంల పనితీరును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, సహాయక రిటర్నింగ్ అధికారి సాయిరామ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగా రెడ్డి పిలుపు

మహేశ్వరం, మే12 (జనం సాక్షి)

చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎంపిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్వప్న జంగా రెడ్డి మాట్లాడుతూ.చేవెళ్ల పార్లమెంట్ ఎంపిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజలు కారు గుర్తుకు పెద్ద ఎత్తున ఓట్లు వేసి కాసానిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని, బిజెపి మత ద్వేషాలకు కాకుండా, నిత్యం తెలంగాణ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసే కేసీఆర్ కే ఓట్లు వేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ఎన్నికలో ఇచ్చిన ఏ

ఒక్క హామీ అమలు చేయకపోగా, ఇప్పటికే ఐదు హామీలు అమలు చేసినట్టు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు, మహిళలు, యువకులు, ముఖ్యంగా నిరుద్యోగులు చాలా ఆగ్రహంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కి, ప్రజల మధ్య మత చిచ్చు పెట్టే బీజేపీ పార్టీకి కాకుండా తెలంగాణ అస్తిత్వం కోసం పాటుపడే బిఆర్ఏస్ పార్టీకి ఓటు వేయాలని చెప్పారు. పంట పెట్టుబడి సహాయం కేసీఆర్ అదునుకు ముందు ఇస్తే, రేవంత్ రెడ్డి అనే మహా మేధావి పంట కోతలు పూర్తి అయిన తరువాత ఇచ్చారని మండిపడ్డారు. అది కూడా పెట్టుబడి సహాయం ఇస్తానని కేసీఆర్ పెట్టిన రైతు బంధు పైసలే వేశాడని అన్నారు. నియోజకవర్గానికి మూడు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 40వేలకు పైగా పేదలకు ఇల్లు ఇచ్చానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నిజంగా ఏ ఒక్కరికి అయిన ఇల్లు ఇచ్చినట్లు నిరూపిస్తే, దేనికైనా సిద్ధమని స్వప్న జంగా రెడ్డి సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రకటించడం కాదని, వాటిని అమలు చేసి ఓట్లు అడగాలని హితవు పలికారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, బిఆర్ఎస్ పార్టీ 12 నుంచి 14 ఎంపి స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలతో పాటు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్కరికి విన్నవించడం ఏమనగా, ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం..!

ఎన్నికలు సజావుగా సాగేలా భారీగా బందోబస్తు

సీపీ తరుణ్ జోషి

మల్కాజిగిరి, మే12 (జనం సాక్షి)

నేడు జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను మరియు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి సైనిక్ పురి భవన్స్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, గుర్రగూడలోని స్ఫూర్తి కళాశాల, మేడ్చల్‌లోని హెూలీ మేరీ కళాశాలలోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ, భద్రత ఏర్పాట్లు, ఇవిఎంలు స్ట్రాంగ్ రూము నుండి కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే మార్గంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు,అక్కడ ఏర్పాటు చేయాల్సిన గార్డు వ్యవస్థ గురించి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కౌంటింగ్ ఏజెంట్లు మరియు కౌంటింగ్ అధికారులను కలవకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.పాసులు ఉన్న వారిని అనుమతించాలని, మెటల్ బారికేడ్ వ్యవస్థ యొక్క ప్రయోజనాలు వివరించి,వాటిని ఏర్పాటు చేసేలా ప్రత్యేక సూచనలు ఇచ్చారు. అవసరాన్ని బట్టి పలు వరుసలలో కౌంటింగ్ టేబుల్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఓటర్లు నిర్భయంగా బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, మల్కాజి గిరి డీసీపీ పద్మజ, ఏసిపిలు, సిఐలు ఇతర అధికారులు ఉన్నారు.

రాజకీయాలకై నీచపు పనులు

ఇలాంటి బెదిరింపులు నాకు సహజం

బ్లాక్ మెయిల్‌కు భయపడేది లేదు:మంద సంజీవరెడ్డి

మేడిపల్లి, మే12 (జనం సాక్షి) :

నా రాజకీయ ఎదుగుదలను ఎదుర్కోలేక నీచపు పనులకు పాల్పడుతున్నారని బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి సంఘ విద్రోహ శక్తులు నా ఫోన్ కు అశ్లీల ఫోటోలు పంపి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వాపోయారు. ఒకవేళ డబ్బులు పంపకపోతే నీకు పంపిన ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టు చేసి ఇబ్బందులకు గురిచేస్తామని నీ చుట్టు ఉన్న వారి ఫోన్ కు నీకు పంపిన ఫొటోలు పంపి బాజరుకు ఈడుస్తామని చాటింగ్ చేసినట్లు తెలిపారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ మేడిపల్లిలో ఫిర్యాదు చేశామని సీఐ తక్షణమే స్పందించి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కుట్ర మొత్తం బోడుప్పల్ లోని కొందరు చేస్తున్నట్లు తెలుసని ఇలాంటి దుర్మార్గపు పనులు చేయడం కన్నా మరోటి లేదని అన్నారు.ఈ సంఘటన జరగిన వెంటనే నా కుటుంబ సభ్యులు,స్నేహితులతో చెప్పానని, ఇలాంటి వాటికి ఎవరు భయపడవద్దని నా రాజకీయ ఎదుగుదల ఓర్వలేక కొందరు చేస్తున్న కుట్ర అని అన్నారు.పూర్య దర్యాప్తు పోలిసులు జరుపుతున్నారని త్వరలోనే అన్ని విషయాలు భయటకు వస్తాయని అన్నారు.

భగీరథ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు

శేరిలింగంపల్లి, మే 12(జనం సాక్షి):

భూమండలంపై సర్వజీవులకు ప్రాణాధారమైన పవిత్రమైన గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. శనివారం గచ్చిబౌలి అంజయ్య నగర్ లోని రాష్ట్ర సగర సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సగర కుల గురువైన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఈనెల 14వ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కటోరమైన దీక్షతో ఒంటి కాలుపై తపస్సు చేసి పరమశివుని ఒప్పించి మెప్పించి పవిత్ర గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానుభావుడు భగీరథుడు అని, అలాంటి మహనీయుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఈ సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. సగర జాతి కుల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాలలో సగరులు ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించాలని సగర జాతికి ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు భగీరథుని జయంతి వేడుకలు జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి ఎన్నికల కోడ్ రావడంతో ఈ సంవత్సరం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించనున్న శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సగరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర లు ఉన్నారు.

ఓటర్ 'గ్రేట్' అనిపించేనా..?

- నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం
- కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలకూ పూర్తి ఏర్పాట్లు
- మొత్తం 3986 పోలింగ్ కేంద్రాలు.. 1676 పోలింగ్ లొకేషన్లు
- సుమారు 45 లక్షల ఓటర్లు ఓటు హక్కు వినియోగదారులు
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మే 12 (జనం సాక్షి)

నేడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ప్రశాంతంగా తరలివెళ్లారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద మరొక సారి పోలింగ్ అధికారులు, సిబ్బందికి ఈవిఏంపై పూర్తి అవగాహన కల్పించారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. అంతకు ముందు ఎన్నికల సంఘం సూచనల మేరకు ఏఏ చర్యలు తీసుకోవాలో ప్రత్యేకంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తయారు చేసిన వీడియో ద్వారా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా మాక్ పోలింగ్ చేయాల్సిన సమయం సంబంధించిన నిబంధనలు ఉదయం 5.30 గంటల కు ఇద్దరు ఏజెంట్లు సమక్షంలో పి ఓ నిర్వహించాలి, ఆ సమయానికి ఎవ్వరూ రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి ఇప్పటికి కూడా ఏజెంట్లు ఎవ్వరూ రాని పక్షంలో పిఓ నే మాక్ పోలింగ్ నిర్వహించాలి. ఉదయం 7 గంటల వరకు పోలింగ్ కు ఈ వి ఎం లను సిద్ధంగా ఉంచాలి. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జూబ్లి హిల్స్, ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్, సికింద్రాబాద్ వెస్లీ కాలేజ్ లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెగ్మెంట్ లో ఏర్పాటు చేసిన డి ఆర్ సి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెస్లీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన అల్పాహారంను పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోజ్ తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్, హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో చార్మినార్, యాకత్ పుర అసెంబ్లీ సెగ్మెంట్ లలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మే 13 తేదీన జరిగే ఎన్నికల్లో ఓటర్ల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సోమవారం జరుగు పోలింగ్ రోజున ఎండ తీవ్రత ఎక్కువగా ఉండకపోవచ్చునని అయినప్పటి ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు జిల్లా ఎన్నికల అధికారి పూర్తి ఏర్పాటు చేసినట్లు సిఈఓ వివరించారు. నగరంలో ఓటు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యత గుర్తెరిగి ఓటును వినియోగించుకో వలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోజ్ మాట్లాడుతూ..జిల్లాలో రెండు సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 3986 పోలింగ్ కేంద్రాలలో సుమారు 45 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1676 పోలింగ్ లొకేషన్లు కలవు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు, షామియానా, డ్రింకింగ్ వాటర్, ఓటర్ అసిస్టెంట్ బూత్ ల ఏర్పాటు చేసినట్లు, అదేవిధంగా పోలింగ్ సిబ్బందికి లైటింగ్, టాయిలెట్ తదితర వసతులు ఏర్పాటు చేసినట్లు భోజనం, జూస్, మజ్జిగ ఇవ్వనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. అంతేకాకుండా ప్రతి పోలింగ్ కేంద్రం లో మెడికల్ సిబ్బంది ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు పోలింగ్ సిబ్బందికి అనారోగ్యం కారణంగా ఇబ్బందులు ఉంటే మెడికల్ అధికారులు 108 అంబులెన్స్, మెడికల్ ఎమర్జెన్సీ, జిహెచ్ఎంసి కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

దేశం కోసం ధర్మం కోసం బిజెపిని గెలిపించాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి

మహేశ్వరం, మే 12 (జనం సాక్షి)

దేశం కోసం ధర్మం కోసం బిజెపిని బలపరచడానికి ప్రజలు సిద్దం గా ఉన్నారన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి అన్నారు. మీర్పెట్ కార్పొరేషన్‌లో బిజెపి అధ్యక్షులు కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ, ఫ్లోర్ లీడర్ కే గోవర్ధన్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లదుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,మీర్పెట్ కార్పొరేషన్ బిజెపి ఇంచార్జ్ కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ కరోనా మహమ్మారి నుండి వ్యాక్సీన్‌ను దేశ ప్రజలకు ఇప్పించి ప్రాణాలు కాపాడి ప్రజల బాధలు చెప్పుకోవడానికి రామజన్మ భూమిలో భవ్యమైన రామ మందిరమును నిర్మించినందుకు మేమంతా మోదీతోనే కమలం పువ్వు గుర్తు కే ఓటు వేసి మోదీ కి చేవెళ్ల పార్లమెంట్ ను బహుమతి గా ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. అబ్కీ బార్ 400 పార్‌లో చేవెళ్ల ఉండబోతుందని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం బిజెపినీ బలపరచడానికి సిద్దంగా ఉన్నారన్నారు. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆ ప్రతిష్టా పాలు చేస్తూ ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మరో కొండ విషేశ్వర్ రెడ్డికి సోషల్ మీడియాలో ప్రాచారం చేస్తూ చిల్లర రజాకీయాలకు పాల్పడుతూ ఉన్నారంటే పరోక్షంగా ఓటమిని అంగీకరించి నట్లే అన్నారు. వారిపై ఎలాక్షన్ కమిషన్‌కు కంప్లైంట్ ఇచ్చామన్నారు. కార్యక్రమములో బీజేపీ నేతలు కే సోమేశ్వర, గాజుల మధు, సూల ప్రభాకర్, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు నారాయణపేట జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నారాయణ పేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి సూక్ష్మ పరిశీలకుల, ఫైనల్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా,రిటర్నింగ్ అధికారి జి. రవి నాయక్ ,నారాయణ పేట జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్షల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించారు. రెండు నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలకు గాను రిజర్వుతో కలుపుకొని 171 మంది సూక్ష్మ పరిశీలకులను అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటాయించారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 270, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 284 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 2624 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. నారాయణపేట నియోజకవర్గానికి 320 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 320 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 640 ఓపీవోలను తీసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి 336 మంది ప్రిసైడింగ్ అధికారులు, 336 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 672 మంది ఓపీవోలను తీసుకున్నారు. వీటితో పాటు రెండు నియోజకవర్గాలలో ఒక్కో దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు.

జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి బ్యూరో మే 12 (జనంసాక్షి)

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రేపు వనపర్తి జిల్లాలో జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఎన్నికల నిర్వహణకు బయలుదేరిన పోలింగ్ సిబ్బంది, భద్రతా దళాల వాహనాలకు ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి జెండా ఊపి శుభాకాంక్షలు తెలుపుతూ సాగనంపారు. ఉదయం నుండి చిట్యాల మార్కెట్ గోదాములో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వనపర్తి నియోజ కవర్గంలో 307 పోలింగ్ కేంద్రాల్లో రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 307 పోలింగ్ స్టేషన్ లకు 32 రూట్ లు 16 కౌంటర్‌లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవియంలు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన భద్రతా మధ్య రూట్‌ల వారీగా పంపి ంచడం జరిగింద న్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహిం చాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయా న్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో చలువ నీడతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిం దన్నారు. రేపటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికీ ఓటు వేయాలని ప్రజలను కోరారు.

లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

వనపర్తి బ్యూరో మే12 (జనం సాక్షి)

అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, పేర్కొన్నారు.వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా పోలిస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నాం. శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 1233 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ,ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, 61 క్విక్ రియాక్షన్ టీమ్స్ క్యూ ఆర్ టి స్ట్రయికింగ్ ఫోర్స్ టీమ్స్ 15, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ 04 , కేంద్ర బలగాలు, కర్ణాటక హెూమ్ గార్డ్స్ – 300 మంది, అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో ఎన్ సీసీ, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ కూడా ఉపయోగిస్తామని అన్నారు.

పాలమూరు ఎంపిగా అరుణమ్మ గెలుపు ఖాయం

బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)

దేశాభివృద్ధి కోసం మళ్లీ మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని చేయాలని పాలమూరు ఎంపిగా డికె.అరుణ మ్మ ను చేయాలని ప్రజలు ఎప్పుడో ఫిక్స్ అయ్యారనీ బిజెపి నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు. బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. ఈ సారి ఎన్డీఏకు 4వందలకు పైగా ఎంపి సీట్లు రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని అన్నారు. నారాయణపేటలో ఈ నెల 20న జరిగిన ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచార సభతో అరుణమ్మ విజయం ఖాయం అయిందన్నారు. గతంలో భారత్ అంటే ప్రపంచ దేశాలు చిన్న చూపు చుసేవని నేడు ప్రధాని కృషి వల్ల అగ్ర దేశాల సరసన భారత్‌ను నిలబెట్టారన్నారు.అలాగే గత ప్రభుత్వాలు అవినీతి అధర్మ పాలన సాగించాయి గత 10ఏళ్లలో బిజెపి ప్రభుత్వం ఒక్క మచ్చ లేని అవినీతి లేని న్యాయవంతమైన ధర్మ పాలన అందిస్తున్నారని అన్నారు. దీంతో ప్రజలు బిజెపిని గెలిపించేందుకు సన్నద్ధం అయ్యారని అన్నారు.

దేశగతిని మార్చేది ఓటర్లే

- **ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి**
- **డాక్టర్ సుబ్రహ్మణ్యం**

శివ్వంపేట మే 12 (జనం సాక్షి):

ప్రజలందరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటును వినియోగించుకోని దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లయన్స్ క్లబ్ బాలానగర్ ప్రెసిడెంట్ మండల పరిధిలోని దొంతి గ్రామా నివాసి డాక్టర్ వీ. బాలసుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మన ప్రజాస్వామ్య దేశానికి ఓటు అనేది దేశ గతిని ప్రగతిని మారుస్తూ దిశా నిర్దేశం చేసేదన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలలో నిరక్షరాస్యులైన కొంతమంది ఎవరో ఏమో ఇస్తారని ఆశించకుండా దేశ ప్రగతిని సకల జనుల హితాని కోరుతూ ప్రతి ఒక్కరూ ఈ ఓటు వేసే కార్యక్రమంలో భాగాస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని మన భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రపంచ దేశాలే ఆశ్చర్యపోతున్నాయన్నారు. మనం మన భారతదేశంలో జన్మించి మనకు మన రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎందుకు కాల రాసుకోవాలని ఆయన ప్రశ్నించారు, ఓటు హక్కు ద్వారా దేశ ప్రజలు తమకు నచ్చిన నాయకుడీని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 13న మన తెలంగాణ రాష్ట్రంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలందరూ పోలింగ్ బూత్ కేంద్రాలు చేరుకొని స్వచ్ఛందంగా 100 శాతం ఓటింగ్‌లో పాల్గొనాలని ఓటర్లకు డాక్టర్ వీ. సుబ్రహ్మణ్యం సూచించారు.

మండలంలో విచ్చలవిడిగా మద్యం, డబ్బుల పంపిణీ

మునిపల్లి, మే 12(జనం సాక్షి)

ఎంపీ ఎన్నికలో తమ తమ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాన పార్టీల నాయకులు ఓటర్లను ఆకర్షంచడానికి వారిని అనేక ప్రలోభాలకు గురిచేస్తున్నారు.సోమవారం నాడు జరిగే పోలింగ్‌లో వారి ఓట్లను తమ వైపుకు తిప్పు కోవడానికి మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మద్యం, డబ్బులు విచ్చలవిడిగా పంపిణి చేస్తున్నారు. ఇతర పార్టీల ఓట్లను తమకు పడేలా చేయడానికి వారికి ఏమి కావాలో మధ్య వర్థుల ద్వారా తెలుసుకుంటూ వారికీ డబ్బులు, మద్యం పంపిణి చేస్తున్నారు .ఆయా పార్టీల నాయకులు తమ తమ గ్రామాలలో మేజర్టీ సాధించి కాంగ్రెస్ నాయకులు మంత్రి దామోదర్ వద్ద, బిఆర్ ఎస్ నాయకులు హరీష్ రావు వద్ద, మెప్పు పొందడానికి ప్రయత్నిస్తున్నారు.ఈ ఎన్నికలు గ్రామ పంచాయతి ఎన్నికల్ని తలపిస్తున్నాయని మండల ఓటర్లు చర్చించుకుంటున్నారు.

పారదర్శకంగా ఎన్నికల పోలింగ్ చేపట్టాలి

- **పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**
- **జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌రాజ్**

మెదక్ బ్యూరో మే 12 (జనం సాక్షి)

ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా ఎన్నికల పోలింగ్ జరిగేలా చూడాల్సిన బాధ్యత పోలింగ్ సిబ్బంది దే నని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ నియోజకవర్గం కు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో , మెదక్ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ ను నిర్వహించాలనీ చెప్పారు. ఉదయం 05.00 గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలన్నారు. ఉదయం 07.00 గంటలకు వాస్తవ పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని నివేదించాలనీ అన్నారు. ఈవిఎంలకు ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా, ఏమైనా సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు నివేదించాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధన ల మేరకు సీల్ వేసి రిసెప్షన్ కేంద్రాలలో అప్పగించాలనీ చెప్పారు. సజావుగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఎన్నికల సామాగ్రి పంపిణీకి పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగిందని తెలిపారు ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సీనియర్ సిటిజన్స్ కు, పిడబ్ల్యుడి ఓటర్స్ కు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ అందుబాటులో ఉంటాయని వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ రమాదేవి, డిఎస్‌పి రాజేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, సంబంధిత తాసిల్దారులు, పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటే మీ ఆయుధం-ధైర్యంగా ఓటేయండి

జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

నేటి ఎన్నికలకు పకడ్బందీ చర్యలు

వనపర్తి బ్యూరో మే12 (జనంసాక్షి)

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈవీఎంలను పంపిణీ కేంద్రం నుండి జిల్లాలో గల అన్ని పోలింగ్ కేంద్రాలకు భారీ భద్రత మధ్య తరలించడం జరిగినదని, జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, పోలీస్ అధికారులు సిబ్బంది అందరికీ భద్రత పరంగా సూచనలు అందించడం జరిగినదని,ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక్కో పోలీస్ అధికారిని నియమిస్తూ పంపిణీ కేంద్రం నుండి ఈవీఎంలకు రక్షణగా స్ట్రైకింగ్ ఫోర్స్ ను పంపడం జరిగినదని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా శాంతియుతంగా జరిగేలా భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పోలీసు అధికారి ఉంటారని ఏటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించే లాగున పెద్ద సంఖ్యలో రూట్ మొబైల్ పార్టీలను నియమించడం జరిగినదని సెక్టార్ ఇన్చార్జిలనే కాకుండా ఒక్కో ప్రాంతానికి డీఎస్పీ స్థాయి అధికారులను నియమించినట్లు తెలియజేశారు.అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో భారీ మొత్తంలో కేంద్ర ఆర్మూడ్ బలగాలు స్పెషల్ పార్టీ పోలీసుల ద్వారా భారీ భద్రత విధించామని ఎన్నికలకు ఆటంకం కలగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని ఎవరికి భయపడకుండా ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలింపు

- **నేడు(మే 13)న జరుగనున్న పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు**
- **పంపిణీ కేంద్రా ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్**

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పంపిణీ కేంద్రాల నుండి పొలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను భద్రంగా తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ సూచించారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణం లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్ నగర్ నియోజకవర్గంకు సంబంధించి, దేవరకద్ర అసెంబ్లీ నియోజ కవర్గం కు సంబంధించి మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి బిఆర్‌అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవిఎం లు, పొలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాల్లో పంపిణీ కి చేపట్టిన ఏర్పాట్లపై, పొలింగ్ సిబ్బంది హాజరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ మాట్లాడుతూ మే 13న పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ ను జాగ్రత్తగా తీసుకొని వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని తెలిపారు. అన్ని సక్రమంగా చూసుకోవాలని, ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ.వి.ఎం.లు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవిఎం లను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత జాగ్రత్తగా మహబూబ్ నగర్ లోని స్ట్రాంగ్ రూములకు తరలించాలని పేర్కొన్నారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. జడ్చర్లలోని బిఆర్‌అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జడ్చర్ల నియోజక వర్గం కు సంబందించి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్‌తో పాటు మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పార్లమెంటు నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, ఎస్‌పి.హర్ష వర్ధన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పహారా

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జిల్లాలో నేడు (మే 13)న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఉన్న 3 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి సెక్టార్ అధికారులు, పోలీస్ రూట్ ముబైల్ అధికారులు, ఆర్ముడ్ అధికారులతో పోలింగ్ అధికారులను పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు పటిష్టమైన భద్రతతో తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రలైన మహబూబ్ నగర్ నియోజకవర్గం బాలుర జూనియర్ కళాశాల, దేవరకద్ర నియోజకవర్గం బాలికల జూనియర్ కళాశాల నందు మరియు జడ్చర్ల నియోజకవర్గం డాక్టర్ బిఆర్ కళాశాల జడ్చర్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఆదివారం ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రతపై పలు సూచనలు చేశారు. జిల్లా పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 922 సివిల్ ఏఆర్ ఫోర్స్, జిల్లా హెచ్‌జిఎస్, 200–కర్ణాటక హెచ్‌డిఎస్ , 200– సిఐడి డిపార్ట్మెంట్, 270 మంది ఎస్‌సిటిపిసిఎస్, 150 మంది టిఎస్ ఎస్ పి మరియు 270 మంది కేంద్ర బలగాలు, మొత్తం 1962 మందినీ పోలింగ్ బందోబస్త్ కు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే, ప్రలోభాలకు గురి చేసే డబ్బులు, మద్యం , వస్తువులు పంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఇడుగుతుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలు ఉల్లంఘించి, ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించిన, అల్లర్లకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హర్షవర్ధన్ హెచ్చరించారు.

మహబూబ్ నగర్ లోని 34 వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల నర్సింహులు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని లాల్య నాయక్ తండాకు చెందిన కాట్రవత్ రాజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దర్శనమిస్తున్న వాల్ పోస్టర్లు

సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారాల ప్రక్రియకు శనివారం నాటికే తెరపడిన ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు, వాల్ పెయింట్‌లు మాత్రం ఇంకా జిల్లాలో పలు ప్రాంతాల్లో దర్శనమిస్తూనే ఉన్నాయని సామాజిక కార్యకర్త ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారుల సమన్వయ లోపం, అలసత్వం కారణంగా ఫ్లెక్సీలు, హెూల్డింగ్‌లు దర్శనమిస్తున్నాయనీ, ఉంటే మమ్మల్ని అడిగే వారు ఎవరని ధీమాతో ఎన్నికల అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రవీణ్ విమర్శించారు. శనివారం నాటికి ఎన్నికల ప్రచారాలు ముగిసినప్పటికీ (ఆదివారం) నేటి సాయంత్రం వరకు జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో ఆయా పార్టీల ఫ్లెక్సీలు, ఓటింగ్‌లు, వాల్ పోస్టర్లు ఇంకా అలాగే ఉన్నాయని ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాటిని తొలగించాల్సిన అధికారులు పట్టించుకోవడం ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకమని ఆయన అన్నారు. భూత్పూరు మండలంలోని ఎన్నికల అధికారులు వాల్ పోస్టర్లను, ఫ్లెక్సీలను తొలగించామని చెబుతున్నప్పటికీ మద్దిగట్ల గ్రామంలో ఇప్పటికి వాల్ పోస్టర్లు దర్శనం ఇస్తున్నాయనీ అయన విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన పోస్టర్లను అన్నింటిని క్లోజ్ చేసిన ఎన్నికల అధికారులు అధికార పార్టీ పోస్టర్లను మాత్రం అలాగే వదిలేయడం విమర్శలకు తావిస్తోందని అయన పేరొన్నారు.

ఆమె 'నాగరికత'



నాకు నదుల పుట్టుక, వాటి పరీవాహక ప్రాంతాలు, నదుల ఒడ్డున వెలసిన నాగరికత.. ఇవన్నీ చూడటం, తెలుసుకోవడం ఒక ఆసక్తి. అనుకోకుండా ఒకరోజు అర్ధరాత్రి నదీ తీరానికి వెళ్ళాల్సి వస్తుందని, మహాభారతంలో గాంధర్వ పర్వంలో ఒకే రేవులో అనేక మంది స్త్రీలు దుఃఖిస్తూ తమ సౌభాగ్యాన్ని తుడిచేసుకుంటూ నల్లపూసలని తెంచి వేసినట్లే ఈ ఆధునిక కాలంలో కాస్తో కూస్తో అభ్యుదయ భావాలతో బ్రతికే నాకు అలాంటి స్థితి వస్తుందని నేనేనాడూ ఊహించలేదు. అందులో "గడప బొట్టు" లాంటి కథ వ్రాసిన నాకు వాస్తవ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఏం చేయాలో అన్న స్పష్టమైన ఆలోచనయితే ఉంది కానీ ఇంత దారుణంగా అర్ధరాత్రి నదీ తీరానికి వెళ్ళాల్సిన పరిస్థితి వస్తుందని అనుకోలేదు. అసలలాంటి తలంపే నాకు పెద్ద అవమానంగా తోస్తాను.

ఎందుకంటే.. నాకు చిన్నతనం నుండి భర్త చనిపోయిన స్త్రీలని తోడబుట్టినవారు, బంధువుల మధ్య కూర్చోపెట్టి మరీ చేసే తతంగాలంటే పరమ అసహ్యం. మా పెదనాన్నగారి కూతురు, మా అక్కకి ఇలాంటి తంతే నిర్వహించారని తెలిసి బాధపడ్డాను. అక్కని ఇంటికి నిద్రకి పిలిచినపుడు ఆమె వస్తున్నప్పుడు ఎదురుగా వెళ్ళొద్దని, లోపలి గదిలోనే కూర్చోమని మా అమ్మ ఆజ్ఞ జారీ చేసినా నేను పట్టించుకోలేదు. అక్క వచ్చినప్పుడు ఆమెకు ఎదురుగా వెళ్ళి చూసాను కూడా. తర్వాత అమ్మ చేత రెండు మొట్టికాయలు తిన్నాను. మరి కొంతకాలానికే నేను పురిటి మంచంలో ఉండగానే తాతయ్య చనిపోవడంతో, మా నాయనమ్మకి అలా చేస్తుంటే తట్టుకోలేక ఏడ్చేసాను. మా అన్నయ్య, చెల్లి, మేమంతా వ్యతిరేకించినా మా మాట చెల్లుబాటు కాక అనాగరిక మూక ఆమెని ఆ అర్ధరాత్రి సమయంలో మరింత దుఃఖానికి గురిచేసే తీరారు. పసుపు రాసుకోవడం, ఇంత మందాన కుంకుమ దిద్దుకోవడం, రంగు రంగుల గాజులేసుకుని నిర్దాక్షిణ్యంగా పూలని తెంపి జడలో అలంకరించుకోవడం, వాటివల్లే అందంగా ఉన్నామని భ్రమపడటం లాంటివన్నీ లేనిదాన్ని. అలాగే మనిషికన్నా తాళిని గౌరవించడం, పరమ పవిత్రంగా కళ్ళకద్దుకోవటం లాంటివన్నీ చేయని పెడసరం మనిషిని కూడా. అకస్మాత్తుగా ఇంటికి బంధువులో, తెలిసినవారో వస్తే వారికి కొత్తగా మతం పుచ్చుకున్న వారి మాదిరిగా కనబడతాను. ఎవరన్నా సుద్దులు చెప్పినా వినేసి, నవ్వేసి ఊరుకుంటాను తప్ప నాకిష్టం లేని పని ఎన్నటికీ చేయని మొండిదాన్ని. అలాంటి నా చేత తెల్లచీర (విధవరాలు కట్టే చీర) కట్టించి కొంతమంది తృప్తిపడ్డారు. తోడబుట్టిన వారికి మంచిది కాదంట, కీడు జరుగుతుందని కొందరు ఏవేవో వ్యాఖానాలు.

నా భర్తకి 13 నెలల క్రితం ఊపిరితిత్తుల క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. ఒక అధునాతన చికిత్సా కేంద్రంలో ఆ విభాగానికి చెందిన వైద్యులు కూడా కొన్ని నెలలకు మించి బ్రతకడం కష్టమని, చికిత్స కూడా వద్దని సూచించారు. అయినా చికిత్స చేయించదలచాము. బ్రతికినన్నాళ్ళు వైద్యుల సూచన మేరకు నడుచుకుంటూ చికిత్స చేయించాము.

నలభై రోజుల క్రితం ఆయన చనిపోయిన తర్వాత నాలుగోరోజు విపరీతంగా వస్తున్న బంధువులను చూసి నా మనసులో మాటని మా కుటుంబాలలో ఉన్న అత్తలు, ఆడపడుచులు, తోటికోడళ్ళు అందరూ కలిసి కూర్చున్నప్పుడు చెప్పేసాను. "పసుపు రాయడాలు, కుంకుమ తుడవడం, గాజులు పగలగొట్టడం లాంటి విషయాలు నేను ఏమీ చేయను. నాకు వాటిపట్ల ఆసక్తితో ఎప్పుడూ ధరించలేదు. ఇప్పుడు ప్రత్యేకంగా ధరించి వాటిని తీసేయడం లాంటివి నేను చేయను. మీరందరూ ప్రత్యేకించి ముఖం చూసే రోజు అంటూ రావద్దు, స్వీట్స్ లాంటివి తేవద్దు. వివాహం ద్వారా నాకు ఏవైతే నా శరీరంపై తోడయ్యాయో అవే తీసేసి ప్రక్కన పెడతాను, మిగతావి నేను చేయను" అని చెప్పాను. ఈ తరం వారందరూ హర్షించి మనఃస్ఫూర్తిగా అభినందించారు. అత్తల తరం వారు కొంత వ్యతిరేకత.. ప్రక్క గదిలోకి వెళ్ళి చర్చలు పెట్టారు.

నాకు తెలుసు.. నాకు తెలుసు.. నా చుట్టూ ఉన్నవారందరూ దేని గురించి ఆలోచిస్తున్నారో. నాకొక అగ్ని పరీక్ష పెట్టదలచారన్నది నాకు సుస్పష్టంగానే తెలిసిపోతోంది. ఇలాంటిది ఏదో ఎదుర్కోవాల్సి వస్తుందని ఒక సంవత్సర కాలం నుండి నేను తయారుగానే ఉన్నాను. జనన మరణాలు మన చేతిలో ఏమీ ఉండవన్నది రోగికి, వైద్యం చేస్తున్న డాక్టర్‌కి కూడా తెలియదు. ఏ రోజున ఏమి జరగనున్నదో.. ఆయనకన్నా నేను ముందుగా చనిపోతే? అన్న ఆలోచన వచ్చి ఆగిపోయేది కూడా. జరిగేది జరిగే తీరింది. ఇక జరపాల్సింది మా వంతు అన్నట్లు ఉన్నారు ఈ కొందరు. మా అత్తగారు కూడా సాంప్రదాయాలు అని పెట్టింది ఎందుకు? అవన్నీ చేయకపోతే ఎట్లా? అని వ్యాఖ్యానించినట్లు విన్నాను. ఎవరి సూచన మేరకో మా అన్నయ్య భార్య గాజులు, పూలు, పసుపు, కుంకుమ, స్వీట్స్ తెచ్చి నా ఎదురుగా పెట్టింది. స్వీట్స్ తెచ్చి డైనింగ్ టేబుల్‌పైన, మిగతావన్నీ తీసి అద్దం అలమారలో పెట్టేసాను.

మా హౌస్ ఓనర్ కాల్ చేసి తొమ్మిదో రోజునో, పన్నెండో రోజునో, పదిహేనో రోజునో చేసే కార్యక్రమాలన్నీ ఇంట్లో చేయవద్దని చెప్పారు. పెద్ద కర్మ లాంటి సంస్కారాలేమీ ఇంట్లో చేయమని, పార్కింగ్ ప్లేస్‌లో చేసుకుంటామని చెప్పాను. మళ్ళీ తొమ్మిదో రోజు, పదకొండో రోజు అని ప్రత్యేకంగా చెప్తుంటే అప్పటికి గాని విషయం నాకర్థమై, అలాంటివన్నీ ఏమీ చేయనని చెప్పాను. దాదాపు పన్నెండు నిమిషాల సమయం అదే విషయం రిపీట్ చేస్తూ వచ్చారు. నాకు మనసుని మెలేసే నొప్పితో పాటు చెవి నొప్పి వచ్చి మాట్లాడటం ముగించాను. సొంతిల్లు లేకపోవటం అంటే ఏమిటో అర్థమై మనో దుఃఖం వెల్లువలా ముంచేసింది నన్ను. తర్వాత రోజు నా కొడుకు, పెద్దవాళ్ళు అందరూ కూర్చుని పెద్ద కర్మ రోజు ఎంతమందిని పిలవాలి, ఎంత ఘనంగా చేయాలో బంధుమిత్రులకి చేసే విందు భోజనాల్లో ఏమేమి వంటకాలు వడ్డించాలి అని మాట్లాడుకుంటుంటే, నేను తక్కువ ఖర్చుతో ముగించేసి, ఏదైనా అనాథ శరణాలయానికి విరాళం ఇవ్వాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే ఆ మాటని తోసిపుచ్చి ఘనంగా చేయాల్సిందే అని, చావు కూడా పెళ్ళి లాంటిదే అన్న మాటలని, తీరుని నిజం చేయాల్సిందే అని కంకణం కట్టుకున్నాడు నా కొడుకు.

అదే సమయానికి మళ్ళీ నాకొక ఫోన్ కాల్. మా ఇంటి ఓనరు పిన్నిగారు. ఇంట్లో పదకొండో రోజో, పదిహేనో రోజో చేసే కార్యక్రమం చేయొద్దు అని. పైగా ఆ మాటలని విన్నపం అనుకోమని చెబుతుంటే నాకు ఎందుకు బ్రతికి ఉన్నానా అని విరక్తి కలిగింది. నేను దుఃఖిస్తూ ఉంటే మా అబ్బాయి చాలా బాధపడ్డాడు. మా నాన్నగారికి ఏమి చేయాలో కొడుకుగా నేను అన్నీ చేస్తాను. అమ్మని మాత్రం అలా చేయి, ఇలా చేయి అంటూ మీరెవరూ బలవంతపెట్టవద్దు. ఆమెకి ఎలా ఇష్టమయితే అలా ఉండనీయండి అని చెప్పాక కాస్త సతాయించడం మానుకున్నారు. అర్థంలేని ఆచారాలతో, అనుమానపు భయాలతో సంకోచించే వీళ్ళందరూ చదువుకున్నవారు, స్పెక్యులేషన్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవాళ్ళు. షేర్ల ధర ఎప్పుడు పతనమవుతుందో తెలియదన్నట్లు ప్రాణం ఎప్పుడు

రేపటి సంచికలో

అమ్మ ఓడిపోయింది



"టీచర్ వాడు చచ్చిపోయాడు" ఆనందంగా చెప్పింది సంతోషి.

"వారం రోజులు బడికి రాలేదు ఎందుకు అంటే.. ఎవరో చచ్చిపోయారంటవేం" మందలించింది టీచర్. "అవును టీచర్, నేను పుట్టినందుకు మా అమ్మను కొట్టి.. అమ్మను వదిలేస్తాననినన్ను, అక్కను చంపుతానన్నవాడు. తాత వాడి కాళ్ళు పట్టుకొని బతిమిలాడితే అక్కను మాత్రమే సాదడానికి ఒప్పుకున్నవాడు.. ఇన్నేళ్ళు నాకు అమ్మను దూరం చేసినవాడు చచ్చాడు టీచర్" ఉద్వేగంగా చెప్పింది సంతోషి.

జలధి టీచర్ ఆ పసిదాని పరిస్థితి కొంత అర్థం చేసుకుంది.

"సరె సరె, నువ్వెందుకు ఎళ్ళావ్ వాడు చస్తె, వాడంటె నీకసహ్యం కదా" టీచర్ అడిగింది.

"అదే టీచర్ వాడు చస్తె చూడ్డానికి కూడా రానన్నదట మా అక్క. అంతగా హింసపెట్టాడు అక్కను వాడు. ఏదో స్నేహగృహం అని బాధిత మహిళల కోసం పనిచేస్తుందట అక్కడ తలదాచుకుంటున్నది.

మా తాత పట్టుపట్టీ తీసుకుపోయ్యాడు.

నేనే తలకొరివి పెట్టి వచ్చా వాడికి"

గాలి పీల్చుకుంది ఆ అమ్మాయి.

పిల్ల వెంటే తోడుగా వచ్చి బయటె నిల్చున్న నరసయ్య ఆ మాటలన్ని వింటున్నడు. మరి మీ అమ్మ మీతో వచ్చిందా? అడగింది టీచర్.

"రాలేదు. ఐదు సంవత్సరాలు కాంట్రాక్టుకు మా అమ్మను పనిమనిషిగా కుదిర్చి డబ్బులు తీసుకున్నాడు వాడు. ఇంకా రెండేళ్ళ వరకు రాలేదు" బాధగా చెప్పింది సంతోషి.

"బాధ పడకు సంతోషి. నేను నిన్ను చదవిస్త మా ఇంటికి రామ్మా," ధైర్యం చెప్పింది.

"లేదు టీచర్ మా తాతకు ఎవరున్నరు నేను తప్ప. నాకు ఏ అవసరం వచ్చినా మీ దగ్గరికె వస్తాను" అమ్మ మనసున్న సంతోషి అన్నది. "నీకు మీ తాతమీద మీ అమ్మ మీద కోపం లేదా.." అడిగింది జలది. తాత సగటు తండ్రె కదా తన బిడ్డ కాపురం సక్క చేసిండు. మా అమ్మమ్మ పిసరంత ధైర్యం నన్ను కాపాడింది. అమ్మకు ధైర్యం చెప్పె వాళ్ళు లేరు చదువు లేదు. భర్తకు ఎదురు చెప్పలేక నరకం చూసింది. టీచర్ మీ వంటి వారు ఇచ్చే చైతన్యం నా లాంటి వాళ్ళను కీచక సమాజం నుండి కాపాడి.. ఆత్మ విశ్వాసాన్నిచ్చి అమ్మను తాతను క్షమించె దయాగుణం నేర్పింది. సంతోషి మాటలు వింటున్న నరసయ్య గతంలోకి జారుకున్నాడు.

అమ్మా.. అమ్మా.. అమ్మా..

అంట ఏడుస్తాంది. పసిది.

అమ్మ నేనేం సేయనే అంట ఏడుస్తాంది. పసిదాని తల్లి..

అయ్యో.. తల్లి ఏమి సెప్పనే బిడ్డల్లారా అంట ఏడస్తాంది అరవై ఏళ్ళ ముసలమ్మ.

కొన్ని వందల సార్లు మనసులో అదె అనుకుంట ఏడిసిన్రు.

రాత్రంత ఏడస్తనే ఉన్నరు ముగ్గురు.ఎవ్వరు నిద్రపోలేదు. వాకిట్ల పండుకున్న మల్లయ్య కోడికూతకు లేసి ఇంట్లకు వచ్చిండు.

సంటిది జరంతో అమ్మా అమ్మా అని ఏడవడం సూసిండు. మిగిలిన ఇద్దరు కండ్లు తుడుసుకున్నారు మల్లయ్యను సూసి.

ఏడుసుకుంట కూసుంటె ఏమయతది? పసిదాన్ని మీ అమ్మకిచ్చి పెద్దదాన్ని లేపి బయలెల్లు బిడ్డా! పట్నం బండి ఏల్లయ్యింది. అన్నాడు నరసయ్య.

తల్లి బిడ్డలు ఉలికి పడ్డరు. అనుకున్నంత అయ్యింది.., తమ ప్రమేయం లేకుండానే తమ జీవితాల నిర్ణయం జరిగింది.

ఒక నిర్ణయం జరిగిపోయింది. తల్లీబిడ్డల జీవితాలను శాసిస్తూ.

అల్లుడి షరతుకు నరసయ్య ఆమోద ముద్ర వేసిండు.

ఏదన్న పని సేసుకుంట నేను మీ దగ్గరె ఉండి నా యిద్దరు పిల్లల్ని సాదుకుంట, నాయినకు సెప్పమ్మా

బలహీన గొంతుకతో అడిగింది సంటిదాని తల్లి.

నరసయ్య వైపు నిస్సహాయంగా భయంతోచూసింది ముసలమ్మ.

ఏందది సెప్పేది, ఏం పని చేస్తావు, ఎట్ల సాత్తవ్ ఇద్దరాడ పోర్లను. మొగన్ని వదలి ఒంటరిగా బతుకుతవా లోకం ఊకుంటదా పెద్దదాన్ని తీస్కరమ్మనె గదా నీ పెనిమిటి చెప్పిండు. చంటి దాన్ని ఏ అనాథ ఆశ్రంలన్న ఏస్తంలే మేము. నువ్ బయలెల్లు అన్నాడు నరసయ్య.

ఎర్రకోడి పెట్టనుకోసి కూరొండు.. కంచెకున్న సొరకాయపులుసు పెట్టు అన్నంత సులువుగా నాయినా.. అన్నది దీనంగ సంటి పిల్ల తల్లి. ఏందె మాలావ్ ఇదయతన్నవ్ నీ మొగడు మంచోడు సంటిదాన్నొదలిపెట్టి వస్తె నీతో కాపురం చేస్తాన్నడు.

పెద్దపిల్లను సాత్తన్నడు. లేక పోతే ఇద్దర్ని తిస్క పొయ్యి మీ అత్తతో కలిసి మీ యారాలు బిడ్డల సంపినట్టు సంపితే ఏమి చేస్తవ్ అన్నడు నరసయ్య. బ్రహ్మాస్త్రం ఉపయోగించబడింది పిచ్చుక మీద. సంటిదాని తల్లి నోరెత్త లేదు. నరసయ్య పెద్దపొల్లను తల్లిని బొంబయి తీస్కపొయ్యి అల్లునికి ఒప్పజెప్పి వచ్చి గాలి పీల్చుకున్నడు.

సంటిది పదినెలల పిల్ల. పుట్టినప్పట్నించి గొడవలె ఆడపిల్ల పుట్టిందని.

పసిపిల్లను ఏ గుడి కాడొ బస్ స్టాండ్లనో వదిలేసి వస్తన్నడు నరసయ్య.

ముసల్ది ఒప్పుకోలె పిల్లను తీస్కొని బాయిల పడతా అన్నది.

వచ్చే పించను నీకు నాకె సాలదు. ఈ ముసలితనంల సంటిదాన్ని ఎట్ల సాత్తవె ముసలి ముండ అని తిట్టిండు.

చాతకాన్నాడు చూద్దాం. మొండికేసింది ముసల్ది

తాతా తాతా నువు యింటికిపో బడయినంక వస్త అన్నం తిని మందులేసుకో అన్న పసిదాని మాటలతో గతం నుండి బయట పడ్డడు నరసయ్య. ఇంటి దారి పట్టిండు. ముసల్ది ఈ మధ్యనే కాలం చేసింది కిడ్నీలు పాడయి.

పసిదానికి పదిహేనేళ్ళు పదో తరగతి చదువుతోంది. పేరు సంతోషి. మా ఇంట్లో ఉండమ్మా నేను చదివిస్త అన్న టీచర్‌తో మా తాతకు ఎవరున్నరు?నేను మీ దగ్గరికొస్తె అవసరమున్నపుడు మీ దగ్గరికే వస్త టీచర్ అన్న సంతోషి మాటలకు నరసయ్యకు దుఃఖం తన్ను కొచ్చింది. ఈ అమృతపుఅంకురాన్ని మురికి కాలువల కలుపుదామనుకున్నాడు. ముసల్ది చచ్చి ఏడుందో ఈ అమ్మ చెట్టును కాచింది. అదే తనకు నీడనిచ్చేందుకు నిలబడింది అనుకుంట

కళ్ళు తుడుచుకున్నడు నరసయ్య.

"ఆడపిల్లలను చెట్లను కాపాడుదాం, ప్రకృతిని రక్షిద్దాం" నినాదాలిచ్చుకుంట రోడ్డు దాటుతోంది బడిపిల్లల గుంపు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు స్థానాన్ని భారీ మెజారిటితో కైవసం చేసుకోబోతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. నిత్యం జనం మధ్య ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావును గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించబోతున్నామన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలలో చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదని వెల్లడించారు. ఎంపిగా గెలిపిస్తే స్వంత పార్టీ కార్యకర్తలను దగ్గరకు రానివ్వని, జనం మధ్యకు రాని బీజేపీ అభ్యర్థిపై ఓటర్లు ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. మరోసారి నగరంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితం పునరావృతం కాబోతుందని ఆయన వివరించారు. ప్రజలు తప్పని సరిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, రంజన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ ఎం.ఎం పహాడీలో సైబరాబాద్ సిపీ పర్యటన

రాజేంద్రనగర్, మే12(జనం సాక్షి) : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని అత్తాపూర్ ఎం.ఎం పహాడీలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం సైబర్ సిపీ అవినాష్ మహంతి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తయినట్లు, రాష్ట్ర పోలీసులతో కేంద్ర బలగాలు మొత్తం 9 వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డిసిపి చింతమనేని శ్రీనివాస్, ఏసిపిటి. శ్రీనివాస్ అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి ,ఎస్సైలు ఉన్నారు.

మండలంలో వెలిసిన యువ ఆదర్శ పోలింగ్ కేంద్రాలు

మొయినాబాద్,12(జనం సాక్షి) : నేడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండంలోని అజీజ్నగర్, హిమాయత్నగర్, ఎత్మార్పల్లి గ్రామాల్లో యువ ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసి ముస్తాబు చేశారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లను ఆకర్షించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద స్వాగత బోర్డులతో పాటు పచ్చని మామిడి తోరణాలు, పూలమాలలు వేసి బెలూన్లతో ఓటర్లను ఆకర్షించే విధంగా ముస్తాబు చేశారు. ఒక రోజు ముందు ఆదివారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రంతో పాటు ఓటర్లు వచ్చే గేటు వద్ద స్వాగత తోరణాలను ఆకర్షణీయంగా నిర్మించారు. దీంతో మాడల్ పోలింగ్ స్టేషన్గా గ్రామంలోని ప్రజలు వీటిని ఒక రోజు ముందే సందర్శించి తిలకిస్తున్నారు. మండల పరిధిలోని అజీత్నగర్లో పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, హిమాయత్నగర్లో సంధ్యా, ఎత్మార్పల్లిలో శివ పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో కలిసి మాడల్ పోలింగ్ కేంద్రాలను ఓటర్లకు

ఆకర్షణీయంగా తయారు చేశారు. అధికారుల సూచనల మేరకు మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందిన ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

నిర్మానుష్యంగా రాజధాని

ఓట్ల పండుగకు ఊరెళ్లిన జనం

హైదరాబాద్, మే12(జనం సాక్షి) : బస్టాండ్ బిజీబిజీగా మారింది.. రైల్వే స్టేషన్ ఇరుకైపోయింది. హైవేలు మరీ చిన్నగా తయారయ్యాయి. ఓట్ల పండుగ.. సంక్రాంతి పండుగ రికార్డును బ్రేక్ చేసేసింది. ఓటు వేసేందుకు భాగ్యనగరం బయల్దేరి వెళ్లింది. ఓట్ల జాతరతో పాటు వరుస సెలవులు కావడంతో.. నగరవాసులు స్వస్థలాలకు క్యూకట్టారు. దీంతో భాగ్యనగరం బోసి పోయింది. ఎన్నికల పుణ్యమాని హైదరాబాద్ సిటీ అంతా ఒక్కసారిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయింది.రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. నో ట్రాఫిక్.. నో సిగ్నల్స్.. నో పొల్యూషన్‌తో భాగ్యనగరం, నయా నగరంగా కనిపిస్తోంది. కేవలం సంక్రాంతి పండుగ టైమ్‌లోనే సిటీలో కనిపించే ఇలాంటి దృశ్యాలు.. ఇప్పుడు ఓట్ల పండుగకు కనిపిస్తున్నాయి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల కోసం నగరవాసులు పల్లెబాట పట్టారు. తమకు నచ్చిన నాయకుడిని గెలిపించేందుకు సొంతూళ్లకు పయనమయ్యారు. ఎన్నికల వేళ ప్రయాణికుల తాకిడితో టీఎస్ ఆర్టీసీ సంక్రాంతి పండుగ రికార్డ్‌ను బ్రేక్ చేసింది.

సంక్రాంతి కన్నా 10 శాతం పైగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వినియోగించుకున్నట్లు టీఎస్ ఆర్టీసీ వెల్లడించింది. ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆర్టీసీ బస్సుల్లో 1.42 లక్షల మంది ప్రయాణించగా.. ఇందులో ఏపీకి 59,800 మంది జర్నీ చేసినట్లు పేర్కొన్నారు. రేపే పోలింగ్ కావడంతో ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగి అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్లలో ఉండే సెటిలర్లు పెద్ద ఎత్తున ఏపీకి వెళ్లినట్లు టీఎస్ ఆర్టీసీ వెల్లడించింది.

మహబూబ్ నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

- త్రినయని సీరియల్ నటి పవిత్ర దుర్మరణం
- బెంగళూరు నుంచి షూటింగ్ కోసం హైదరాబాద్ వస్తుండగా రోడ్డు ప్రమాదం
- మహబూబ్ నగర్ జిల్లా శేరిపల్లి వద్ద ఘటన
- పవిత్ర మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జీ తెలుగు చానల్ యాజమాన్యం

త్రినయని సీరియల్ లో 'తిలోత్తమ'గా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న బుల్లితెర నటి పవిత్ర జయరామ్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆమె మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో కన్నుమూశారు. ఈ వేకువ జామున పవిత్ర ప్రయాణిస్తున్న కారు హైవే నెం.44పై భూత్ పూర్ సమీపంలోని శేరిపల్లి వద్ద రోడ్డు డివైడర్ ను తాకి ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఇదే కారులో పవిత్ర కుటుంబ సభ్యులు, మరో నటుడు చంద్రకాంత్ కూడా ఉన్నారు. పవిత్ర మృతి చెందగా, కుటుంబ సభ్యులకు, చంద్రకాంత్ కు గాయాలయ్యాయి. పవిత్ర జయరామ్ కర్ణాటకకు చెందిన నటి. ఆమె టీవీ సీరియల్ షూటింగ్ కోసం హైదరాబాద్ వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పవిత్ర మృతితో తెలుగు, కన్నడ టీవీ పరిశ్రమల్లో విషాదం నెలకొంది.

జీ తెలుగు చానల్ లో ప్రసారమయ్యే 'త్రినయని' సీరియల్ లో పవిత్ర 'తిలోత్తమ' అనే నెగెటివ్ రోల్ పోషిస్తున్నప్పటికీ, ఆమెకు ఈ పాత్ర ద్వారా ఎంతోమంది అభిమానులయ్యారు. పవిత్ర రోడ్డు ప్రమాదంలో కన్నుమూయడం పట్ల జీ తెలుగు టీవీ యాజమాన్యం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆమె మృతి తీరని లోటు అని, 'తిలోత్తమ'గా ఆమె స్థానంలో ఇంకెవరినీ ఊహించుకోలేమని జీ తెలుగు చానల్ పేర్కొంది. ఆమె మృతి పట్ల జీ తెలుగు కుటుంబం చింతిస్తోందని వెల్లడించింది.

ఓటర్ స్లిప్ రాలేదా..?

హైదరాబాద్: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు సోమవారం జరుగనున్నది. పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. ఇప్పటికే ఎన్నికల సంఘం పోల్ చిట్టీలను పంపిణీ చేసింది. అయితే, చాలామంది తమకు ఓటర్‌స్లిప్స్ రాలేదని పేర్కొంటున్నారు. అయితే స్మార్ట్‌ఫోన్స్, కంప్యూటర్స్‌లు ఉన్న వారంతా ఇంటివద్దనే ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించింది. ఓటర్‌స్లిప్స్ రానివారంతా electoralsearch.eci.gov.in వెబ్ సైట్‌లోకి లాగిన్ కావాలి. క్కడ మూడు ఆప్షన్ కనిపిస్తాయి. ఓటర్ ఐడీ నంబర్, రాష్ట్రం పేరు, క్యాప్చా ఎంటర్ చేయగానే వివరాలు కనిపిస్తాయి. అందులో పేరు, ఓటర్ ఐడీ వివరాలు, పోలింగ్ బూత్‌కు సంబంధించిన వివరాలు ఉంటాయి. ఓటర్ లిస్టులో సీరియల్ నెంబర్‌తో సహా బూత్ నంబర్, పోలింగ్ బూత్ అడ్రస్ అన్నీ ఉంటాయి. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా ఓటర్ స్లిప్ వివరాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంది. గూగుల్ ప్లేస్టోర్‌కి వెళ్లి ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
13 మే 2024
తెలంగాణ

ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా..

కొత్తగూడెం మే 12 (జనంసాక్షి) :
జిల్లాలో నేడు జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100% ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో రేపు ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును

వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి..

ఖమ్మం రూరల్, మే 12 (జనంసాక్షి):
ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. లోక్ సభ సాధారణ ఎన్నికలు-2024 పురస్కారించుకొని ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించి ఎన్నికల బందోబస్తు విధులకు హజరవుతున్న పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఎన్నికల విధులలో పోలీస్ సిబ్బంది నిర్వహించే విధివిధానాలపై పలు సూచనలు చేశారు. సెక్షన్ 144 అమలులో వున్నందున భద్రతపరమైన అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు చూసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ పక్రియ ముగిసిన ఆనంతరం ఈవీఎంలు తిరిగి స్ట్రాంగ్‌రూమ్ కు వచ్చే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.230 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేశామని తెలిపారు.ఇప్పటికే జిల్లాకు చేరుకున్న 6 కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 2391 మంది స్థానిక పోలీసులు, టిఎస్పీఎస్ బెటాలియన్స్,వివిధ విభాగాల నుండి వచ్చిన పోలీసు సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొన్నాయని తెలిపారు.
పోలింగ్ కు రెండు రోజుల ముందు మద్యం, నగదు అక్రమ రవాణా అయ్యే అవకాశం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో వాహనాల తనిఖీలపై మరింత దృష్టి సాధించారని, ఈ నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజామున కూసుమంచి పోలీస్ స్టేషన్ పరిధిలో దేవుని తండా వద్ద ఇన్నోవా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 99.94 లక్షల రూపాయలు గుర్తించి కేసు నమోదు చేసి అదాయపు శాఖ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ మౌనిక, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

సీసీ టీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఎలక్షన్స్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్, పోలీస్ కంట్రోల్ రూమ్, సీసీ టీవీ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదివారం పరిశీలించారు. ఆన్ లైన్ మానిటరింగ్ చేసే సిబ్బంది యాక్టివ్ గా పని చేయాలని, విధుల నిర్వహణలో డ్యూటీ పాయింట్స్ లో ఉన్న సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సీసీ టీవీలను, వెబ్ కెమరాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు.అన్ని స్థితిగతులను నమోదు చేయాలన్నారు. కమ్యునికేషన్ ముఖ్యమని తెలిపారు.ఎస్పీ వెంట సీఐ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఎస్ఐ విష్ణుమూర్తిని, కమ్యూనికేషన్ ఎస్ఐ రాంబాబు ఉన్నారు.

జిల్లాలో 48 ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ లలో ప్రతి నియోజక వర్గంలో ఐదు ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రాలు , ఒక్క ఆదర్శ దివ్యాంగుల పోలింగ్ కేంద్రం, ఒక ఆదర్శ యూత్ పోలింగ్ కేంద్రం, ఐదు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రాలను ఓటర్లు తప్పక వినియోగించుకొని, ఓటింగ్ శాతం పెంచి ఇతర పోలింగ్ కేంద్రాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

2500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు

జిల్లా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

కొత్తగూడెం మే 12 (జనంసాక్షి):
నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వెల్లడించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 971 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను

ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని, ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్గొండటౌన్, మే 12 (జనంసాక్షి):
ఈనెల 13న (రేపు) లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడమైనది అని జిల్లా యస్పి చందనా దీప్తి అన్నారు.నల్లగొండ పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల ఈ వి యం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పార మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమం (బ్రీఫింగ్‌సెషన్)ను నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో శాంతియుతంగా నిర్వ హించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎన్నికల సిబ్బందికి సమన్వయంతో జిల్లా పోలీస్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, పోలింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి మండే పదార్థాలు ఇతర రసాయనాలు తీసుకెళ్ళకుండ జాగ్రత్తగా తనిఖీ చేయాలని, 100 మీటర్ల పరిధిలోకి ఎవ్వరూ రాకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని, పలు జాగ్రత్తలు సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు,మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత పై అధికారు లకు తెలపాలని అన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహిం చాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలిపారు.రేపు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈరోజు డిస్ట్రిబ్యుషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి, పోలింగ్ పూర్తయ్యాక సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాల వదిలి వెళ్లరాదని అన్నారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు.శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించు కావాలని అన్నారు. శాంతి భద్రతల కి విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు.ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పోలింగ్ డే కొరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన ఈసీ

పోలీసుల పటిష్ట బందోబస్తు, 328 పోలింగ్ కేంద్రాలు
328పిఓ, 328ఓపిఓ లతో కలిపి మొత్తం 1640 సిబ్బంది,మొత్తం 32 రూట్లు
దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పురుషులు 131838,
మహిళాలు 130624, ట్రాన్స్ జెండర్స్ 18 మొత్తం 262480 ఓటర్లు

దేవరకొండ మే 12 జనంసాక్షి : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేవరకొండ రిటర్నింగ్ ఆధ్వర్యంలో,పోలీసుల పటిష్ట బందోబస్తు సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భం గా దేవరకొండ రిటర్నింగ్ అధికారి శ్రీరాములు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో మొత్తం 328 పోలింగ్ కేంద్రాలు 328 పిఓలు , 328 ఏపివో తో కలుపుకొని మొత్తం 1640 సిబ్బందితో ఈ నియోజకవర్గ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ నియోజవర్గం లో మొత్తం 32 రూట్ లను కేటాయించడం జరిగిందని,దీని కోసం 32 మినీ బస్సులను, 28 ఆర్టీసీ బస్సులను 35 తుఫాన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెబ్ కాస్టింగ్లను, షాడో ఏరియాలను గుర్తించినట్లు తెలిపారు. మొత్తం దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా 85 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్‌కు సర్వం సిద్ధం అయ్యిందని . పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని అధికారులు దీని కోసం ప్రభుత్వ బాలుర కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడికే సిబ్బంది చేరుకొని తమకు కేటాయించిన సామగ్రిని కలెక్ట్ చేసుకున్నారు . వచ్చే వారి కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్దే ఫెసిలిటేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసారని అన్నారు. ఎన్నికల సామగ్రి, సిబ్బందిని చేరవేసేందుకు ఉంచిన వాహనాలకు ముందే రూట్ మ్యాప్ ఇచ్చామని . ఆ ప్రకారమే వెహికల్స్ మూమెంట్ ఉంటుంది అని అన్నారు.. మార్గ మధ్యలో ఆప కూడదని కూడా ఆదేశాలు ఉన్నాయి. వాటికి జీపీఎస్ ట్రాకింగ్ ఉంటుందని ఏ జరుగుతుందో స్పష్టంగా తెలిసిపోతుందని ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులు అక్కడకు చేరుకుంటారని పేర్కొన్నారు. పోలింగ్ ఏజెంట్లు ఈవీఎంలను టచ్ చేయడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అందరి సమక్షంలో మాక్ పోలింగ్ జరిగిన తర్వాత ఉదయం ఏడు గంటలకు సాధారణ పోలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు వరకు పోలింగ్ జరగనుంది.

పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసాం

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, మే 12 (జనంసాక్షి) :
లోకసభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయం లో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా. తప్ప కుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.
అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు పోలింగ్ జరుగు తుందన్నారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న 1896 పోలింగ్ కేంద్రాల వద్ద మే - 13న ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి

చేశామని, వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రా నికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో ఎవరైనా ప్రలోభాలకు గురి చేయటం, ఉల్లంఘన లు దృష్టికి వస్తే సి%-%విజిల్ యాప్‌కు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియో గించుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాల ఏర్పాట్లు కల్పించాం

కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ బ్యూరో, మే 12,(జనంసాక్షి) :
పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రా లలో అన్ని సౌకర్యాల ఏర్పాటు చేశామని కలెక్టర్, నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు.ఓటర్లందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలనీ ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.నల్గొండ పార్లమెంట్ నియోజకర్గానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2061పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు లన్నింటిని పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఆదివారం సాయంత్రం నాటికి పోలింగ్ బృందాలన్నీ సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరు కుంటాయని ఆమె వెల్లడించారు.ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన పార్లమెంటు ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అక్కడ పోలింగ్ సిబ్బంది మెటీరియల్ పంపిణీ, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను,సిబ్బందికి భోజన,ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు.అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లలో పెద్ద ఎత్తున అవగాహన చేపట్టడం జరిగిందని చెప్పారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో నీడ, తాగునీరు,టాయిలెట్స్ తోపాటు,మెడికల్ బృందాలను ఏర్పాటు చేయడం

జరిగిందని, సెక్టోరల్ అధికారులతో పాటు, అంబులెన్స్‌లు సైతం ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని,జిల్లాలోని ఓటర్లందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం నుండి ఎన్నికల ప్రచారం ముగిసి నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టు దిట్టంగా అమలు చేసేందుకు 85 ఎఫ్ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి, వివి టి బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి-విజిల్ ద్వారా ఇప్పటివరకు 180 ఫిర్యాదులు రాగా,వాటన్నిటిని కేవలం 55 నిమిషాల లోపే బృందాలు ఆ ప్రదేశాలకు వెళ్లి పరిష్కరించడం జరిగిందని తెలిపారు.పోలింగ్ కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు.నల్గొండ ఆర్డీవో రవి రవికుమార్, డిఆర్డిఓ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

డిస్ట్రిబ్యూటర్ సెంటర్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దాసరి చందన

సిబ్బంది కి భోజనం సరిగా ఏర్పాటు చేయలేదని వంట ఏజెన్సీ పై ఆగ్రహం

రిసెప్షన్ కు వంట ఏజెన్సీ మార్చాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్

దేవరకొండ మే 12 జనంసాక్షి
పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళా కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది హాజరు,పోలింగ్ కేంద్రా లకు వెళ్లిపోయిన పోలింగ్ బృందాలు, ఇంకా వెళ్లవలసిన టీములు తదిత అంశాలపై సెక్టోరల్ అది , కారులు, జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ విధులకు గైర్హాజరైన సిబ్బందిపై కేసు నమోదు చేయాలని దేవరకొండ నియోజకవర్గం ఆర్డీవో, స్పెషల్ కలెక్టర్ పార్లమెంట్ డిప్యూటీ ఆర్ ఓ నటరాజ్ ను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సుల కాన్వాయ్ ను జండా ఊపి ప్రారంభించారు. పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ సౌకర్యాలు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉందని అడుగగా, భోజనం సరిగా లేదని,సాంబార్ భోజనం మాత్రమే పెట్టారని తెలుపగా భోజనం టెంట్ వద్దకు వెళ్లి భోజనాన్ని రుచి చూశారు. వంట ఏజెన్సీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే వంట ఏజెన్సీని మార్చాలని, రిసెప్షన్ నాటికి వేరే వారికి భోజనం

బాధ్యత అప్పగించాలని,తన అనుమతి లేనిదే భోజనానికి సంబంధించిన బిల్లులు చెల్లించవద్దని ఆదేశించారు. రిసెప్షన్ రోజు ఎలాంటి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో నీడ కోసం టెంట్ ,కూలర్లు ,తాగునీరు, వైద్య సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ,ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ హెచ్చరించారు .జిల్లా హౌసింగ్ పీడీ ఇన్చార్జి డిటివో రాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఆర్డీవో శ్రీరాములు, స్థానిక తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

కొలువుల జాతర

ఎస్‌బీఐలో 12వేల ఉద్యోగాలు.. ఇంజినీరింగ్ విద్యార్థులకే పెద్దపీట

ముంబయి: ఇంజినీరింగ్ విద్యార్థులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. ఐటీ సెక్టార్‌లో నియామకాలు నెమ్మదించిన వేళ.. ఫ్రెషర్లకు ప్రత్యామ్నాయం చూపింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. ఇందులో 85 శాతం మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకే అవకాశం కల్పించనున్నట్లు బ్యాంక్ ఛైర్మన్ దినేశ్ ఖారా తెలిపారు. 3 వేల మంది పీఓలు, 8 వేల మంది అసోసియేట్లకు బ్యాంకింగ్ వ్యవహారాల్లో శిక్షణ ఇచ్చి ఆపై వివిధ వ్యాపార విభాగాల్లో నియమించుకోనున్నట్లు చెప్పారు.ఒకప్పటిలా కాకుండా బ్యాంకింగ్ సెక్టార్‌లోనూ సాంకేతికతపై ఆధారపడడం పెరిగిందని ఖారా చెప్పారు. సాంకేతికత ఆధారంగా కస్టమర్లకు కొత్తగా ఏ విధంగా సేవలందించాలనే దానిపై దృష్టి సారించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంలోనే కొన్ని బ్యాంకులు సవాళ్లు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించారు. శిక్షణ పొందిన వారిని.. వారి వారి ప్రతిభను బట్టి వివిధ వ్యాపార, ఐటీ బాధ్యతలు అప్పగించనున్నట్లు చెప్పారు. దీనివల్ల బ్యాంకింగ్ సెక్టార్‌కు తగిన స్థాయిలో టెక్ మ్యాన్‌పవర్ అందించడం సాధ్యపడుతుందన్నారు. బాధ్యతల విషయంలో ఎలాంటి వివక్ష కూడా ఉండబోదన్నారు. సాంకేతికత విషయంలో ఎస్‌బీఐ సిబ్బందికి ఇన్‌హౌస్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ ఇస్తున్నామని, ఇందుకోసం ఎక్కువ మొత్తమే ఖర్చవుతోందని తెలిపారు. ప్రతి సిబ్బందీ టెక్నాలజీని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు చాలా వరకు లావాదేవీలు టెక్నాలజీ ఆధారంగానే జరుగుతున్నందున దీన్నెవరూ విస్మరించలేనిదని చెప్పారు. ఈ విషయంలో రెగ్యులేటర్ అయిన ఆర్‌బీఐ నుంచి కూడా తగిన మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. మరోవైపు సాంకేతిక అంశాలపై ఆర్‌బీఐ ఇప్పటికే దృష్టి సారించింది. ఈ విషయంలో ఏదైనా బ్యాంక్‌లో లోపాలు గుర్తిస్తే పెద్ద ఎత్తున జరిమానా విధిస్తోంది.

విధుల్లోకి సిబ్బంది

ఊపిరి పీల్చుకున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్

2 రోజుల్లో పూర్తిస్థాయిలో సర్వీసులు

ముంబయి: ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తమ విమాన సేవలను క్రమంగా పునరుద్ధరిస్తోంది. రద్దయిన విమానాల సంఖ్య ఆదివారం నాటికి 20కి తగ్గిం ది. అనారోగ్య సెలవులపై వెళ్లి.. తమ నిరసన వ్యక్తం చేసిన క్యాబిన్ సిబ్బంది మొత్తం విధుల్లో చేరినట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు. మంగళవారం నాటికి పూర్తిస్థాయిలో విమానాలు నడుస్తాయని తెలిపారు. కంపెనీలో నిర్వహణ లోపాలు, కొంత మంది సిబ్బం దిపై వివక్ష వంటి ఆరోపణలతో క్యాబిన్ సిబ్బందిలో దాదాపు 300 మంది సెలవుపై వెళ్లిన విష యం తెలిసిందే. దీంతో గతవారంలో చాలా విమాన సర్వీసు లు రద్దయ్యాయి. వెంటనే అప్రమత్తమైన సంస్థ దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. ఓవైపు వారితో సంప్రదింపులు జరుపుతూనే.. మరోవైపు వెంటనే విధుల్లో చేరకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది.సెలవుపై వెళ్లిన సిబ్బంది మే 11 నాటికి పూర్తిగా విధుల్లో చేరారని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ వెల్లడించింది. అయితే, కంపెనీ షెడ్యూలింగ్ సాఫ్ట్‌వేర్‌లో లోపాల కారణంగా ఇంకా కొంత మంది సెలవుపై ఉన్నట్లు చూపిస్తోందని తెలిపింది.

బీఎస్ఎన్ఎల్‌లో సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్లు

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ రెండు కొత్త ప్రీపెయిడ్ ప్లాన్లను (బాబెఒ ఖతీవజూజీతిట ఖశ్రీజీనిబ) తీసుకొచ్చింది. వీటిలో ఒకటి డేటా వోచర్ కాగా మరొకటి వ్యాలిడిటీ పొడగింపు ప్లాన్. వీటి ధరలు వరుసగా రూ.58, రూ.59. ఇతర ప్రయోజనాలు సహా ఈ ప్లాన్ల పూర్తి వివరాలు చూద్దాం.. బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న రూ.58 ప్లాన్ ఒక డేటా వోచర్. దీన్ని పొందాలంటే కచ్చితంగా ఒక యాక్టివ్ బేస్ ప్లాన్ ఉండాల్సిందే. దీని వ్యాలిడిటీ ఏడు రోజులు. ప్రతిరోజూ 2జీబీ డేటా లభిస్తుంది. పూర్తి డేటా అయిపోయిన తర్వాత వేగం 40 ఐఎజూబకు తగ్గిపోతుంది. రూ.59 ప్లాన్ వ్యాలిడిటీ ఏడు రోజులు. ఎసెమ్మెస్ ప్రయోజనాలు ఉండవు. రోజుకు 1జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాలింగ్ ఉంటుంది.బీఎస్ఎన్ఎల్ ఈ ఏడాది ఆగస్టు నుంచి దేశ వ్యాప్తంగా 4జీ సేవలను ప్రారంభించనుందని అధికారిక వర్గాలు ఇటీవల తెలిపాయి. 'ఆత్మనిర్భర్' విధానానికి అనుగుణంగా, 4జీ సేవలకు పూర్తిగా స్వదేశీ సాంకేతికతనే సంస్థ ఉపయోగించనుంది. ప్రయోగాత్మక దశలో 700 - 2,100 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్ బ్యాండ్‌లో రూపొందించిన 4జీ నెట్‌వర్క్‌లో, 40-45 ఎంబీపీఎస్ డేటా వేగాన్ని నమోదు చేసినట్లు బీఎస్ఎన్ఎల్ అధికారులు వెల్లడించారు.

ఒమేగాలోకి మోర్గాన్ స్టాన్లీకి

హైదరాబాద్: క్యాన్సర్ ఆసుపత్రులను నిర్వహిస్తున్న ఒమేగా హాస్పిటల్స్‌లో విదేశీ పెట్టుబడుల సంస్థ మోర్గాన్ స్టాన్లీ ప్రైవేట్ ఈక్విటీ దాదాపు రూ.600 కోట్ల మేంకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది.దీనివల్ల ఈ సంస్థకు ఒమేగా హాస్పిటల్స్‌లో 15 శాతం వరకూ వాటా లభిస్తుంది. గత కొంతకాలంగా మన దేశంలోని ప్రైవేటు ఆస్పత్రులకు పెద్దఎత్తున విదేశీ పెట్టుబడులు లభిస్తున్న విషయం విదితమే. సింగపూర్, యూకే, యూఎస్, స్వీడన్... తదితర దేశాలకు చెందిన సంస్థలు ఇక్కడి ప్రైవేటు ఆస్పత్రుల్లో వాటాలు కొనుగోలు చేస్తున్నాయి.హైదరాబాద్‌లోని కాంటినెంటల్, కేర్, గ్లోబల్ హాస్పిటల్స్‌కు ఇదే విధంగా పెట్టుబడులు లభించాయి. ఇప్పుడు ఈ జాబితాలో ఒమేగా హాస్పిటల్స్ కూడా చేరనుంది. ఆంకాలజీ సర్జన్ అయిన డాక్టర్ మోహన్ వంశీ మరికొందరు వైద్యులతో కలిసి ఒమేగా హాస్పిటల్స్‌ను 2010లో ప్రారంభించారు. జూబ్లీహిల్స్, గచ్చిబౌలిలలో ఒమేగా హాస్పిటల్స్ ఉన్నాయి.ఈ హాస్పిటల్‌ను విస్తరించడానికి అవసరమైన నిధుల కోసం కొంత వాటా విక్రయించడానికి ఆయన సిద్ధమయ్యారు. దీనికి మోర్గాన్ స్టాన్లీ పీఈతో పాటు క్రిస్ కేపిటల్, మల్టిపుల్స్, క్వాడ్రియా కేపిటల్, కేదారా.. తదితర ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు ఆసక్తి చూపించాయి. చివరికి ఈ అవకాశాన్ని మోర్గాన్ స్టాన్లీ దక్కించుకున్నట్లు సమాచారం. ఈ సంస్థ నుంచి లభించే నిధులతో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో క్యాన్సర్ కేర్ కేంద్రాలు నెలకొల్పాలనే ఆలోచన ఒమేగా హాస్పిటల్స్ యాజమాన్యానికి ఉన్నట్లు తెలిసింది.

'ఏఐ' దిశగా బ్లూక్లౌడ్ సాఫ్టటెక్

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న బ్లూక్లౌడ్ సాఫ్టటెక్ సొల్యూషన్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.213.34 కోట్ల ఆదాయాన్ని, రూ.8.41 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది.గత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఈ సంస్థ ఆదాయం రూ.16 7.73 కోట్లు కాగా, నికరలాభం రూ.4.04 కోట్లుగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ఆదాయం, నికర లాభం ఆకర్షణీయంగా పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం పూర్తి కాలానికి ఈ సంస్థ రూ.502.49 కోట్ల ఆదాయాన్ని, నికరలాభాన్ని ఆర్జించింది.

సీసీఎల్ ఢిలా

హైదరాబాద్: ఇన్‌స్టెంట్ కాఫీ తయారీ సంస్థ అయిన సీసీఎల్ ప్రోడక్ట్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.730 కోట్ల ఆదాయాన్ని, రూ.65.22 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.త్రైమాసిక ఈపీఎస్ రూ.4.90గా నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.522 కోట్లు, నికరలాభం రూ.85.29 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత నాలుగో త్రైమాసికంలో ఆదాయం పెరిగినప్పటికీ నికరలాభం తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం పూర్తి కాలానికి సీసీఎల్ ప్రోడక్ట్స్ ఆదాయం రూ.2,660 కోట్లుగా నమోదైంది

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 5.30	₹ 5.32

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹67,250 (22 క్యారెట్లు)	₹ 73,360 (24 క్యారెట్లు)
చెన్నై	
₹ 67,500 (22 క్యారెట్లు)	₹ 73,640 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 90,500

పంచాయతీల్లోకి 'బీమా' సేవలు

గ్రామ పంచాయతీలకు జీవిత, సాధారణ బీమా కంపెనీలు తమ సేవలను విస్తరించడం తప్పనిసరి చేస్తున్నట్లు భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రకటించింది.'2047 కల్లా అందరికీ బీమా' లక్ష్యాన్ని చేరడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖతో చర్చల అనంతరం గ్రామీణ, సామాజిక, మోటార్ థర్డ్ పార్టీ కవరేజీ విషయంలో నియంత్రణ సంస్థ జారీ చేసిన సర్క్యులర్ల ప్రకారం.. ప్రతీ జీవిత బీమా కంపెనీకి నిర్దిష్ట సంఖ్యలో కనీస గ్రామ పంచాయతీలను అప్పచెబుతారు. ఆ సంఖ్యను పరస్పరం అంగీకరించిన మార్కెట్ వాటా లేదా ఇతర పరామితి ఆధారంగా లెక్కవేస్తారు.ఒక్కసారి ఆ సంఖ్యను నిర్ణయించాక.. బీమా కంపెనీలు సంబంధిత రాష్ట్రం/రాష్ట్రాల్లో గుర్తించవచ్చని ఐఆర్‌డీఏఐ పేర్కొంది. జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ కూడా ఇదే తరహాలో ఆరోగ్య బీమా, మోటార్ థర్డ్ పార్టీ(ఎమ్‌టీపీ) బీమాను విస్తరిస్తుంది. కొత్త నిబంధనలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచే అమల్లోకి వస్తాయి.

జయహో భారత్

2025లో జపాన్‌ను దాటి నాలుగో ఆర్థిక శక్తిగా అవతరించనున్న భారత్

జనంసాక్షి:అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో 2025 నాటికి ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా భారత్ నిలువనుందని నీతీ ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ అంచనా వేశారు. స్థూల ఆర్థిక సూచీల సానుకూలతలను చూస్తుంటే వచ్చే ఏడాదిలోనే జపాన్‌ను అధిగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రికార్డు స్థాయి జీఎస్టీ వసూళ్లు, గడిచిన మూడు త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధి స్థిరంగా ఉండటం, ట్రేడింగ్ కోసం 27 దేశాలు భారత్ కరెన్సీని ఉపయోగించడం, ద్రవ్యోల్బణ స్థాయి నిర్వహణ పరిధిలోనే ఉండటం అనేవి సానుకూల అంశాలుగా నీతీ ఆయోగ్ సీఈవో పేర్కొన్నారు. స్టీల్, సిమెంట్, ఆటో మొబైల్ తయారీ రంగాలతోపాటు డిజిటల్ మౌలిక సదుపాయాల్లోనూ మనదేశం అగ్రగామిగా కొనసాగుతుండటం కలిసొచ్చే అంశాలని అన్నారు. వీటితో పాటు రిజర్వు బ్యాంకు ఆర్థిక పరపతి విధానం కూడా దోహదపడుతుం దన్నారు.ప్రపంచంలో శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలో అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌లు తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఐదో స్థానంలో కొనసాగిన బ్రిటన్‌ను.. 2022లో భారత్ అధిగమిం చింది. దశాబ్ద కాలం క్రితం 11వ స్థానంలో ఉన్న భారత్.. గణనీయ వృద్ధి రేటుతో దూసుకెళ్తోంది. భారత జీడీపీ 3.7 ట్రిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా.



చరిత్ర సృష్టించిన నేపాల్ షెర్పా

29వసారి ఎవరెస్టు అధిరోహణ

కాఠ్‌మాండు: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడమంటే ఎంతో సాహసంతో కూడుకున్నది. అలాంటిది ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 29 సార్లు విజయవంతంగా అక్కడ కాలుమోపి చరిత్ర సృష్టించాడు నేపాల్‌కు చెందిన కమీ రీటా (54). మే 12 ఉదయం ఏడున్నర గంటల సమయంలో ఈ రికార్డును ఆయన నమోదు చేసినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. అమెరికా, కెనడా, కజకిస్థాన్‌తో పాటు నేపాల్‌కు చెందిన 20మంది బృందం తాజాగా ఎవరెస్టును అధిరోహించింది. వీరిలో నేపాల్‌కు చెందిన కమీ రీటా ఒకరు. జనవరి 17, 1970లో జన్మించిన ఆయన.. ప్రస్తుతం సెవెన్ సమ్మిట్ ట్రెక్స్ అనే సంస్థకు గైడ్(షెర్పా)గా పనిచేస్తున్నారు. 1992లో తొలిసారిగా ఎవరెస్టు పర్వతారోహణ చేసిన కమీ.. అనేక సాహస యాత్రలు చేశారు. ఎవరెస్టు కాకుండా మౌంట్ కే2, చో ఓయూ, లోట్సే, మనస్లూ పర్వత యాత్రలను విజయవంతంగా పూర్తి చేశారు. గత సీజన్‌లో రెండు సార్లు (27, 28వ సారి) శిఖరాగ్రానికి చేరు కున్న ఆయన.. తాజాగా 29వసారి యాత్ర పూర్తి చేసి ప్రపంచ రికార్డు సృష్టించారు.నేపాల్‌కు చెందిన మరో షెర్పా.. పసంగ్ దావా కూడా ఇప్పటివరకు 27సార్లు ఎవరెస్టును అధిరోహించారు. అయితే, ఈసారి ఆయన యాత్రపై స్పష్టత లేదని స్థానిక మీడియా పేర్కొంది. విదేశీ పర్వతారోహకుల విషయానికొస్తే.. బ్రిటన్‌కు చెందిన కెంటోన్ కూల్ 18 సార్లు యాత్రను పూర్తి చేసి తన రికార్డును తానే తిరగరాసుకున్నారు.

14న మోదీ నామినేషన్..

పత్రాలను దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఈ ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షిస్తున్నారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి అక్కడే ఉండి పనులను చక్కబెడుతున్నారు. కాశీ విశ్వనాథుడు, కాలభైరవ ఆలయాలను కూడా ప్రధాని సందర్శించే అవకాశాలున్నాయి. బనారస్ హిందూ యూనివర్శిటీ నుంచి కాశీ విశ్వనాథుడి ఆలయం వరకు నిర్వహించనున్న ఐదు కిలోమీటర్ల రోడ్‌షో సుమారు నాలుగు గంటలపాటు జరగనుంది. అదే రోజు ఎన్‌డీఏ నేతల సమావేశంలో ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది.గతంలో నామినేషన్ దాఖలు చేసిన వివరాల ప్రకారం.. మోదీకి ప్రస్తుతం 73 ఏళ్లు. 2024 ఎన్నికల ప్రచారంలో నిత్యం వేల కిలోమీటర్లు ప్రయాణిస్తూ.. సగటున మూడు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆదివారం పశ్చిమ బెంగాల్‌లో నాలుగు ర్యాలీల్లో పాల్గొని.. అనంతరం పట్నా వెళ్లి ఆది వారం పశ్చిమ బెంగాల్‌లో నాలుగు ర్యాలీల్లో పాల్గొని.. అనంతరం పట్నా వెళ్లి అక్కడ రోడ్‌షో నిర్వహించనున్నారు. ఇక సోమవారం పట్నాలోనే మూడు ర్యాలీలను పూర్తిచేసుకొని వారణాసి చేరుకుంటారు. అక్కడ మరికొన్ని ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. మే చివరి నాటికి మోదీ మొత్తం 180-190 రోడ్‌షోలు, ర్యాలీలు, సభల్లో పాల్గొన్నట్లవుతుంది.

పార్టీనే నన్ను మోసం చేసింది

అజ్ఞాతం వీడిన సూరత్ కాంగ్రెస్ అభ్యర్థి

సూరత్(జనంసాక్షి): ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో అందరి దృష్టినీ ఆకర్షించిన లోక్‌సభ స్థానం సూరత్. చివరి నిమిషంలో కాంగ్రెస్ అభ్యర్థి నీలేశ్ కుంభానీ అభ్యర్థిత్వం ప్రతిపాదించిన నేతల సంతకాల్లో అవకతవకలు జరిగినట్లు తేలడంతో ఆయన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు.ఆయనకు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ నుంచి వేసిన మరో నామినేషన్ కూడా చెల్లనిదిగా ప్రకటించారు. ఇదే స్థానం నుంచి పోటీకి దిగిన మిగతా 8 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఈ నాటకీయ పరిణామాల మధ్య భాజపా అభ్యర్థి ముకేశ్ దలాల్ ఎన్నిక ఏకగ్రీవం కావడం తెలిసిందే. ఈ పరిణామం తర్వాత చాలా రోజుల వరకు నీలేశ్ కుంభానీ కనిపించకుండా పోయారు. దీంతో కుంభానీ మోసం చేశారని పార్టీ ఆరోపించింది. ఆయనను సస్పెండ్ చేసింది.ఇన్నాళ్లు అజ్ఞాతంలో ఉన్న కుంభానీ చాలా రోజుల తర్వాత మళ్లీ తెరపైకి వచ్చారు. పార్టీని మోసం చేశానని ఇన్నాళ్లూ తనను దూషిస్తున్నారని, వాస్తవంగా పార్టీనే తనను మోసం చేసిందని పేర్కొన్నారు. 2017 ఎన్నికల్లో తొలిసారి పార్టీనే తనను మోసగించిందని తెలిపారు. అప్పట్లో కమ్రేజ్ నియోజకవర్గం టికెట్‌ను చివరి నిమిషంలో తిరస్కరించిందని గుర్తుచేశారు. మోసం చేసింది తొలుత కాంగ్రెస్సేనని ఆరోపించారు. వాస్తవంగా తాను ఈ పనిచేయాలనుకోలేదని, తన అనుచరులు, పార్టీ కార్యకర్తల కోసమే చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. సూరత్‌లో కొందరు నేతలు పనిచేయకపోగా.. చేసే వారిని కూడా చేయనీయడం లేదని ఆరోపించారు. ఇండియా కూటమిలో భాగంగా ఆప్‌తో కలిసి ప్రచారం నిర్వహించడానికి అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ పరిణామాలు తనకు విరక్తి కలిగించాయని, గతంలో తనకు జరిగిన అన్యాయానికి ప్రతీకారంగానే ఈ పనిచేయాల్సి వచ్చిందని పరోక్షంగా పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడు శక్తికాంత్ గోహిల్, రాజ్‌కోట్ లోక్‌సభ అభ్యర్థి పరేష్ ధమానీపై గౌరవంతోనే ఇన్నాళ్లు ఈ విషయంలో మౌనంగా ఉన్నానని చెప్పారు.

దొంగ ఓటుకు చెక్ పెట్టండిలా..

జనంసాక్షి:ఎన్నికలు జరిగే సమయంలో కొందరి పేర్లు జాబితాలో మిస్ కావడం, మరికొందరు ఇతరుల పేరుతో దొంగ ఓట్లు వేయడం జరుగుతూనే ఉంటుంది. ఓటరు లిస్ట్‌లో మన పేరు లేకపోతే నిరాశగా వెనుదిరగడం తప్ప చేసేదేమీ ఉండదు.అయితే, మన పేరుతో మరొకరు ఓటు వేస్తే ఏం చేయాలి అన్న ప్రశ్న చాలామందికి వస్తుంటుంది. దానికి పరిష్కారమే సెక్షన్ 49(పి). 2018లో తమిళ హీరో విజయ్, మురుగదాస్ కాంబినేషన్లో వచ్చిన 'సర్కార్' చిత్రంలో దీనికి చక్కటి పరిష్కారం చూపారు. ఓటేసేందుకు అమెరికా నుంచి విజయ్‌రాగా.. అప్పటికే ఆయన ఓటును వేరొకరు వేసేస్తారు. దీనిపై న్యాయపోరాటం చేసిన విజయ్ తన ఓటు హక్కు దక్కించుకుంటాడు.మన ఓటు కూడా వేరే వారు వేస్తే కచ్చితంగా మన హక్కును సాధించుకోవాల్సిందే. ఇందుకోసం భారత ఎన్నికల సంఘం 1961లో సెక్షన్49(పి)ను అమల్లోకి తెచ్చింది. పోలింగ్ రోజు మీ ఓటును వేరే వారు వేశారని తెలిస్తే ఈ సెక్షన్ ద్వారా ఓటు పొందాలనుకునేవారు ముందుగా ప్రిసైడింగ్ అధికారిని కలవాలి. ఓటు కోల్పోయిన వ్యక్తి అతనేనని ఆయన ముందు నిరూపించుకోవాలి. అందుకోసం ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించాలి. ఎన్నారైలు అయితే పాస్‌పోర్టు చూపించాలి. అప్పుడు ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే ఫామ్ 17(బి)లో పేరు, సంతకం చేసి ఇవ్వాలి. టెండర్ బ్యాలెట్ పేపర్‌ను ప్రిసైడింగ్ అధికారి సదరు వ్యక్తికి ఇస్తారు. దానిపై నచ్చిన అభ్యర్థికి ఓటేసి తిరిగి ప్రిసైడింగ్ అధికారికి ఇవ్వాలి. ఆయన ప్రత్యేక కవర్‌లో ఆ ఓటును భద్రపరిచి కౌంటింగ్ కేంద్రానికి పంపిస్తారు. సెక్షన్ 49(పి) ద్వారా పొందే ఓటు హక్కును ఈవీఎం ద్వారా వేసేందుకు అనుమతివ్వరు. ఈ సెక్షన్ ద్వారా పొందే ఓటుహక్కును టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు అని పిలుస్తారు. నిజానికి ఎన్నికల్లో 49(పి) విని యోగించుకున్న వాళ్ళు చాలా అరుదని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలి

సూర్యాపేట డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన

రూట్ల వారీగా వెళ్లే వాహనాల పరిశీలన

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ,ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఆయా పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు రూట్ ల వారీగా పోలింగ్ సిబ్బంది, ఈవీఎంలు సెక్టార్ అధికారి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తుతో వాహనాలను తరలించినట్లు తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 112 రూట్లలో 1201 పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 1000012 మంది ఓటర్లు ఉన్నారని, 123 సెక్టార్ అధికారులు, 5600 మంది పోలింగ్ అధికారులు, 173 మంది మైక్రో అబ్జర్వర్లు, వాలంటరీలు 729 మంది, అంగవైకల్యం ఉన్న వారికై 729 ఆటోలు ఏర్పాటు చేశామని తెలిపారు. 229 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లోపల, బయట 458 కెమెరాలతో పోలింగ్ పరిశీలన జరుగుతుందని తెలిపారు. 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సీ విజిల్ ద్వారా 69 ఫిర్యాదులకు 53 పరిష్కరించామని, 16 డ్రాప్ అయ్యాయని తెలిపారు.జిల్లాలో అన్ని చెక్ పోస్టుల ద్వారా నేటి వరకు నగదు రూ.29207642 , బంగారం, వెండి విలువ రూ.12143767, ఇతర వస్తువులు రూ.10696801.90 సీజ్ చేశామని చెప్పారు.సీజ్ చేసిన నగదును, సీజ్ చేసిన మొత్తం బంగారం, వెండిని, ఇతర వస్తువులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నగదు రూ. 75 వేలు మాత్రమే బాధితులకు అందజేయాల్సి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవ్, డీఎస్పీ రవి, తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య, మహేందర్ రెడ్డి, వినోద్ కుమార్, ఆర్టిసి సిబ్బంది ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం..

మరి కొద్ది గంటల్లో పోలింగ్ స్టార్ట్..

- 13వ తేదీ ఉదయం ఏడు నుంచే ప్రారంభం..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు..
- మొత్తం 2194 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 10,200 మంది పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ..
- వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- అడుగడుగునా నిఘా..2500 పోలింగ్ సిబ్బందితో గట్టి బందోబస్తు..
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఈవీఎంలు..
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్..

కరీంనగర్ బ్యూరో, మే 12 (జనంసాక్షి) :
పార్లమెంట్ ఎన్నికలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం 2194 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయా కేంద్రాలన్నింటికీ ఆదివారం సాయంత్రం పోలింగ్ అధికారులు, సిబ్బంది ఈవీఎంలను తీసుకెళ్లారు. పోలీసు భద్రత మధ్య ఈవీఎంలు పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ మేరకు సిబ్బంది పోలింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. మరికొద్ది గంటల్లో పోలింగ్ స్టార్ట్ కానుంది. 13వ తేదీన మే 6 గంటల వరకే సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. ఎన్నికల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. 2500 మంది పోలీసులతో భద్రత కల్పిస్తున్నది. పార్లమెంట్ పరిధిలో 17లక్షల 97 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8 లక్షల 77,483 మంది, మహిళలు 9 లక్షల 19,565 మంది ఉన్నారు. 102 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. వయోవృద్ధులు13,218 మంది, దివ్యాంగులు 41,573 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి పోలీస్ స్టేషన్లో వీల్ చైర్ ఏర్పాటు చేయనున్నారు. తాగునీరు, నీడ వసతి కూలర్లు, ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాట్లు పూర్తి చేశారు. మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండనున్నారు. ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న దృష్ట్యా ఒక్కొక్క పోలింగ్ కేంద్రాల్లో రెండేసి బ్యాలెట్స్ ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి నిఘాను పటిష్టం చేశారు. మొత్తం 10,200 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. మొత్తం బ్యాలెట్ యూనిట్స్ 5500, కంట్రోల్ యూనిట్స్ 2743, వీవీ ప్యాట్స్ 3077 ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 1012 పోలింగ్ స్టేషన్ల ల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించ నున్నారు. కరీంనగర్ లోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఈవీఎంలను అధికారులు పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. గట్టి బందోబస్తు మధ్య జిపిఎస్ అనుసంధానం చేసిన వాహనాల్లో వెళ్లి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి జాగ్రత్తలపై సూచనలు చేశారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పర్యవేక్షణలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

18 సంవత్సరాలు దాటిన వారందరూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలి. ఓటు హక్కు వినియోగించు కోవడం అందరి బాధ్యత. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాం , పోలింగ్ శాతం పెంచేందుకు ఈసారి ప్రత్యేకంగా దృష్టి సాధించాము, ప్రజలు ఓటు హక్కును తప్పకుండా వినియోగించు కోవాలి. ఎవరూ కూడా మిస్ కావద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

కథంబాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలింపు

- భవన నిర్మాణ ఫ్లెక్సీలతో ఇల్లీగల్ గా ఇసుక తరలిస్తున్న వైనం
- గ్రామ ప్రజలతో కలిసి లారీలను ఆపేసిన దాసరి ఉష
- వెంటనే అక్రమాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

సుల్తానాబాద్,మే 12 (జనంసాక్షి) :
సుల్తానాబాద్ మండలంలోని కదంభాపూర్ గ్రామంలో భవన నిర్మాణ ఫ్లెక్సీలతో కూడి నలారీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ,సుల్తానాబాద్ మండలంలోని కదంభాపూర్ గ్రామంలో గత కొంత కాలంగా లారీలతో భవన నిర్మాణ ఫ్లెక్సీలతో విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తున్నారని, ఇదేంటి ఎదురు తిరిగిన గ్రామ యువకుల పై గ్రామ ప్రజల పై ఎదురుదాడికి దిగుతూ భయాందోళనలకు గుర్తిస్తున్నారని దాసరి ఉష ఆరోపించారు. తరలిస్తున్న వాహనాలు ఎవరి ఏంటని విచారించకుండా స్థానిక లారీల డ్రైవర్లను అడుగగా జిన్నా శ్రీనివాస్ రెడ్డి (జెఎస్ ఆర్) వి అని తెలిపారని అన్నారు.వీరికి పలువురి,సహకారం కూడా ఉండవచ్చునని వీరి సహకారంతో ఇదంతా చేస్తున్నారా అనే అనుమానం కలుగు తోందని అన్నారు. ఒకవేళ నిజంగానే అధికారుల పేర్లు వాడుకున్నా జె ఎస్ ఆర్ పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో చాలా ప్రాంతాలలో ఇసుక మాఫియా నడుస్తుందని దాసరి ఉష ఆరోపించారు. పలు గ్రామాల నుండి విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నా ఇసుక, మట్టి తరలింపును ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ వాతావరణాన్ని దెబ్బతీస్తున్నారని, రోడ్డు పై ఇసుక లారీలు, ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్ తో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఇసుక మట్టిరవాణాను అరికట్టాలని, అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా లారీల డ్రైవర్లు,జె ఎస్ ఆర్ పై చర్యలు తీసుకోవాలని, వీరికి సహకరించిన అధికారుల పై విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రఫిక్, టౌన్ ప్రెసిడెంట్ ,వహీద్, తోట వెంకటేష్ పటేల్, కథంపూర్ యూత్ అరెల్లి అజయ్ , తెలంగాణ జాగృతి నాయకులుమనోజ్ పటేల్, భూమేష్ , నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించండి

- మాదిగలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి
- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్

సుల్తానాబాద్,మే 12 (జనంసాక్షి) :
నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక మనవడు గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కాక వారసత్వం పుచ్చుకొని అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడానికి మీ ముందుకు వస్తున్న యువ నేత గడ్డం వంశీకృష్ణ గెలిస్తే పెద్ద పెల్లి పార్లమెంట్ మరింత అభివృద్ధి పథంలోకి వెళ్తోందని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. గతంలో కాక వెంకట స్వామి వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ అని ఇందిరాగాంధీ గరీబ్

హటావో నినాదంతో దేశంలోని పేదలందరినీ ఆదుకున్నారని శ్యాంసుందర్ అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు ఓటు వేసి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానిగా చేసేందుకు కృషి చేయాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందుతారని శ్యాంసుందర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నేడే పోలింగ్.. సర్వం సిద్ధం..

- ఈవీఎంలను భద్రంగా తీసుకెళ్లాలి..
- పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి..
- వాహనాలకు జీపీఎస్ అనుసంధానం..
- ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు.
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..
- ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన..

కరీంనగర్ బ్యూరో, మే 12 (జనంసాక్షి) :
సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆదివారం కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కరీంనగర్, చొప్పదండి నియోజక వర్గాలకు సంబంధించి, మానకొండూర్ కు సంబంధించి కరీంనగర్లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే హుజురాబాద్ లోని ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లపై అధికారుల వివరాలు తెలుసుకున్నారు. కూలర్లు, విద్యుత్తు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే 13న పోలింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్ , కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ తీసుకొని అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవాలని

అన్ని సక్రమంగా చూసుకోవాలని, ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయు తంగా పనిచేయాలని ఎలాంటి తప్పుదాలకు ఆస్కారం ఇవ్వ వద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా కరీంనగర్ లోని స్ట్రాంగ్ రూములకు తరలించాలని పేర్కొన్నారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్య వేక్షించారు. అలాగే ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లాడారు. పోలింగ్కు సంబంధించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. కరీంనగర్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో మానకొండూర్ నియోజకవర్గ ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ తో పాటు

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక తరలింపు పై ఎస్పీ కి ఫిర్యాదు

సుల్తానాబాద్,మే 12(జనంసాక్షి) :
కదంబపూర్ గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా దారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ఎస్పి శ్రావణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. అక్రమ ఇసుక తరలింపును అడ్డుకున్న యువకుల పై భయభ్రాంతులకు గురి చేసే విధంగా లారీ డ్రైవర్లు వ్యవహరించడం చూస్తుంటే ఇసుక మాఫియా ఆగడాలు అర్థం అవుతున్నాయి. కొంతమంది అధికారులు ప్రోత్సహించి కావాలనే అక్రమ ఇసుక రవాణాకు పూనుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

2 కోట్ల 14 లక్షలకు పైగా నగదు జప్తు, 2 కోట్ల 8 లక్షలకు పైగా విడుదల

పెద్దపల్లి,మే 12 (జనంసాక్షి) :

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు 2 కోట్ల 14 లక్షల 4 వేల 742 రూపాయ లను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2కోట్ల 8లక్షల 1 వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 13 లక్షల 80 వేల 460 రూపాయలు, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 61 లక్షల 77 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 33 లక్షల 44 వేల 790 రూపాయలు సీజ్ చేయ గా, ఆధారాలను పరిశీలించి 32 లక్షల 14 వేల 790 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 47 లక్షల 42 వేల 690 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 45 లక్షల 42 వేల 690 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 57 వేల 310 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలు పరిశీలించి 22 లక్షల 95 వేల 810 రూపాయలు నగదును విడుదల చేశామని అన్నారు.సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 5 లక్షల 91 వేల 500 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

శంకరపట్నంలో బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల ముందు భారీ షాక్..

- బిజెపిలో చేరిన మొలంగూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు అనుచరులు..
- ఉద్యమ సమయంలో ముందున్న మండలం, స్థానిక నాయకుల నిరంకుశ వైఖరితో పాతాళ లోకంలోకి.. బీఆర్ఎస్ పార్టీ..

శంకరపట్నం, మే 12 (జనంసాక్షి):
ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమాలు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ రథసారథి కేసీఆర్ స్థాపించిన పార్టీలో 2001 నుండి ఉద్యమంలో పనిచేసి పార్టీకి వెన్ను దండలు ఉన్న నాయకులు దినదినం ఆ పార్టీ నుండి కాంగ్రెస్ బిజెపి వైపుకు వెళ్లడంతో శంకరపట్నంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కనుమరయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. 2023 నవంబర్ 30న మూడోసారి తెలంగాణ శాసనసభకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో రెండుసార్లు సిద్దిపేట జిల్లాకు చెందిన రసమయి బాలకిషన్ ను ఉద్యమస్ఫూర్తితో, 2009లో జరిగిన డిలిమిటేషన్లు నూతనంగా ఏర్పడిన మానకొండూరు కాని స్టేషన్ ఎస్సీ రిజర్వుడ్ 32 గా ఏర్పడి అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక బిడ్డడు ఆరెపల్లి మోహన్ ఎమ్మెల్యేగా గెలిచి సేవలందిస్తున్న ఉద్యమ స్ఫూర్తిని గుండెల నిండా పెట్టుకున్న శంకరపట్నం మండల ప్రజలు, ఉద్యమకారులు, టిఆర్ఎస్, బీఆర్ఎస్ ఆరేపల్లి మోహన్ వ్యతిరేకించి ఉద్యమ స్ఫూర్తితో మండల నాయకులు ఉద్యమకారులు రసమయి బాలకిషన్ 2014లో మానకొండూరు ఎమ్మెల్యే గెలిపించి శాసనసభకు పంపగా రసమయి బాలకిషన్ నాటి నుండి నేటి వరకు మానకొండూరు నియోజకవర్గం లో తన వర్గాన్ని ప్రత్యేకంగా ఉద్యమంతో సంబంధం లని వ్యక్తులను ప్రోత్సహిస్తూ ఉద్యమకారులను మాజీ ప్రజాప్రతినిధులను విస్మరించాడనే ఆరోపణలు ఉన్నాయి. అందుకు చాపకింద మానకొండూరు నియోజకవర్గం లోని 6 మండలాలకు చెందిన ఉద్యమకారులు మాజీ

ప్రజాప్రతినిధులు 24 నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల ముందు నుండి రసమయిని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, బిజెపి వైపు వెళ్లడం ప్రారంభించారు. అందులో భాగంగానే శంకరపట్నం మండలంలో మొలంగూర్, ఆముదాలపల్లి, కరీంపేట్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మండల నాయకుల ప్రజాప్రతినిధుల నిరంకుశ వైఖరికి నిరసనగా కాంగ్రెస్, బిజెపి పార్టీలో చేరి రసమయి బాలకిషన్ ఓటమికి కారణమని మండలంలో చర్చ జరుగుతుంది. ప్రస్తుతం మే 30న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీ ఆర్ఎస్, ఉద్యమ సమయంలో కేసీఆర్ కు వెన్నంటి ఉండి కరీంనగర్ కు ఎంపీగా ప్రాతినిధ్య వహించి, బోయినపల్లి వినోద్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ కార్ గుర్తుపై 2024 ఎంపీగా పోటీ చేస్తున్న తరుణంలో శంకరపట్నం మండలంలో మండల నాయకుల నిరంకుశ వైఖరికి మండలంలో అనేకమంది కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఎందుకు నిదర్శనంగా, బీఆర్ఎస్ పార్టీ వీడి, బిజెపిలో చేరిన శంకరపట్నం మండలం పరిషత్ మాజీ అధ్యక్షురాలు తాడికల్ గ్రామ సర్పంచ్ గా దంపతులిద్దరూ రాజకీయ అనుభవం ఉన్న లైన దొంగల విజయ రాములు, తో పాటు మరికొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు రసమయి బాలకిషన్, స్థానిక లీడర్లు, మొలంగూర్ గ్రామంలో ఉద్యమానికి వెన్నంటి, ఉన్న అధిక శాతం మొలంగూర్ గ్రామ, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు ఏకంగా రసమయి బాలకిషన్ ను స్థానిక లీడర్లను వ్యతిరేకిస్తూ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రస్తుత మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో, ఎమ్మెల్యే ఎలక్షన్ ముందు బీఆర్ఎస్ నుండి బిజెపిలో చేరారు. ఎమ్మెల్యే ఎలక్షన్లు రసమయి బాలకిషన్ ఓటమికి ముందు వరుసలో కంకణము కట్టుకున్న శంకరపట్నం మండల ఉద్యమకారులు మాజీ ప్రజాప్రతినిధులుగా నియోజకవర్గంలో చర్చ జరిగింది. కరీంపేట గ్రామానికి చెందిన ఉద్యమకారుడు రాస మల్ల శ్రీనివాస్ బీజేపీలో తన అర్చన వర్గంతో కొన్ని రోజుల క్రితం చేరగా, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు రెండు రోజుల ముందే బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా సేవలందించిన సమయంలో, వినోద్ కుమార్ కు అత్యంత సన్నిహితుడిగా చలామణి అయిన మొలంగూర్ గ్రామ మాజీ సర్పంచ్ మరాటి వెంకటేశ్వర్లు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు పార్టీ అభ్యర్థి అయిన బండి సంజయ్ ఆధ్వర్యంలో తన అనుచర వర్గంతో బిజెపి పార్టీలో చేరడం ఇందుకు నిదర్శనం. మండలంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉద్యమకారులను, మాజీ ప్రజాప్రతినిల అవమానించడంతో ముందు వరుసలో ఉన్న టిఆర్ఎస్, బీఆర్ఎస్ ను మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులుగా చలామణి అయిన, మండల ప్రజా ప్రతినిధి, మండల స్థాయి నిరంకుశ వైఖరి, ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తులు, మండల స్థాయి ప్రజాప్రతినిధి, టిఆర్ఎస్ పార్టీని శంకరపట్నం లో పాతాళంలోకి తొక్కడం జరుగుతుందని విశ్లేషకులు, ఉద్యమ కారులు ప్రజలు మండలంలో చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం క్షేత్రస్థాయిలో ఆత్మ పరిశీలన చేసి, టిఆర్ఎస్, బీఆర్ఎస్ నాయకులకు, సమ న్యాయం కల్పించాలని, ఈ మండల సాయి ప్రజా ప్రతినిధి నిరంకుశ వైఖరితో గత ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, తో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలు మండలంలో లబ్ధిదారులకు అందకుండ, అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయారని, కొంతమంది లబ్ధిదారులు బోరున విలపిస్తూ తెలిపారు. ఇప్పటికైనా శంకరపట్నం మండలంలో టిఆర్ఎస్, బీఆర్ఎస్ అగ్ర నాయకులు కళ్ళు తెరిచి ఉద్యమాన్ని పూర్తిగా తీసుకొని ఆత్మ పరిశీలన చేసుకొని ఉద్యమకారులకు, ప్రజలకు సమ న్యాయం కల్పించేందుకు కృషి చేయాలని కోరుచున్నారు.

ముందే చేస్తే వరల్డ్ కప్‌కు సెలక్ట్ అయ్యే వాడివి

ఐపీఎల్-2024 సీజన్‌లో ప్లేఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా కోల్‌కతా నైట్ రైడర్స్ నిలిచింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో నెగ్గి ఈ ఘనత సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 16 ఓవర్లలో ఏడు వికెట్లకు 157 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (42. 21 బంతుల్లో, 6×4,2×6) టాప్ స్కోరర్. బుమ్రా (2/39), పీయూష్ చావ్లా (2/28) చెరో రెండు వికెట్లు తీశారు.

అనంతరం ఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ 16 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 139 పరుగులకే పరిమితమైంది. ఇషాన్ కిషన్ (40. 22 బంతుల్లో, 5×4, 2×6), తిలక్ వర్మ (32బీ 17 బంతుల్లో, 5×4, 1×6) పోరాడారు. వరుణ్ చక్రవర్తి (2/17), రసెల్ (2/34), హర్షిత్ రాణా (2/34) తలో రెండు వికెట్లు తీశారు.

"అంతర్జాతీయ క్రికెట్, టీ20 లీగ్‌ల్లో సత్తా చాటిన సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ కేకేఆర్‌లో ఉన్నారు. కానీ వాళ్లతో నాలుగు ఓవర్లు బౌలింగ్ చేయించలేదు. గొప్పగా బౌలింగ్ చేసిన వరుణ్‌తో నాలుగు ఓవర్లు బౌలింగ్ చేయించి కోల్‌కతా మంచి నిర్ణయం తీసుకుంది. అయితే వరుణ్ బౌలింగ్‌లో జాగ్రత్తగా ఆడి, మిగిలిన బౌలర్లపై ముంబై ఎటాక్ చేయాల్సింది. ముంబై మెరుగైన ప్రణాళికతో వచ్చి ఉంటే, వికెట్లు కోల్పోకుండా మ్యాచ్‌ను గెలిచేది" "వరుణ్ ఈ మ్యాచ్‌లోనే కాదు, గత మ్యాచ్‌ల్లో కూడా సత్తాచాటాడు. కానీ అతను టీ20 వరల్డ్ కప్‌కు సెలక్ట్ కాలేదు. వరుణ్ ఈ మెరుగైన ప్రదర్శనలను కాస్త ముందుగా చేసి ఉంటే, భారత జట్టుకు సెలక్టర్లు ఎంపిక చేసి ఉండేవారు. కానీ అతను ఆలస్యంగా ఊపందుకున్నాడు" అని సెహ్వాగ్ పేర్కొన్నాడు. ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన టీమిండియాలో కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్ స్పిన్నర్లుగా ఎంపికయ్యారు.

కెప్టెన్ ఇన్నింగ్

ఆర్ఆర్‌ను ఓడించి రేసులో నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్

- 5 వికెట్ల తేడాతో రాజస్థాన్‌పై ఘన విజయం
- 142 పరుగుల లక్ష్యాన్ని 18.2 ఓవర్లలో ఛేదించిన వైనం
- జట్టును ముందుండి నడిపించిన చెన్నై సారథి రుతురాజ్ గైక్వాడ్

చెపాక్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అయిదు వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. పాయింట్ల పట్టికలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వెనక్కినెట్టి మూడో స్థానానికి ఎగబాకింది. 13 మ్యాచ్‌లు ఆడిన సీఎస్కే ఏడు విజయాలతో 14 పాయింట్లు సాధించింది.

స్లో పిచ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. రియాన్ పరాగ్ (47 35 బంతుల్లో, 1×4, 3×6), ధ్రువ్ జురెల్ (28బీ 18 బంతుల్లో, 1×4, 2×6) రాణించారు. యశస్వీ జైస్వాల్ (24బీ 21 బంతుల్లో, 3×4, 1×6), బట్లర్ (21. 25 బంతుల్లో, 2×4) పరుగులు చేశారు. సీఎస్కే బౌలర్లలో సిమర్జీత్ సింగ్ (3/26) మూడు, తుషార్ దేశ్‌పాండే (2/30) రెండు వికెట్లతో సత్తాచాటారు.

అనంతరం ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 18.2 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. రచిన్ రవీంద్ర (27, 18 బంతుల్లో, 1×4, 2×6), డారిల్ మిచెల్ (22బీ 13 బంతుల్లో, 4×4), శివమ్ దూబె (18బీ 11 బంతుల్లో, 2×4, 1×6) దూకుడుగా ఆడారు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (42 41 బంతుల్లో, 1×4, 2×6) ఆఖరి వరకు క్రీజులో ఉండి జట్టును గెలిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో అశ్విన్ రెండు, బర్గర్, చాహల్ చెరో వికెట్ తీశారు. స్లో పిచ్‌పై సీఎస్కే ఛేజింగ్‌ను దూకుడుగా ఆరంభించింది. రుతురాజ్ జాగ్రత్తగా ఆడగా, మరో ఓపెనర్ రచిన్ టాప్ గేర్‌లో దూసుకెళ్లాడు. బౌల్ట్ వేసిన ఓవర్‌లో వరుసగా బౌండరీ, సిక్సర్ బాదాడు. అయితే రచిన్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. నాలుగో ఓవర్ వేసిన అశ్విన్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. వన్‌డౌన్‌లో వచ్చిన డారిల్ మిచెల్ కూడా వేగంగా పరుగులు సాధించడంతో పవర్‌ప్లేలో చెన్నై 56/1 స్కోరు సాధించింది.

సీఎస్కే దూకుడుకు చాహల్ బ్రేక్‌లు వేశాడు. ఏడో ఓవర్‌లో ఒకే పరుగు ఇచ్చి మిచెల్‌ను ఔట్ చేశాడు. అవేశ్ ఖాన్, అశ్విన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేయడంలో చెన్నై 10 ఓవర్లకు 77/2 స్కోరుతో నిలిచింది. కాసేపటికే మొయిన్ అలీ కూడా ఔటవ్వడంతో మ్యాచ్ పోటాపోటీగా మారింది. కానీ దూబె తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను తిరిగి సీఎస్కే వైపు తిప్పాడు. అశ్విన్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ బాది అదే ఓవర్‌లో ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన జడేజా (5, 7 బంతుల్లో) కూడా ఎక్కువ సేపు నిలవలేదు. అబ్‌స్ట్రక్టింగ్ ది ఫీల్డ్ కారణంగా జడ్డూ ఔటయ్యాడు. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. కానీ సమీర్ రిజ్వీ (15, 8 బంతుల్లో, 3×4)తో కలిసి రుతురాజ్ మరో పొరపాటు చేయకుండా జట్టును విజయతీరాలకు చేర్చాడు.

విరాట్ కోహ్లీపై విమర్శలు వద్దు..

- మరింత ప్రమాదకరంగా మారతాడు : హేడెన్

ఐపీఎల్ 17వ సీజన్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 12 మ్యాచుల్లో 634 పరుగులు చేసిన అతడిపై విమర్శలు రావడం గమనార్హం. కొన్ని మ్యాచుల్లో అనుకున్నంత వేగంగా ఆడలేదని.. స్ట్రైక్‌రేట్ చాలా తక్కువగా ఉందనే వ్యాఖ్యలు వినిపించాయి. వాటిని పటాపంచలు చేస్తూ గత మ్యాచ్‌లో పంజాబ్‌పై కేవలం 47 బంతుల్లోనే 92 పరుగులు చేసి విమర్శకుల నోళ్లను మూయించాడు. దిల్లీతో మ్యాచ్‌లోనూ తమ అభిమాన క్రికెటర్ చెలరేగిపోతాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఈ క్రమంలో కోహ్లీ ఆటతీరుపై ఆసీస్ మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇలాంటి ప్లేయర్లను గుచ్చుతున్నట్లు విమర్శలు చేయడం సరికాదని.. మరీ ముఖ్యంగా విరాట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వ్యాఖ్యానించాడు. "స్ట్రైక్‌రేట్ విషయంలో కోహ్లీపై విమర్శలను చూశా. అభిమానుల దృష్టిలో మాత్రం అవేవీ పెద్దగా పట్టించుకోనక్కర్లేదు. ఎందుకంటే విరాట్ టెక్నికల్‌గా గొప్ప ప్లేయర్. అన్ని ఫార్మాట్లలోనూ టాప్ ఆటగాడిగా ఎదగడంలో అదే కీలక పాత్ర. చివరి వరకూ పోరాడేతత్వం కలిగిన వ్యక్తి. టెస్టుల్లోనూ అతడు మ్యాచ్‌ను ఆఖరి దాకా ఉత్కంఠభరితంగా తీసుకెళ్లిన సందర్భాలను వీక్షించాం. నాకు తెలిసి అతడిపై వస్తున్న విమర్శలను జాగ్రత్తగా లిస్ట్ చేసి పెట్టుకుంటానుకుంటా. అవకాశం వచ్చినప్పుడు బ్యాట్‌తోనే సమాధానం ఇస్తాడు. గొప్ప ఛాంపియన్ల లక్షణం అదే. విమర్శలకు కుంగిపోకుండా మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికే మొగ్గు చూపిస్తారు. గాయపడి వచ్చిన అథ్లెట్ అత్యంత ప్రమాదకారి అన్నట్లుగా కోహ్లీని ప్రతి విషయంలోనూ విమర్శిస్తే ప్రత్యర్థిపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడతాడు" అని హేడెన్ తెలిపాడు.

గైక్వాడ్ పంజా

ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవక తప్పని పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పంజా విసిరింది. లో స్కోర్ మ్యాచ్‌లో టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ (ను చిత్తుగా ఓడించింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా రుతురాజ్ గైక్వాడ్(42 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కీలక ఆటగాళ్లు విఫలమైనా.. డారిల్ మిచెల్(22), రచిన్ రవీంద్ర(27) మెరుపులతో సీఎస్కే 5 వికెట్ల తేడాతో గెలిచి.. 14 పాయింట్లు సాధించింది. చెపాక్‌లో రాజస్థాన్ నిర్దేశించిన స్వల్ప ఛేదనలో చెన్నై ఇన్నింగ్స్ ఆదిలో నత్తను తలపించింది. స్టార్ ఆటగాళ్లు రచిన్ రవీంద్ర(27) వెనుదిరిగాక వచ్చిన డారిల్ మిచెల్(22) అటాకింగ్ గేమ్ ఆడాడు. అయితే.. చాహల్ అతడిని ఎల్బీగా ఔట్ చేయగా.. 67 వద్ద సూపర్ కింగ్స్ రెండో వికెట్ కోల్పోయింది. మోయిన్ అలీ(10), శివం దూబే(18), రవీంద్ర జడేజా(5) లు తక్కువ స్కోర్‌కే వెనుదిరిగినా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఒంటరి పోరాటం చేశాడు. ఆదుకుంటాడనుకున్న జడ్డూ రనౌట్ తప్పించుకునేందుకు వికెట్లకు అడ్డంగా పరుగెత్తి ఔటయ్యాడు. అక్కడితో చెన్నై అభిమానుల్లో ఉత్కంఠ. అయితే.. ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ(15 నాటౌట్) అండగా గైక్వాడ్ దంచాడు. బర్గర్ బౌలింగ్‌లో సిక్సర్ బాదిన గైక్వాడ్ చెన్నైని విజయానికి చేరువ చేశాడు. బౌల్ట్ వేసిన 19వ ఓవర్లో రిజ్వీ వరుసగా రెండు బౌండరీలు బాదడంతో చెన్నై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ప్లే ఆఫ్స్ రేసుకు అడుగు దూరంలో నిలిచిన రాజస్థాన్ రాయల్స్ కీలక పోరులో తడబడింది. టాప్ ఆటగాళ్లు యశస్వీ జైస్వాల్(24), జోస్ బట్లర్(21), కెప్టెన్ సంజూ శాంసన్‌లు ఆడలేమంటూ చేతులెత్తేయగా.. రాజస్థాన్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. రియాన్ పరాగ్(47 నాటౌట్), ధ్రువ్ జురెల్(28)ల అద్భుతంగా పోరాడడంతో నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 141 రన్స్ కొట్టింది. సొంత మైదానంలో సిమర్జిత్ సింగ్(3/26), తుషార్ దేశ్‌పాండే(2/30)లు రాణించారు.

పోలీసు రైడ్లకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడరు

ఎల్బీనగర్, మే12 (జనం సాక్షి) :
పోలీస్ రైడ్లకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భయపడరని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. హయత్ నగర్‌లోని ఆయన ఇంట్లో డబ్బుల వ్యవహారాలు జరుగుతున్నాయని ఫిర్యాదుతో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం ఆయన ఇంటిపై రైడ్ చేశారు. ఆయన ఇంట్లో ఇలాంటి డబ్బు లు దొరకపోవడంతో అధికారులు తిరిగి వెళ్లిపోయారు. అనంతరం ఇంటికి చేరుకున్న మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలలోనూ తన ఇంటిపై ఇదేవిధంగా దాడి చేశారని, కార్యకర్తలను భయభ్రాంతులను గురి చేయాలన్న ఉద్దేశంతో పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మల్కాజ్గిరిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్న భయంతో బీజేపీ వాళు తన ఇంట్లో కోట్ల రూపాలు ఉన్నాయంటూ తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామన్న ధీమాతో పోలీసులతో

దాడి చేయిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా ఎల్బీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని, 30 వేల మెజార్టీతో లభించడం అని పేర్కొన్నారు. ఎల్బీనగర్లో కాంగ్రెస్ ఇంచార్జిగా పని చేస్తున్న అందుకే తన ఇంటిపై దాడి చేశారని పేర్కొన్నారు.

చేవెళ్ల ప్రజలారా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనండి

- మొయినాబాద్ యేంకపల్లిలో ఓటు వినియోగించుకోనున్న రంజిత్ రెడ్డి, సీతారెడ్డి

చేవెళ్ళ: చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్‌రెడ్డి, వారి సతీమణి గడ్డం సీతారెడ్డి నేడు ఉదయం ఏడు గంటలకు మొయినాబాద్ మండలం వెనుకపల్లి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం డాక్టర్ రంజిత్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్నికలంటే ప్రజాస్వామ్యం పండుగ అని... ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని ఆయన కోరారు. రాజ్యాంగబద్ధంగా ఉన్న హక్కును వినియోగించుకొని ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర వహించాలని సూచించారు. ముఖ్యంగా యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొని దేశ భవిత నిర్మాణంలో తమ వంతు పాత్రను పోషించాలని స్పష్టం చేశారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ
- నుండి ఈవీఎం మిషన్లను ఆయా పోలింగ్ బూత్‌లోకి తరలిస్తున్న అధికారులు

రాజేంద్రనగర్,మే12(జనం సాక్షి) :
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 2877 పోలింగ్ కేంద్రాలలో మే13న జరగనున్న పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాజేంద్రనగర్ ఆర్వో, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాలతో ఆదివారం ఎన్నికల సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు అధికారులు పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఈవీఎంలు తీసుకునేందుకు పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మొత్తం 29,38,370 మంది ఓటర్లు ఉండగా, మహేశ్వరంలో 537, శేర్లింగంపల్లిలో 638, చేవెళ్లలో 298, పరిగి 305, వికారాబాద్284, తాండూరు 277 పోలింగ్ కేంద్రాలుగా ఉన్నాయి. మొత్తం 471 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలుగా అధికారులు నిర్ధారించారు అందులో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 119 సమస్యాత్మమైనవిగా గుర్తించారు.

చేవెళ్ల పార్లమెంట్ మొత్తం 471 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల బయట 3293 సీసీ కెమెరాలతో ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 543 పోలింగ్ కేంద్రాలలో ఎస్ ఏ ఎస్ పి అధికారులతో పాటు 543లి7 చొప్పున అధికారులను నియమించింది. పోలింగ్ బూత్ ల వారీగా, సెక్టార్ల వారీగా విభజించి ఈవీఎం సామాగ్రిని పంపిణీ కేంద్రాలో పోలింగ్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు ఉన్నతాధికారులు పలు సూచనలు చేశారు. విధులను నిబద్ధతతో నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని కలక్టర్ సూచించారు. ఆదివారం సాయంత్రం వరకు పోలింగ్ సిబ్బంది సామాగ్రితో పాటు పోలింగ్ బూత్ లకు చేరుకున్నారు.అలాగే పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు వారి సౌకర్యర్థంకు వెల్ కామ్ కిట్టు అందజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, మంచినీరు, టాయిలెట్స్, వికలాంగులకు వీల్ చైర్స్ తదితర సౌకర్యాలు కల్పించారు.

ప్రశాంతంగా పోలింగ్ సాగేందుకు ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల అధికారి, ఉప్పల్ సర్కిల్ డిసి ఆంజనేయులు

కాప్రా, మే 12 (జనంసాక్షి) :
కాప్రా సర్కిల్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉన్నట్టు ఉప్పల్ ఎన్నికల అధికారి, ఉప్పల్ సర్కిల్ డిసి ఆంజనేయులు తెలిపారు. కాప్రా సర్కిల్ పరిధిలో ఇద్దరు (ఏఈఆర్‌వో) అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఎన్నికల నిర్వహణపై ఆయన పలు విషయాలను తెలిపారు. రీ పోలింగ్‌కు అవకాశం లేకుండా సార్వత్రిక ఎన్నికలలో హింసకు తావులేని, రీపోలింగ్‌నకు అవకాశం ఇవ్వని ఎన్నికల కోసం యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని నిర్మల్ నగర్ పోలింగ్ స్టేషన్‌ను సమస్యాత్మక పోలీస్ స్టేషన్‌గా గుర్తించారు, అక్కడ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కావొద్దని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యవంతులు కావాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రశాంతంగా పోలింగ్ సాగేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నేడు ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి ఈరోజు సాయంత్రం ఆరు గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆదివారం ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ యంత్రాలు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించామన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో 93 భవనాలలో మొత్తం 236 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం 1416 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. సర్కిల్ పరిధిలో నూరుశాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేసేందుకు ఏర్పాటు చేశారు. పోలింగ్ సరళిని లైవ్ ద్వారా జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు కల్పించారు.

క్యూ లైన్ల నిర్వహణ ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేశామన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, భోజన వసతి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నా రు. కాప్రా సర్కిల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ వార్డు కార్యాలయంలోని 137 పోలింగ్ బూత్ ను ఆదర్శవంతమైన ఎన్నికల (మోడల్ పోలింగ్) బూత్ గా తీర్చిదిద్దారు. సుమారు 1200 మంది మహిళలు ఈ పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసుల బందోబస్తు తో పాటు ఎన్నికల కోసం ప్రత్యేక వాహనాలు సిద్ధం చేశాం. జీపీఎస్ ఆధారిత వాహనాలు పోలింగ్ సామగ్రితోపాటు సిబ్బందిని ఆయా కేంద్రాల వద్ద దించడం, పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తీసుకురావడం చేస్తాయి. ఓటర్లకు సంబంధించిన సమాచారం కోసం 1950లో సంప్రదించవచ్చు. ఎవరైనా మద్యం, నగదు ఇతర బహుమతులతో ప్రలోభాలకు గురి చేస్తే సీ విజిల్ యాప్‌కు నేరుగా వీడియోలు, ఫొటోలు పంపించవచ్చు. మీ ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లోపే సంబంధిత అధికారులు అక్కడికి చేరుకొని వాటిని అడ్డుకుంటారని తెలిపారు. ఎన్నికలు మొదలు పూర్తయ్యేంత వరకు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులంతా పర్యవేక్షిస్తారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంది. అందుకు సిబ్బందికి అన్ని రకాల శిక్షణ ఇచ్చాం. సాయంత్రం ఆరు గంటలు దాటినా క్యూలైన్‌లలో వేచి ఉండే ఓటర్లకు ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తామన్నారు.

కైతలాపూర్‌లో అక్రమ మద్యం పట్టివేత

ముగ్గురు వ్యక్తులపై కేసు

కూకట్ పల్లి మే 12(జనంసాక్షి):
లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు మద్యం పంపిణీ చేయకూడదని ఎన్నికల నిబంధన మేరకు వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులకు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు బాలానగర్ జోన్ ఎస్ఓటి పోలీస్‌లకు సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్రమగా తరలిస్తున్న 622.08 లీటర్ల మద్యం పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పర్వత్ నగర్ ప్రాంతంలో ఓ వైన్స్ లో మద్యం కొనుగోలు చేసిన ఓ పార్టీకి చెందిన వ్యక్తులు పర్వత నగర్ నుండి కూకట్పల్లి వైపు వస్తుండగా కైతలాపూర్ బ్రిడ్జి కింద సబ్ ఇన్స్పెక్టర్ మల్యా నాయక్ తన బృందంతో వాహనాల తనిఖీ చేస్తుండగా ఇసుజు గూడ్స్ సరఫరా చేసే నాలుగు చక్రాల వాహనం లో 622.08 లీటర్ల మద్యం పైన బ్లూ కవర్ కప్పుకొని తరలిస్తుండగా అనుమానం వచ్చిన పోలీసులు కవర్ తీసి చూడగా ఎలాంటి దస్తావేజులు లేని మద్యం ఉండడంతో అదుపులోకి తీసుకొని విచారించగా 3456 రాయల్ స్టాగ్ క్వార్టర్స్ 180 మిల్లీ లీటర్లు ఖాళీగా ఉండి మొత్తం 622.08 లీటర్ల మద్యం విలువ సుమారు 6,84, 288/- విలువ గల మద్యంతో పాటు నాలుగో చక్రాల వాహనం సుమారు 3 లక్షల విలువ గల వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, డ్రైవర్ వినయ్ పాటు మరో ఇద్దరు అనిల్, సైదులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దేవరాజ్ విచారణ చేస్తుండగా కానిస్టేబుల్స్ దంజిత్, నరసింహులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సహాయ చర్యలు అందించనున్న ఎన్‌సీసీ విద్యార్థులు

రాజేంద్రనగర్ డిసిపిని కలిసిన ఎన్‌సీసీ విద్యార్థులు

రాజేంద్రనగర్, మే12 (జనం సాక్షి) :
2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని 21 మంది ఎన్‌సీసీ విద్యార్థులు రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి చింతమనేని శ్రీనివాస్‌ని కలిశారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్‌లో వృద్ధులకు సహాయ చర్యలు చేపట్టనున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

● సీనియర్ జర్నలిస్ట్ మునీర్

(జనంసాక్షి – ప్రత్యేక ప్రతినిధి)

మతోన్మాదం మనువాద శక్తులను ఓడించాలని, రాజ్యాంగం,రిజర్వేషన్లు పరిరక్షించు కోవాలంటే కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించు కోవాలని ఉద్యమ జర్నలిస్టు సంఘం నేత, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో మనువాద మతోన్మాద శక్తులను ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని సీనియర్ జర్నలిస్టు ఎండి.మునీర్., ప్రముఖ కవి రచయిత సుందిళ్ల రాజయ్యలు తెలిపారు. ఆదివారం మందమరి ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ ఈ ఎన్నికలు కీలకమని బిజెపికి ఓటు వేస్తే ప్రజాస్వామ్యం పూర్తిగా కనుమరుగయ్యే అవకాశాలు, ప్రమాదంలు అధికంగా ఉన్నాయని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో పాటు రిజర్వేషన్లు కూడా తొలగిస్తామని బిజెపి ఎంపీలు పదేపదే చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో పారిశ్రామిక విధ్వంసం తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేశారని చెప్పారు. ప్రతి సంవత్సరం కు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి పది సంవత్సరాల్లో,20 కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 7.7 లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ప్రధాని మోదీజీ ది అని వారు విమర్శించారు. సెక్యులర్ వాదులంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్నారని తెలిపారు. దేశ ప్రగతి ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్, ఇండియా కూటమి తోనే సాధ్యమవుతుంది అన్నారు. కులాలు మతాల పేరిట అల్లరి సృష్టించి మైనారిటీ లు, దళితులు, ఆదివాసీల మీద దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో 80 కోట్ల మధ్యకి ఐదు కిలోల రేషన్ బియ్యం ఉచితకు అందజేస్తున్న వారు చెబుతున్నారు అంటే పరిస్థితి ఎక్కడికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చన్నారు. జాతీయ పరిశ్రమలన్నిటిని కార్పొరేట్ లకు అప్పగించి వారి సంపద పెంచడం కోసం నానా కష్టాలు పడుతున్నారని విమర్శించారు. మోడీ అంటేనే ఒక సోది అనే విధంగా ప్రజల్లో విసుగు వచ్చిందని విమర్శించారు. బావ స్వేచ్ఛ ప్రకటన లేకుండా కూడా అణిచివేత చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 100% వికలాంగుడైనటువంటి ప్రొఫెసర్ సాయిబాబా లో సాయిబాబాను జైల్లో పెట్టి చిత్రహింసలు గురి చేసిన సంగతి అందరికీ తెలుసు అన్నారు. 100% వికలాంగుడైన సాయిబాబా దేశద్రోహం అరెస్ట్ చేయడం అంటే ఇంతకంటే ఘోరం మరొకటి ఉంటుందని చెప్పారు. ప్రజా వ్యతిరేక చట్టాలను తెరపైకి తీసుకువచ్చి అన్నం పెట్టే రైతన్నను కూడా ఆగం చేసినటువంటి పాలకులు బిజెపి వారిని చెప్పారు. కార్మిక వ్యతిరేక చట్టాలను కూడా తెరపైకి తీసుకురావాలని చూస్తున్నారని పేర్కొన్నారు. 1989 –90 సింగరేణి సంస్థ శతజాతి ఉత్సవాలలో 85 భూగర్భంలో తాగుతామని ప్రణాళికలు ప్రకటించారని దీనిలో ఇంతవరకు ఎన్ని బొగ్గు బావులు తవ్వారు ఎవరికి తెలియదన్నారు లక్ష కు పైగా ఉన్న సింగరేణి కార్మికులు నేడు 39 వేలకు పడిపోవడానికి పాలకుల విధానాలు కారణం కాదా అని ప్రశ్నించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు పెరగకపోగా జీవించే హక్కును కూడా కోల్పోయే స్థాయికి దిగజారి దారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి విజయ అవకాశాలు అధికంగా ఉన్నాయని చెప్పారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి మేధావులంతా ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరు భుజస్కందాల పైన ఉందని చెప్పారు. పెద్ద పల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ, ఆదిలాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ ను గెలిపించాలని కోరారు.

తెలంగాణలో పోలింగ్ కోసం 73 వేల మంది

పోలీసులతో భారీ బందోబస్తు

● డీజీపీ రవిగుప్తా

హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని గంటల్లో పోలింగ్ జరగనుంది. ఓ వైపు పోలింగ్ ఏర్పాట్లు, మరోవైపు భద్రత ఏర్పాట్లు. లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశామని తెలంగాణ డీజీపీ రవిగుప్తా తెలిపారు. మే నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు భద్రతా ఏర్పాట్లపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేశారు? మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలపై ఎలాంటి ఫోకస్ పెట్టారో.. టీవీ9కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు తెలంగాణ డీజీపీ రవి గుప్తా.

రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో జరగనున్న ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు విస్తృతమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశామని డీజీపీ తెలిపారు. పోలింగ్ సమయంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల భద్రతకు 73, 414 సివిల్ పోలీసులు, 500 రాష్ట్ర స్పెషల్ పోలీసులు, 164 సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బృందాలు రంగంలో దించినట్లు తెలిపారు. అలాగే, తమిళనాడుకు చెందిన మూడు స్పెష ల్ ఆర్మ్‌డ్ కంపెనీలు, 2,088 ఇతర శాఖల సిబ్బంది విధుల్లో ఉన్నట్లు తెలిపారు. 7,000 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన హోంగార్డులను వినియోగిస్తున్నామని తెలిపారు.

పోలింగ్ ఏర్పాట్లతోపాటు ఎన్నికల నియమావళి అమలులో భాగంగా రాష్ట్ర పోలీసులు భద్రతా తనిఖీ కేంద్రాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో 482 ఫిక్స్‌డ్ స్టాటిక్ టీములు (ఎఫ్ఎస్‌టి),462 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ఎస్‌టి), 89 ఇంటర్ –స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 173 ఇంటర్–జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. డబ్బు, మద్యం, ఇతర అక్రమ పదార్థాల రవాణాను అడ్డుకునేందుకు మొబైల్ పోలీసు విభాగాలను ఏర్పాటు చేశామని అన్నారు.

ఇక 2024 మార్చి 16న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకటించినప్పటి నుంచి పోలీసులు రూ. 186.14 కోట్ల మద్యం, మాదక ద్రవ్యాలు, విలువైన వస్తువులను జప్తు చేశారన్నారు. రాష్ట్ర పోలీసులు ఎక్సైజ్ చట్టం, మాదకద్రవ్యాల చట్టం, ఇండియన్ పీనల్ కోడ్, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద 8,863 కేసులు నమోదు చేశారని తెలిపారు. ఎన్నికల్లో నేరాలకు పాల్పడే వారిని గుర్తించి 34,526 మందిని బైండోవర్ చేశామని డీజీపీ వివరించారు. ఎన్నికల ప్రక్రియకు అవాంతరాలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ రవి గుప్తా హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు.

ఇక, తెలంగాణ వ్యాప్తంగా పోలీసులు చేసిన తనిఖీల్లో రూ.93,94,43,358 నగదు సీజ్ చేశామని డిజిపి రవిగుప్తా తెలిపారు. మద్యం రూ. 10,07,49,567 కోట్లు, డ్రగ్స్ రూ.7,86,32,020, బంగారం 91.822 కిలోలు, వెండి 166.037 కిలోలు, రాజకీయ పార్టీలు ఓటర్లకు పంచేందుకు తీసుకుని వెళ్తున్న వస్తువులు రూ.11,48,88,459 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 186,14,90,884 విలువైన వాటిని సీజ్ చేశామని తెలిపారు.

ఎన్నికలను పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇది మే 12వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైందన్నారు. చివరి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌కు చేరే వరకు కంట్రోల్ రూం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది కోసం కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. మరో వైపు హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌పై ప్రత్యేక నిఘా పెట్టారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామంటున్న డీజీపీ రవి గుప్తా.. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు.

ఓటర్ స్లిప్ రాలేదా..? డౌన్‌లోడ్ చేసుకోండిలా..!

హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు సోమవారం జరుగనున్నది. పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. ఇప్పటికే ఎన్నికల సంఘం పోల్ చిట్టీలను పంపిణీ చేసింది. అయితే, చాలామంది తమకు ఓటర్‌స్లిప్స్ రాలేదని పేర్కొంటున్నారు.

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు సోమవారం జరుగనున్నది. పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. ఇప్పటికే ఎన్నికల సంఘం పోల్ చిట్టీలను పంపిణీ చేసింది. అయితే, చాలామంది తమకు ఓటర్‌స్లిప్స్ రాలేదని పేర్కొంటున్నారు. అయితే స్మార్ట్‌ఫోన్స్, కంప్యూటర్స్‌లు ఉన్న వారంతా ఇంటివద్దనే ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించింది. ఓటర్‌స్లిప్స్ రానివారంతా **electoralsearch.eci.gov.in** వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. ఇక్కడ మూడు ఆప్షన్ కనిపిస్తాయి. ఓటర్ ఐడీ నంబర్, రాష్ట్రం పేరు, క్యాప్చా ఎంటర్ చేయగానే వివరాలు కనిపిస్తాయి. అందులో పేరు, ఓటర్ ఐడీ వివరాలు, పోలింగ్ బూత్‌కు సంబంధించిన వివరాలు ఉంటాయి. ఓటర్ లిస్టులో సీరియల్ నెంబర్‌తో సహా బూత్ నంబర్, పోలింగ్ బూత్ అడ్రస్ అన్నీ ఉంటాయి. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా ఓటర్ స్లిప్ వివరాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంది. గూగుల్ ప్లేస్టోర్‌కి వెళ్లి ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో ఎలక్టోరల్ రోల్ సెర్చ్ ఆప్షన్ ద్వారా ఓటర్ స్లిప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

అందులో క్యూఆర్ కోడ్ స్కాన్ ఆప్షన్ సైతం ఉంటుంది. ఈ యాప్‌లోని స్కానర్ ద్వారా మీ ఓటర్ ఐడీని స్కాన్ చేస్తే అవసరమైన సమాచారం కనిపిస్తుంది. ఆ వివరాలు వాట్సాప్, మెయిల్ ద్వారా షేర్ చేసుకొని ప్రింట్ తీసుకుని ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కి వెళ్లొచ్చు. అలాగే, ద్వారా కూడా ఓటరు సమాచారాన్ని పొందొ అవకాశం ఉంది. 1950 నంబర్‌కు ఈసీఐ అని టైప్ చేసి స్పేస్ ఇవ్వాలి. ఓటర్ ఐడీ ఎంటర్ చేసి మెసేజ్ పంపాలి. కొద్దిసేపట్లోనే పోలింగ్ బూత్ పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలతో మెసేజ్ రూపంలో వస్తాయి. మరి మీకు ఓటర్ స్లిప్ రాకపోతే ఈ మూడు పద్ధతుల్లో ట్రై చేసి చూడండి..!

పోలింగ్‌కు వర్షం అడ్డంకి!

● జిల్లాలకు భారీ వర్ష సూచన..

● ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ!

హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇప్పటికే పలు జిల్లాల్లో వడగళ్ళ వర్షం కురుస్తోంది. ప్రధానంగా, ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాకు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

మరికొద్ది గంటల్లో హైదరాబాద్‌లో భారీ వర్షం : ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోనూ మరికొన్ని గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని జీహెచ్ఎంసీ పరిధిలో భారీ వర్షం సూచన ఉందని తెలిపింది. హైదరాబాద్ నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షం కారణంగా ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని సూచిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 5 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

ఇతర జిల్లాల్లోనూ భారీ వర్ష సూచన : మహబూబాబాద్, వరంగల్, కొత్తగూడెం, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలకు సంబంధించి ఇప్పటికే ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, భువనగిరి, హైదరాబాద్ ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నెల 14న ఆసిఫాబాద్, భూపాలపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

రోడ్డు ప్రమాదంలో 'త్రినయని' సీరియల్ నటి దుర్మరణం

హైదరాబాద్, మే 12 (జనంసాక్షి) : సినీ ఇండస్ట్రీలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ బుల్లితెర నటి, త్రినయని సీరియల్ ఫేం పవిత్ర జయరాం దుర్మరణం చెందారు. సినీ ఇండస్ట్రీలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ బుల్లితెర నటి. త్రినయని సీరియల్ ఫేం పవిత్ర జయరాం దుర్మరణం చెందారు. ఈ రోజు తెల్లవారు జామున మహబూబ్‌నగర జిల్లా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందినట్టు సమాచారం. కర్ణాటకలోని తన సొంత గ్రామానికి వెళ్లిన ఆమె నేడు తిరిగి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. షూటింగ్ నిమిత్తం నేడు(ఆదివారం) తెల్లవారుజామున కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు తన ప్రియుడు చంద్రకాంత్, ఇతరు నటులతో కలిసి కారులో వస్తున్నారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ భత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శెరిపల్లి గ్రామం జాతీయ రహదారి సమీపంలో వారి కారు అదుపుతప్పింది. దీంతో డివైర్ ఢీకొన్న కారు హైదరాబాద్ నుంచి వనపర్తి వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో పవిత్ర జయరాం అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె ప్రియుడు చంద్రకాంత్, డ్రైవర్, బంధువు ఆపేక్షకు తీవ్ర గాయాలైనట్టు తెలుస్తోంది. కాగా పవిత్ర జయరాం 'త్రినయని' సీరియల్‌తో పాపులారిటి సంపాదించుకున్నారు. ఇందులో తిలోత్తమగా నెగిటివ్ షేడ్స్‌తో అలరిస్తున్నారు. పవిత్ర మృతితో బుల్లితెర ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె హఠాన్మరణంతో బుల్లితెర నటీనటులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

ప్రియుడి భావోద్వేగం

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ సంతాపం తెలుపుతున్నారు. ఇక పవిత్ర మరణంపై ఆమె ప్రియుడు చంద్రకాంత్ అయితే ఎమోషనల్ అయ్యాడు. ప్లీజ్ తిరిగి రా.. ఇలా నన్ను మధ్యలో విడిచి వెళ్లిపోయావంటూ కన్నీటిపర్యంతరం అవుతున్నట్టు సన్నిహిత వర్గాలు అంటున్నాయి. కాగా పవిత్ర జయరాం 'త్రినయని' సీరియల్‌తో పాపులారిటి సంపాదించుకున్నారు. ఇందులో తిలోత్తమగా నెగిటివ్ షేడ్స్‌తో అలరిస్తున్నారు. కన్నడ ఇండస్ట్రీకి చెందిన పవిత్ర జయరాం నిన్నే పెళ్లాడతా అనే సీరియల్‌తో తెలుగులోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం జీ తెలుగులో ప్రసారం అవుతున్న త్రినయని సీరియల్‌లో నటిస్తున్నారు. పవిత్ర జయరాం మృతి జీ కుటుంబానికి తీరని లోటు అంటూ సదరు సంస్థ సోషల్ మీడియా వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "తిలోత్తమగా ఇంకెవరినీ ఊహించుకోలేం. పవిత్ర జయరాం మరణం జీ తెలుగు కుటుంబానికి తీరని లోటు" అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది జీ తెలుగు. ఈ సందర్భంగా ఆమె మరణానికి నివాళులు అర్పించింది జీ తెలుగు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రి పొన్నం ప్రభాకర్ సందడి

● వేములవాడ వీధుల గుండా ఉత్సాహంగా బైక్ నడుపుతూ ఆశ్చర్య పరిచిన మంత్రి పొన్నం..

● అనంతరం ఆటో లో బస్ స్టాండ్ వరకు ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తో కలిసి ప్రయాణం..

● వేములవాడ నుండి ఆర్టీసి బస్సులో ప్రయాణికులతో కలిసి సామాన్యంగా ప్రయాణించిన మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా లో మంత్రి పొన్నం ప్రభాకర్ సందడి చేశారు. కరీంనగర్ నుండి వెళ్తూ అకస్మత్తుగా వేములవాడ చేరుకున్నారు. అక్కడ తిప్పాపూర్ బస్ స్టాండ్ నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా బైక్ నడుపుతూ వేములవాడ వీధుల్లో తిరుగుతూ సందడి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బైక్ నడుపుతుండగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెనకాల కూర్చొని వేములవాడ ప్రజలకు అభివాదం చేశారు.. వేములవాడ ఆలయ పరిసరాల్లో ఉన్న ఓ హోటల్ లో చాయ్ తాగుతూ ముచ్చటించారు.. అక్కడ సరదాగా ఓ పోటో స్టూడియో లో ఎమ్మెల్యే తో కలిసి ఫోటోలు దిగుతూ స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపారు. వేములవాడ ఆలయం నుండి వేములవాడ బస్ స్టాప్ వరకు ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తో కలిసి ఆటో లో ప్రయాణం చేశారు .. అక్కడ స్థానికులతో మాట్లాడుతూ వేములవాడ నుండి కామారెడ్డి వెళ్ళే ఆర్టీసి బస్సులో ప్రయాణం చేశారు..బస్ కండక్టర్ కి డబ్బులు ఇచ్చి స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ టికెట్ తీసుకున్నారు.. బస్సు ప్రయాణికులతో ముచ్చటించారు.. మహారాష్ట్ర కి చెందిన మహిళా టికెట్ తీసుకుంటుండగా తనది తెలంగాణ కాదని వేరే రాష్ట్రం కావడం వల్ల టికెట్ తీసుకుంటున్న అని మంత్రి గారికి తెలిపింది. అకస్మాత్తుగా బస్సులో మంత్రి ,ఎమ్మెల్యే ప్రయాణం చేయడంతో ప్రయాణికులు ఆశ్చర్యానికి గురయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో సెల్ఫీలు దిగుతూ వారి సమస్యలు మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు. సిరిసిల్ల కి బస్సు లో మంత్రి గారు వస్తున్న విషయం తెలుసుకొని అక్కడికి అభిమానులు కార్యకర్తలు చేరుకున్నారు.. బస్ స్టాండ్ లో ప్రయాణికులతో కరచాలనం చేస్తూ ముచ్చటించారు. రోడ్డు నిర్మాణం పక్కన గల టీ కొట్టు లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఇతర నేతలతో కలిసిచాయ్ తాగారు.అనంతరం అక్కడి నుండి కరీంనగర్ తిరుగు ప్రయాణం అయ్యారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105